# భారత శక్తి®

Published from Hyderabad, Kadapa, Guntur, Kurnool, Khammam, Vijayawada & Warangal

సంపుటి - 20 సంచిక - 106 హైదరాబాద్ శనివారం 11-10-2025 పేజీలు : 12 వెల : 1.00




11లో

భారత గడ్డపై నుంచి పాకిస్థాన్ కు ఆఫ్ఘనిస్థాన్ వార్నింగ్... ఇండియాపై ప్రశంసలు

## నేటి భారతం

- రాజకీయాలు ప్రజాసేవగా మొదలై వ్యక్తిసేవగా మారినప్పుడు కుతంత్రాలు మొదలవుతాయి.
- కుర్చీ కోసం కుదురులేని వాళ్లే దేశాన్ని కుదిపేస్తారు.
- నాయకత్వం అంటే నడిపించడం కాదు నిజాయితీగా నిలబడటం.
- ప్రజల ఓట్లతో అధికారంలోకి వచ్చి ప్రజల హక్కులకు భంగం కలిగించినప్పుడు
- రాజకీయాలు కుళ్ళిపోతాయి.
- కుళ్ళు రాజకీయాలు విత్తనమైతే ప్రజల నిర్లక్ష్యమే ఎరువుగా మారుతుంది
- అధికారంలోకి రావడమే లక్ష్యమైతే ఆ రాజకీయం సేవ కాదు వ్యాపారం మాత్రమే
- కుళ్ళు రాజకీయాలు దేశ భవిష్యత్తును తినే కనిపించని విష కీటకాలు.
- ధనం కోసం చేసే రాజకీయం ధర్మం కోల్పోయిన రాజకీయం అవుతుంది
- ప్రజల బాధలను మరచి పార్టీ ప్రయోజనాలకే
- కట్టుబడే నాయకుడు, దేశానికి భారమే
- నాయకులు మారుతున్నారు కానీ కుళ్ళు రాజకీయాల మూలాలు మారడం లేదు.
- నిజానికి ఓటు వేసే చేతులు మారితేనే, రాజకీయాలు సమూలంగా మారతాయి.
- ఈ నిజాన్ని అందరూ గమనించాలి

– కేసారం పెంటారెడ్డి



## హైదరాబాద్‌లో భారీగా పెరిగిన ఇళ్ల రిజిస్ట్రేషన్లు

- సెప్టెంబర్‌లో రూ. 4,804 కోట్లకు చేరిన లావాదేవీల విలువ
- గతేడాదితో పోలిస్తే 70 శాతం పెరిగిన రిజిస్ట్రేషన్ల విలువ
- కోటి రూపాయలు పైబడిన ఇళ్ల అమ్మకాల్లో 151 శాతం వృద్ధి
- ఖరీదైన ఇళ్ల కొనుగోళ్లకే నగరవాసుల ఆసక్తి
- రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల్లోనే అత్యధిక రిజిస్ట్రేషన్లు

11లో

## హైదరాబాద్ అభివృద్ధికి ఏటా రూ.10 వేల కోట్లు

- హైటెక్స్‌లో జరిగిన నరేడ్కో ప్రాపర్టీ షోను ప్రారంభించిన ఉప ముఖ్యమంత్రి
- హైదరాబాద్ సమగ్ర అభివృద్ధికి కట్టుబడి ఉన్నామన్న భట్టివిక్రమార్క
- ఎలక్ట్రిక్ వాహనాలకు మినహాయింపు కల్పించినట్లు వెల్లడి



11లో

## 699.96 బిలియన్ డాలర్లకు పెరిగిన భారత ఫారెక్స్ నిల్వలు

- అక్టోబర్ 3తో ముగిసిన వారానికి ఆర్బీఐ డేటా విడుదల
- విదేశీ కరెన్సీ అసెట్స్ 577.71 బిలియన్ డాలర్లు
- 98.77 బిలియన్ డాలర్లకు చేరిన బంగారం నిల్వలు



11లో



11లో

## బంజారాహిల్స్‌లో రూ.750 కోట్ల విలువైన ప్రభుత్వ భూమిని కాపాడిన హైడ్రా

## వియన్నా-ఢిల్లీ ఎయిరిండియా విమానానికి తప్పిన ముప్పు

11లో



## విశాఖ ఇక మినీ ముంబై..

### ఏపీ కేబినెట్ సమావేశంలో కీలక నిర్ణయాలు

- రూ. 1.17 లక్షల కోట్ల భారీ పెట్టుబడులకు ఏపీ కేబినెట్ ఆమోదం!
- విశాఖను ముంబై తరహాలో ఐటీ హబ్‌గా తీర్చిదిద్దాలని నిర్ణయం
- గూగుల్, టీసీఎస్ వంటి సంస్థల రాకతో మారనున్న విశాఖ స్వరూపం
- అమరావతిలో రూ. 212 కోట్లతో రాజ్‌భవన్ నిర్మాణానికి పరిపాలన అనుమతులు
- పెట్టుబడులు క్షేత్రస్థాయిలో అమలు చేయాలని మంత్రులకు సీఎం చంద్రబాబు ఆదేశం
- ఉద్యోగుల డీఏ, భూ కేటాయింపుల అంశాలపై కూడా కేబినెట్‌లో చర్చ



11లో

ఒక మహానుభావుడు చెప్పినట్లు ప్రజలు గొర్రెలు అన్న మాట మరోసారి నిరూపితం అయ్యింది.. ప్రస్తుతం తెలంగాణ ప్రభుత్వం చేస్తున్న హడావుడి.. బీసీల కోసం పాటుపడుతున్నామంటూ జీఓ లు జారీ చెయ్యడం.. తీరా సమయం దగ్గర పడే సమయానికి కుయుక్తులు పన్నడం.. కోర్టు పేరుతో కాలయాపన చెయ్యడం చేస్తున్నారు.. ఈ వ్యవహారంతో జరగాల్సిన స్థానిక ఎన్నికలు వాయిదా పడిపోయాయి.. రెండువారాల తరువాత ప్రభుత్వం కోర్టులో ఎలాంటి వాదనలు వినిపిస్తుంది..? అనేది వేచి చూడాలి.. కాగా ఇప్పటికే కొందరు నామినేషన్స్ వేయడానికి సిద్ధమైపోయారు.. అంతో ఇంతో ఖర్చుకూడా పెట్టిన వారు ఉన్నారు.. మరి వీరందరి పరిస్థితి ఏమిటి..? దీనికి సీఎం రేవంత్ రెడ్డి ఏమని సమాధానం చెబుతారు.. రాజకీయ పార్టీలు ఆడే కపట నాటకాలలో బలైపోయేవారు సామాన్యులు మాత్రమే.. ఒక నిర్దిష్టమైన ప్రణాళిక లేకుండా స్వార్థ ప్రయోజనాలకోసం ఇష్టారీతిన జీఓలు జారీ చేయడం దేనికి సంకేతం..?




12లో

## కుట్రకోణం..

# ఏదైనా దాగుందా..?

- తెలంగాణాలో బీసీ రిజర్వేశన్స్ పై వ్యక్తం అవుతున్న భిన్నాభిప్రాయాలు
- ఎవరి స్వార్థం కోసం వారు రాజకీయ పార్టీలు ఆడుతున్న నాటకాలు
- అధికశాతం ఓట్లు కలిగి ఉన్న బీసీ వర్గాలను నిలువునా మోసం చేస్తున్నారు
- చట్ట బద్ధంగా ఇది సాధ్యపడదని తెలిసీ ముందుకు వెళ్ళుతున్నారు
- ఇప్పుడు హై కోర్టు నిర్ణయంతో బీసీ సమాజం డైలమాలో పడిపోయింది
- జీఓ లు ఇవ్వడం దానిపై కోర్టుకు వెళ్లడం అనే వ్యవహారం నడుపుతున్నారు
- జరుగుతున్న పరిణామాలపై అధికార కాంగ్రెస్ పార్టీ సమాధానం చెప్పాలి
- అనిశ్చితి సృష్టించడం గందరగోళానికి గురిచేయడం ఇదే వ్యూహంగా కనిపిస్తోంది
- ఏదైనా జీఓ జారీ చేసేటప్పుడు సాధ్యా సాధ్యాల గురించి ఆలోచించాలి
- ఎదో చేస్తున్నాం అని చెబుతూ ఏమీ చెయ్యకుండా తప్పించుకోవడం
- బీసీ రిజర్వేషన్స్‌పై వాస్తవాలను ప్రజలకు వెల్లడించాలని డిమాండ్ చేస్తోంది " ఫోరం ఫర్ యాంటీ కరప్షన్ అండ్ హ్యూమన్ రైట్స్ సంస్థ "

# సంపాదకీయం

## మరి తమిళనాడులో 69% రిజర్వేషన్లు ఎలా

తెలంగాణ స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్ల అమలుకు ప్రభుత్వం ఆపసోపాలు పడాల్సిన పరిస్థితి నెలకొంది. న్యాయస్థానాల ముందు ఈ విషయంలో పోరాడాల్సిన పరిస్థితి ఉంది. ఇందుకు కారణం, ఇందిరా సాహ్నీ కేసులో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ప్రధానమైనది. రిజర్వేషన్లు 50 శాతం మించడానికి వీలు లేదు అని ఆ కేసులో సుప్రీం ఇచ్చిన తీర్పు, తెలంగాణ ప్రభుత్వం అమలు చేయాలనుకుంటున్న 42 శాతం రిజర్వేషన్ల అమలును మోకాలొడ్డుతోంది. అయితే, తమిళనాడు రాష్ట్రంలో మాత్రం 50 శాతం మించి రిజర్వేషన్లు అమల్లో ఉన్నాయి. 1. తమిళనాడులో ప్రస్తుతం 69 శాతం రిజర్వేషన్లు అమలు అవుతున్నాయి. ఆ వివరాలు ఇలా ఉన్నాయి:2. వెనుకబడిన తరగతులు 30%(దీనిలో బీసీ ముస్లింలకు 3.5% అంతర్గత రిజర్వేషన్ ఉంది)3. అత్యంత వెనుకబడిన తరగతులు/డీనోటిఫైడ్ కమ్యూనిటీలు - 20%4. షెడ్యూల్డ్ కులాలు - 18%షెడ్యూల్డ్ తెగలు - 1% మొత్తం రిజర్వేషన్లు - 69%తమిళనాడులో 69 శాతం రిజర్వేషన్ల అమలు వెనుక సుదీర్ఘమైన చరిత్ర ఉంది. అక్కడి సామాజిక న్యాయ పోరాటం, అక్కడి రాజకీయ నేతలలో ఉన్న సంకల్పం, చట్టపరమైన వ్యూహాలను వారు అనుసరించడం వల్ల 50 శాతం మించి రిజర్వేషన్లు ఇవ్వడం సాధ్యమైంది. ఈ పూర్వాపరాల్లోకి వెళితే, తమిళనాడుపై ద్రవిడ ఉద్యమ ప్రభావం అంతా ఇంతా కాదు. ఈ రిజర్వేషన్ల డిమాండ్ చరిత్ర 1920ల నుంచి ఉంది. దీని లక్ష్యం ఒక్కటే: బడుగు, బలహీన వర్గాలకు ప్రభుత్వ ఉద్యోగాల్లో అధిక ప్రాధాన్యత కల్పించడం.భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత మద్రాస్ రాష్ట్రంలో రిజర్వేషన్లు క్రమక్రమంగా పెరగడం ప్రారంభించాయి. 1971ల నాటికి అప్పటి డీఎంకే ప్రభుత్వం బీసీల రిజర్వేషన్లను 25 శాతం నుంచి ఒక్కసారిగా 31 శాతానికి పెంచింది. ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లు 16 నుంచి 18 శాతానికి పెంచింది. దీంతో 1971ల నాటికి తమిళనాడు రాష్ట్రంలో రిజర్వేషన్లు 49 శాతానికి చేరాయి. ఆ తర్వాత 1980ల నాటికి ఎంజీ రామచంద్రన్ ప్రభుత్వం బీసీల రిజర్వేషన్లను 31 శాతం నుంచి 50 శాతానికి పెంచడం జరిగింది. దీంతో బీసీ, ఎస్సీ, ఎస్టీల మొత్తం రిజర్వేషన్ల శాతం 68 శాతానికి చేరింది. ఆ తర్వాత 1989లో డీఎంకే ప్రభుత్వం గిరిజనులకు ప్రత్యేకంగా మరో 1 శాతం రిజర్వేషన్‌ను పెంచుతూ నిర్ణయం తీసుకుంది .( అంతకు ముందు ఎస్సీ,ఎస్టీలకు కలిపి రిజర్వేషన్లు ఉండేవి) ఇలా తమిళనాడులో రిజర్వేషన్ శాతం 69 శాతానికి చేరింది.అప్పటి వరకు 69 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తోన్న తమిళనాడు ప్రభుత్వానికి, 1992లో ఇందిరా సాహ్నీ వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా (మండల్ కేసు) లో సుప్రీం కోర్టు చారిత్రాత్మకమైన తీర్పు ఇచ్చింది. అరుదైన, అసాధారణ పరిస్థితుల్లో తప్ప దేశంలో రిజర్వేషన్లు 50 శాతం దాటరాదని తీర్పులో పేర్కొంది. ఇది తమిళనాడులో అప్పటికే అమలు అవుతున్న 69 శాతం రిజర్వేషన్లకు వ్యతిరేకంగా ఉంది. అయితే, 69 శాతం రిజర్వేషన్లను యథావిధిగా అమలు చేసేందుకు తమిళనాడు రాజకీయ నేతలు రాజకీయ చతురతను ప్రదర్శించారు. నాటి తమిళనాడు సీఎం జయలలిత వ్యూహాత్మకమైన తీరులో వ్యవహరించింది.ఇందిరా సాహ్నీ కేసు తీర్పుతో తమిళనాడు రిజర్వేషన్లు ప్రమాదంలో పడ్డాయి. దీంతో జయలలిత ప్రభుత్వం తమిళనాడు రిజర్వేషన్ చట్టాన్ని తెచ్చింది. 1994 తమిళనాడు శాసన సభలో చట్టం - 45 ను ఆమోదించింది. ఈ చట్టం రాష్ట్రంలోని విద్య, ఉద్యోగాల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలకు 69 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలన్నది ప్రధాన లక్ష్యం. ఆ తర్వాత 69 శాతం రిజర్వేషన్ల అమలుకు రాజ్యాంగ రక్షణ కల్పించే దిశగా అడుగులు వేసింది. రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్‌లో 69 శాతం రిజర్వేషన్ల అమలును జయలలిత ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వ సాయంతో చేర్పించగలిగింది. ఇందుకు 1994లో 76వ రాజ్యాంగ సవరణ చేసి 9వ షెడ్యూల్‌లో 69 శాతం తమిళనాడు రిజర్వేషన్ల అంశాన్ని చేర్చడం జరిగింది. ఈ షెడ్యూల్‌లో చేరిన చట్టాలపై న్యాయస్థానాలు సమీక్షించలేవు. ఇలా తమిళనాడు రిజర్వేషన్లకు రాజ్యాంగ రక్షణ కల్పించబడింది. ఈ కారణంగా, రిజర్వేషన్లు 50 శాతం పరిమితి దాటకూడదని సుప్రీం తీర్పు ఇచ్చినప్పటికీ, తమిళనాడులో 69 శాతం రిజర్వేషన్లు అమలు అవుతున్నాయి.రాజకీయ బేరసారాలు: ఈ రాజ్యాంగ సవరణను చేయించడానికి అప్పటి ముఖ్యమంత్రి జయలలిత, కేంద్రంలో పీవీ నరసింహారావు నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వంపై గట్టి రాజకీయ ఒత్తిడి తీసుకొచ్చారు. తమిళనాడులో కాంగ్రెస్–ఏఐఏడీఎంకే కూటమి బలమైనదికావడంతో, ఈ రాజ్యాంగ సవరణకు అప్పటి కేంద్ర ప్రభుత్వం మద్దతు ఇవ్వక తప్పలేదు. రాజకీయ అనివార్యత కారణంగానే 1994లో 76వ రాజ్యాంగ సవరణ చేసి తమిళనాడు రిజర్వేషన్ చట్టం ను 9వ షెడ్యూల్‌లో చేర్చడం జరిగింది.జయలలిత ఒత్తిడికి తలొగ్గిన పీవీ: 1991లో జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ - అన్నాడీఎంకే తమిళనాడులో పొత్తు పెట్టుకుని అద్భుత ఫలితాలను సాధించాయి. ఆ సమయంలో ప్రధానిగా ఉన్న పీవీ నరసింహారావు పార్లమెంట్‌లో తన ప్రభుత్వ మెజార్టీ కోసం అన్నాడీఎంకే మద్దతుపై ఆధారపడాల్సిన పరిస్థితి ఉంది. ఏ మాత్రం జయలలిత కినుక వహించినా పీవీ సారథ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం కూలిపోయే పరిస్థితి. ఈ కారణంతో తమిళనాడు రిజర్వేషన్ చట్టాన్ని 9వ షెడ్యూల్‌లో చేర్చాలని జయలలిత పీవీపై తీవ్ర ఒత్తిడి తెచ్చింది. ఈ కారణంతో పీవీ నరసింహారావు ప్రభుత్వం జయలలిత ఒత్తిడి మేరకు తమిళనాడు రిజర్వేషన్ల చట్టానికి 9వ షెడ్యూల్‌లో చేర్చడం ద్వారా రాజ్యాంగ రక్షణ కల్పించింది. అంతే కాకుండా, తమిళనాడు ద్రవిడ ఉద్యమంతో ముడిపడి ఉన్న రిజర్వేషన్ విధానం. ఇది చాలా కాలం నుంచి అమల్లో ఉంది. దీనికి వ్యతిరేకంగా ఏం జరిగినా ఆ రాష్ట్రంలో పెద్ద స్థాయిలో ఉద్యమం చెలరేగవచ్చు అన్న భావనతో కేంద్రం తమిళనాడులో 69 శాతం రిజర్వేషన్ల చట్టాన్ని 9వ షెడ్యూల్‌లో చేర్చక తప్పలేదు.

# వైసీపికి కొత్త వ్యూహకర్తలు

విజయవాడ, అక్టోబరు 10,

2024 ఎన్నికల్లో ఎదురైన పరాజయం తర్వాత, జగన్ ఇప్పుడు పూర్తిగా కొత్త దిశలో ఆలోచిస్తూ, పార్టీ పునరుద్ధరణకు చర్యలు ప్రారంభించారు. గతంలో చేసిన పొరపాట్లను సరిదిద్దుకుంటూ, ప్రజల మధ్య తిరిగి విశ్వాసం పొందాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ దిశగా ఆయన కొన్ని కీలక నిర్ణయాలు తీసుకోవడం రాజకీయ వర్గాల్లో పెద్ద చర్చకు దారి తీసింది.తాజా సమాచారం ప్రకారం, జగన్ తన పార్టీకి కొత్త వ్యూహకర్తను నియమించే నిర్ణయం తీసుకున్నారు. గతంలో ఐ-ప్యాక్ బృందంలో ప్రశాంత్ కిశోర్ తో కలిసి పనిచేసిన ఒక అనుభవజ్ఞుడు ఇప్పుడు వైఎస్ఆర్‌సీపీకి కన్సల్టెంట్‌గా బాధ్యతలు స్వీకరించబోతున్నాడు. ఈ ఒప్పందం 2029 ఎన్నికల వరకు కొనసాగనున్నట్లు తెలుస్తోంది. 2019లో ప్రశాంత్ కిశోర్ సూచనలతో భారీ విజయం సాధించిన జగన్, ఇప్పుడు అదే అనుభవాన్ని మరో వ్యూహకర్త ద్వారా వినియోగించుకోవాలని భావిస్తున్నారు.జగన్ దృష్టి ఇప్పుడు పూర్తిగా పార్టీ కేడర్ బలోపేతంపైనే ఉంది. క్షేత్ర స్థాయిలో కార్యకర్తలతో ప్రత్యక్షంగా కలుసుకోవడం, నాయకుల మధ్య సమన్వయం పెంపొందించడం వంటి అంశాలకు ప్రాధాన్యం ఇస్తున్నారు. ఈ కొత్త వ్యూహం కింద, ఆయన త్వరలో ప్రజల్లోకి వెళ్లే ప్రణాళిక సిద్ధం చేస్తున్నారు. కూటమి ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలను ప్రజలముందు ఎండగట్టే దిశగా ప్రణాళికలు రూపొందిస్తున్నారని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ముఖ్యంగా సీఎం నారా చంద్రబాబు నాయుడు ప్రభుత్వం పీపీపీవిధానంలో మెడికల్ కాలేజీలు ఏర్పాటు చేయాలనే నిర్ణయంపై జగన్ ఇప్పటికే తీవ్ర విమర్శలు చేశారు.ఇదే సమయంలో అధికార కూటమి కూడా తన వ్యూహాలను మరింత బలంగా



మలుచుకుంటోంది. ప్రశాంత్ కిశోర్, రాబిన్ శర్మ వంటి వ్యూహకర్తలు టీడీపీ?జనసేన?బీజేపీ కూటమికి మార్గనిర్దేశం చేస్తున్నట్లు సమాచారం. దీంతో జగన్ కొత్త వ్యూహకర్త, కూటమి వ్యూహకర్తల మధ్య ఆలోచనా పోరు ఆసక్తికరంగా మారనుంది.ఈ చర్యలన్నీ 2029 సార్వత్రిక ఎన్నికల దిశగా జగన్ తీసుకుంటున్న సన్నాహక క్రమంలో భాగంగా కనిపిస్తున్నాయి. పార్టీ పునరుత్థానం కోసం తీసుకుంటున్న ఈ వ్యూహాత్మక అడుగులు విజయవంతమైతే, రాష్ట్ర రాజకీయ సమీకరణాల్లో పెద్ద మార్పులు చోటుచేసుకోవచ్చు. ప్రజల్లో తిరిగి పట్టు సాధించడం, వైఎస్ఆర్‌సీపీకి నూతన ఉత్సాహాన్ని నింపడం జగన్ ప్రధాన లక్ష్యం. రాబోయే నెలల్లో ఆయన నిర్ణయాలు, కొత్త వ్యూహకర్త సూచనలు రాష్ట్ర రాజకీయాల్లో కొత్త చర్చలకు దారి తీసే అవకాశం ఉంది.మరో వైపు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఐప్యాక్ సేవలందిస్తోంది. రుషిరాజ్ సింగ్ నేతృత్వంలోని ఈ బృందం వైసీపీకి ఎన్నికల వ్యూహాన్ని.. రాజకీయ సలహాలను అందిస్తూ వచ్చింది. అయితే 2024 ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ దారుణంగా ఓడిపోయింది. దాని వెనుక ఐప్యాక్ టీం ఫెయిల్యూర్ ఉన్నట్లు సొంత పార్టీ నేతలే ఆరోపణలు చేశారు. దీంతో జగన్మోహన్ రెడ్డి ఐప్యాక్ టీం కు గుడ్ బై చెబుతారని ప్రచారం నడిచింది. కానీ ఇప్పటికీ ఐ ప్యాక్ టీం సేవలే కొనసాగిస్తూ వస్తున్నారు. అయితే తాజాగా మారిన రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో ఐప్యాక్ బృందం నాయకత్వం మారనున్నట్లు ప్రచారం సాగుతోంది. రిషి రాజ్ సింగ్ స్థానంలో ప్రశాంత్ కిషోర్ ప్రధాన సన్నిహితుడు రానున్నట్లు టాక్ నడుస్తోంది.వైయస్సార్ కాంగ్రెస్ పార్టీతో ప్రశాంత్ కిషోర్ కు విడదీయరాని బంధం. 2014 ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గెలుపు ముంగిట వరకు వచ్చి ఆగిపోయింది. 67 సీట్లతో సరిపెట్టుకుంది. ఈ తరుణంలో జగన్మోహన్ రెడ్డి ఎన్నికల వ్యూహకర్త కోసం అన్వేషించారు. ఎన్నికల వ్యూహంలో ఆరితేరిన ప్రశాంత్ కిషోర్ ను వ్యూహకర్తగా పెట్టుకున్నారు. 2018లో పాదయాత్ర సమయంలోనే పార్టీ శ్రేణులకు స్వయంగా పరిచయం చేశారు ప్రశాంత్ కిషోర్ ను జగన్మోహన్ రెడ్డి. అది మొదలు 2019 ఎన్నికల్లో అఖండ మెజారిటీతో విజయం సాధించే వరకు వారి జర్నీ కొనసాగింది. కానీ అకస్మాత్తుగా ఎన్నికల వ్యూహకర్త నుంచి రాజకీయవేత్తగా మారిపోయారు ప్రశాంత్ కిషోర్. అయినా సరే 2024 ఎన్నికల్లో తెలుగుదేశం కూటమికి గౌరవ సలహాలు, సూచనలు అందించారు ప్రశాంత్ కిషోర్.ప్రస్తుతం బీహార్ రాజకీయాల్లో బిజీగా ఉన్నారు ప్రశాంత్ కిషోర్. మొన్న ఆ మధ్యన మంత్రి నారా లోకేష్ ఢిల్లీ వెళ్ళినప్పుడు ప్రశాంత్ కిషోర్ తో చర్చించారు. పలు అంశాలపై వారిద్దరూ మాట్లాడుకున్నారు. అయితే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ క్షేత్రస్థాయిలో ఇబ్బందుల్లో ఉంది. ఇటువంటి పరిస్థితుల్లో ప్రశాంత్ కిషోర్ ను ఆశ్రయిస్తే.. తాను రాజకీయాల్లో బిజీగా ఉన్నానని.. తరువాత చూద్దామంటూ దాటవేత ధోరణి చూపించినట్లు తెలుస్తోంది. అయితే రుషిరాజ్ సింగ్ స్థానంలో ప్రశాంత్ కిషోర్ వేరే వ్యక్తి పేరును సూచించినట్లు సమాచారం. త్వరలో ఆయన ఐప్యాక్ బృందానికి సారథ్యం వహిస్తారని కూడా ప్రచారం నడుస్తోంది. దీనిపై త్వరలో క్లారిటీ రానున్నట్లు తెలుస్తోంది. చూడాలి మరి ఏం జరుగుతుందో?

# తలనొప్పిగా మారుతున్న తమ్ముళ్ల తన్నులాటలు

అనంతపురం, అక్టోబరు 10,

ఉమ్మడి అనంతపురం జిల్లా లోని కొన్ని నియోజకవర్గాల్లో రాజకీయ పరిణామాలు ఆసక్తికరంగా మారాయి. అధికార పార్టీ అయినప్పటికీ నాయకుల మధ్య విభేదాలు కొనసాగుతున్నాయి. ముఖ్యంగా ధర్మవరం , రాప్తాడు వంటి నియోజకవర్గాల్లో పార్టీ లోపలకే సమస్యలు ఏర్పడుతున్నాయి. అయితే ఇప్పటివరకు వీరి మధ్య అనుకున్నంత పెద్దగా సవాళ్లు కనిపించవు.తాజాగా రాయదుర్గం నియోజకవర్గంలో కాల్వ శ్రీనివాసులు పై పార్టీ లోపల విమర్శలు వినిపించాయి. శ్రీనివాసులు సీనియర్ నేత, మాజీ మంత్రి, ప్రస్తుత ఎమ్మెల్యేగా ఉన్నారు. తన రాజకీయ చరిత్రలో సౌమ్యుడనే పేరు తెచ్చుకున్నాడు, అందరికీ అందుబాటులో ఉండే నాయకుడిగా గుర్తింపు పొందారు. తన సామాజిక వర్గానికి మాత్రమే కాకుండా, అన్ని వర్గాల వారిని కలుపుతూ ముందుకు వెళ్తూ అనేక కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించారు.కానీ, ఇటీవల ఆయనపై సొంత పార్టీలో కొన్ని విమర్శలు వచ్చాయి. రాప్తాడు, ధర్మవరం నియోజకవర్గాల్లో పాత ఘర్షణలు ఇంకా కొనసాగుతున్నాయి. ఈ ప్రాంతాల్లో అధికారపక్షం లోపలే విభేదాలు పెరుగుతున్నాయి.. ఇది స్థానిక రాజకీయ వాతావరణంలో టిడిపి నాయకులకు సవాలు గా మారింది. ఇక ఈ లక్షలు మరీ ఎక్కువ కావడంతో లోకల్ గా కూడా "ఎంతకాలం ఈ గొడవలు?" అనే విమర్శలు వినిపిస్తున్నాయి.వైసీపీ నాయకులు, ముఖ్యంగా మాజీ ఎమ్మెల్యే పెద్దారెడ్డి విషయంలో టిడిపి అనుసరిస్తున్న విధానాలపై ప్రజలు కాస్త తీవ్రమైన విమర్శలు చేస్తున్నారు. రాజకీయంగా కేవలం దూకుడే ఫలితాన్ని ఇవ్వదు. స్థానిక పరిస్థితులు, ప్రజల ఆలోచనలు, సమాజ మార్పులను అర్థం చేసుకుని నాయకులు సరైన వ్యూహాలను



టీడీపీలో వర్గ విభేదాలు

రూపొందించుకోవాలి. అలా కాకపోతే భవిష్యత్తులో తీవ్రమైన పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని పరిశీలకులు హెచ్చరిస్తున్నారు.ఇక చంద్రబాబు నాయుడు ఈ సమస్యపై పెద్దగా దృష్టి పెట్టకపోవడం కూడా వార్తల్లో వినిపిస్తోంది. కానీ, స్థానిక రాజకీయ దృష్ట్యా ఇది సరైన పరిణామం కాదని విశ్లేషకులు చెబుతున్నారు. తాడిపత్రి నియోజకవర్గంలో నెలకొన్న విభేదాలను సమర్థవంతంగా సర్దుమణిగే విధంగా ఆయన ఏదో ఒక నిర్ణయం తీసుకోవాల్సిన అవసరం ఉందని, స్థానిక స్థాయిలో సమైక్యత సాధించడానికి చర్యలు అవసరమని విశ్లేషకులు సూచిస్తున్నారు.మొత్తానికి, ఉమ్మడి అనంతపురం జిల్లాలోని నియోజకవర్గాల్లో నాయకుల మధ్య అంతర్గత విభేదాలు కొనసాగుతున్నప్పటికీ, సవాళ్లను సానుకూలంగా పరిష్కరించే ప్రయత్నాలు ఇప్పటి వరకు లేకపోవడం రాజకీయ వర్గాల్లో ప్రత్యేక చర్చనీయాంశంగా మారింది. టిడిపి నాయకులు మారుతున్న పరిస్థితులను అర్థం చేసుకుని, ప్రజల సమస్యలను ప్రాధాన్యతగా తీసుకోవాలి అని రాజకీయ నిపుణులు చెబుతున్నారు.

# ఒకే గొడుకు కిందకు నాలుగు బ్యాంకులు


విజయవాడ, అక్టోబరు 10, (

ఏపీలో ఇక రకరకాల పేర్లతో గ్రామీణ బ్యాంకులు కనిపించవు. ఒకే ఒక గ్రామీణ బ్యాంకు ఇకనుంచి కొనసాగనుంది. కొద్ది రోజుల కిందట కేంద్ర ప్రభుత్వం బ్యాంకుల విలీనంపై ప్రకటన చేసింది. నాలుగో విడత బ్యాంకుల విలీనంపై గెజిట్ నోటిఫికేషన్ జారీ చేసింది. ఒకే దేశం– ఒకే ఆర్ఆర్బీ కింద దేశంలోని పలు రాష్ట్రాల్లో ఎక్కువగా ఉన్న గ్రామీణ బ్యాంకులను ఏకీకరించాలని నిర్ణయం తీసుకుంది. అంటే ఒక్కో రాష్ట్రంలో ఒక గ్రామీణ బ్యాంకు పేరు కొనసాగించనుంది. దీంతో ఏపీవ్యాప్తంగా ఉన్న నాలుగు గ్రామీణ బ్యాంకులు.. ఒకే గ్రామీణ బ్యాంకు గొడుగు కిందకు రానున్నాయి.ప్రస్తుతం ఏపీలో ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్, చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంక్, ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్, సప్తగిరి గ్రామీణ బ్యాంక్ శాఖలు ఉన్నాయి. ఇవన్నీ ఒకే సంస్థ కిందకు రానున్నాయి. ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు గా మారనున్నాయి. ఈ లెక్కన ఇకనుంచి ఈ గ్రామీణ బ్యాంకులనేవి కనిపించవు. ఈ విలీన ప్రక్రియలో భాగంగా ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు ఒక ఉత్తర్వులు జారీ చేసింది. ఐదు రోజులపాటు బ్యాంకు సేవలను నిలిపి వేస్తున్నట్లు ప్రకటించింది. అక్టోబర్ 9 సాయంత్రం 6:00 నుంచి.. అక్టోబర్ 13 ఉదయం 10 గంటల వరకు ఈ ఐదు బ్యాంకుల సేవలు నిలిచిపోనున్నాయి. సామాజిక మాధ్యమాలతో పాటు ప్రతి ఖాతాదారుడు కి వ్యక్తిగతంగా సమాచారం వచ్చింది.గ్రామీణ బ్యాంకుకు సంబంధించి ఆఫ్లైన్ తో పాటు ఆన్లైన్ సేవలు కూడా నిలిచిపోనున్నాయి. మొబైల్, ఇంటర్నెట్ బ్యాంకింగ్, యూపీఐ, ఐఎంపిఎస్, ఏటీఎం సేవలు, బ్యాంకు మిత్రాలు కూడా అందుబాటులో ఉండబోవని స్పష్టం చేసింది. అయితే అక్టోబర్ 11 రెండో శనివారం, 12 ఆదివారం బ్యాంకులకు సెలవులు. అప్పుడు కూడా ఆన్లైన్ సేవలు అందుబాటులో ఉండవు. ఏటీఎం సేవలు కూడా అందుబాటులో ఉండని పరిస్థితి. మూడు రోజులపాటు పూర్తిగా సేవలు నిలిపివేయనున్నాయి. అయితే ఇప్పటికే గత కొద్ది రోజులుగా దీనిపై గ్రామీణ బ్యాంకులో అప్రమత్తం చేశాయి. లావాదేవీలు జరుపుకోవడానికి ఈరోజే చివరి దినం. సాయంత్రం 6 గంటల్లోగా సేవలను వినియోగించుకోవాలని గ్రామీణ బ్యాంక్ సూచించింది కస్టమర్లకు. అయితే డ్వాక్రా సంఘాల బ్యాంకు లావాదేవీలు అన్ని గ్రామీణ బ్యాంకుల ద్వారా జరుగుతాయి. అందుకే ఆయా బ్యాంకు యాజమాన్యాలు ముందస్తుగానే అప్రమత్తం చేశాయి.

# చెట్టుకు ఢీకొట్టిన కారు.... ఏడుగురికి తీవ్ర గాయాలు

జగిత్యాల , అక్టోబరు 10, (

కోరుట్ల, మెట్పల్లి జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. అదుపు తప్పిన కారు చెట్టును ఢీకొన్న ఘటనలో ఏడుగురికి తీవ్ర గాయాలు అయ్యాయి. అందులో ముగ్గురు పరిస్థితి విషమంగా వుంది. గురువారం రాత్రి కోరుట్ల పట్టణానికి చెందిన ఏడుగురు యువకులు, కోరుట్ల నుండి మారుతీ నగర్ దాబా దగ్గర చాయ్ తాగడానికి వెళ్లడంతో ఈ సంఘటన చోటు చేసుకుంది.. క్షతగాత్రులను జగిత్యాల్, కరీంనగర్ ఆసుపత్రి లకు తరలించారు.



# బీజేపీలోకి పెద్దిరెడ్డి ఫ్యామిలీ

తిరుపతి, అక్టోబరు 10,

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి బలమైన కుటుంబం గుడ్ బై చెబుతుందా? కమలం గూటికి చేరుతుందా? బిజెపిలో చేరాల్సిన అనివార్య పరిస్థితి ఎదురయిందా? ఏపీ పొలిటికల్ సర్కిల్లో ఇప్పుడు దీని పైనే చర్చ నడుస్తోంది. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో ఒక వెలుగు వెలిగిన కుటుంబం ఇప్పుడు కేసుల్లో చిక్కుకుంది. వాటి నుంచి బయటపడాలంటే అధికార పార్టీలోకి వెళ్లడం ఒక్కటే మార్గం. ఆపై సొంత పార్టీ అధినేత నుంచి ఆశించిన స్థాయిలో సహకారం లభించకపోవడంతో.. ఆ కుటుంబం బిజెపిలో చేరేందుకు అన్ని ఏర్పాట్లు చేసుకున్నట్లు ప్రచారం నడుస్తోంది. ఏపీలో ఇప్పుడు ఇదే హాట్ టాపిక్. ఇంతకీ ఆ ఫ్యామిలీ ఏదంటే పెద్దిరెడ్డి. ఇటీవల పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి జైలు నుంచి బయటకు వచ్చారు. అయితే అదే మిథున్ రెడ్డిని ఇప్పుడు కేంద్రం ఐక్యరాజ్యసమితి సమావేశాలకు పంపిస్తుండడం ఈ అనుమానాలకు బలం చేకూరుస్తోంది.కూటమి( అధికారంలోకి వచ్చి 15 నెలలు అవుతోంది. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ హయాంలో దూకుడుగా వ్యవహరించిన నేతలకు కేసుల ఇబ్బందులు తప్పడం లేదు. చివరకు సోషల్ మీడియాలో అనుచిత వ్యాఖ్యలను చేసిన వారిని సైతం విడిచిపెట్టలేదు. ఈ పరిస్థితుల్లో రాయలసీమను తన ఆధీనంలో ఉంచుకొని పాలించిన పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పై కూటమి ప్రభుత్వం దృష్టి పెట్టింది. ఆయనపై రకరకాల కేసులు నమోదు అయ్యాయి. మరోవైపు మద్యం కుంభకోణం కేసులో పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి



కుమారుడు.. మిథున్ రెడ్డి అరెస్ట్ అయ్యారు. రెండు నెలల పాటు రాజమండ్రి సెంట్రల్ జైల్లో రిమాండ్ ఖైదీగా ఉండిపోయారు. ఇటీవల ఆయనకు బెయిల్ లభించింది.అయితే పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి జైల్లో ఉన్నప్పుడు జగన్మోహన్ రెడ్డి కనీసం పరామర్శించలేదు. బెయిల్ పై బయటకు వచ్చిన మిథున్ రెడ్డి జగన్మోహన్ రెడ్డిని కలిసేందుకు ఇష్టపడలేదు. అయితే కూటమి అధికారంలోకి వచ్చిన తొలినాళ్లలో వైసిపి ఓటమిపై పోస్టుమార్టం నిర్వహించారు జగన్మోహన్ రెడ్డి. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఓడిపోయింది కానీ.. పెద్దిరెడ్డి కుటుంబం ఎలా గెలిచింది అన్నదానిపై జగన్మోహన్ రెడ్డి విస్మయం వ్యక్తం చేసినట్లు తెలిసింది. ఆ సమయంలోనే టిడిపి తో పెద్దిరెడ్డి కుమ్మక్కయ్యారా? అన్న అనుమానాలు కూడా బయటపడ్డాయి. అటు తరువాత ఆ వివాదం ముగిసింది. అయితే అసెంబ్లీకి వైసిపి ఎమ్మెల్యేల హాజరు విషయంలో పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి లీడ్ తీసుకోవాలని జగన్ సూచించారు. అందుకు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఒప్పుకోలేదు. అప్పటినుంచి జగన్లో అనుమానాలు మరింత పెరిగాయి అన్న ప్రచారం సాగుతోంది.ఐక్యరాజ్యసమితి సమావేశాలకు బిజెపి ఎంపీ పురందేశ్వరి నేతృత్వంలో అన్ని పార్టీల పార్లమెంటు సభ్యులను ఎంపిక చేశారు. అయితే ఏపీ నుంచి ఆ బృందంలో వైసీపీ ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి కూడా ఉన్నారు. ఏపీలో కూటమి ప్రభుత్వం నుంచి అభ్యంతరాలు వచ్చినా బిజెపి పెద్దలు మాత్రం మిథున్ రెడ్డిని ఎంపిక చేశారు. దీంతో పెద్దిరెడ్డి కుటుంబం బిజెపికి దగ్గర అయిందన్న ప్రచారం జోరుగా సాగుతోంది. అయితే ఎట్టి పరిస్థితుల్లో పెద్దిరెడ్డి వైసీపీకి గుడ్ బై చెప్పరని ఆ పార్టీ వర్గాలు భావిస్తున్నాయి. కానీ క్షేత్రస్థాయిలో పరిస్థితులు చూస్తుంటే మాత్రం పెద్దిరెడ్డి కుటుంబం కమలం గూటికి వెళ్లడం ఖాయం అని తెలుస్తోంది. మరి ఏం జరుగుతుందో చూడా

# ఆఫ్ఘన్‌కు అండగా భారత్

న్యూఢిల్లీ, అక్టోబరు 10, (న్యూస్ పల్స్

ఆఫ్ఘనిస్తాన్ అనగానే ఉగ్రవాదం దేశం అన్న భావన కలుగుతుంది. తాలిబాన్లు చేసే అరాచకాలు అలా ఉంటాయి. పాకిస్తాన్ సహకారంతో ఆఫ్ఘనిస్తాన్‌లో తాలిబాన్లు ఉగ్రవాదులుగా ఎదిగారు. ప్రజాస్వామ్య ప్రభుత్వాన్ని కూల్చి తాలిబాన్ ప్రభుత్వం ఏర్పాటు చేశారు. ఇక తాలిబాన్ల ఆంక్షలతో అక్కడి ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. అయితే తమ మిత్ర దేశం అనుకుంటున్న ఆఫ్ఘనిస్తాన్‌లోని తాలిబాన్ ప్రభుత్వంతో భారత్ మైత్రి పెంచుకుంటోంది. ఇదే ఇప్పుడు మన దాయాది దేశం పాకిస్తాన్‌కు మింగుడు పడడం లేదు . భారత్?ఆఫ్ఘనిస్తాన్ మధ్య సంబంధాలు ఎప్పుడూ ప్రత్యేకమైనవి. ఈ రెండు దేశాల మధ్య ఉన్న చారిత్రక, సాంస్కృతిక బంధాలు శతాబ్దాల నుంచి కొనసాగుతున్నాయి. అయితే, పాకిస్తాన్ ఈ మైత్రిని అడ్డుకోవడానికి ప్రయత్నిస్తున్నా, ఇటీవలి పరిణామాలు భారత్?ఆఫ్ఘన్ సంబంధాలను మరింత బలోపేతం చేస్తున్నాయి. భారత్, ఆఫ్ఘనిస్తాన్ మధ్య సంబంధాలు పురాతన కాలానికి చెందినవి. మహాభారతంలోని గాంధారి కథ ఈ రెండు ప్రాంతాల మధ్య ఉన్న సాంస్కృతిక లింక్‌ను సూచిస్తుంది. ఆ తర్వాత కాలంలో, కాబూల్ నుంచి వచ్చిన వ్యాపారులు భారతదేశంలో వ్యాపార కార్యకలాపాలు నిర్వహించేవారు. రవీంద్రనాథ్ ఠాకూర్ వంటి మహాకవి ఈ కాబూలీ వ్యాపారుల జీవితాలను తన సాహిత్యంలో చిత్రించారు, ఇది రెండు సమాజాల మధ్య ఉన్న ఆప్యాయతను ప్రతిబింబిస్తుంది. ఈ చారిత్రక బంధాలు కేవలం సాహిత్యానికి పరిమితం కాకుండా, సమాజిక?ఆర్థిక స్థాయిలో కూడా విస్తరించాయి. ఆఫ్ఘన్ ప్రభుత్వాలు ఎప్పుడూ భారత్‌తో స్నేహపూర్వక సంబంధాలను కోరుకున్నాయి, అయితే పాకిస్తాన్ ఈ అవకాశాలను అడ్డుకోవడానికి ప్రయత్నిస్తుంది. విమాన హైజాక్ సంఘటనలు, సరిహద్దు ఘర్షణల సమయంలో పాకిస్తాన్ తనను ఆఫ్ఘన్



మిత్రుడిగా భావించినా, వాస్తవానికి ఆఫ్ఘన్ ఎల్లప్పుడూ భారత్ వైపు మొగ్గు చూపింది. ఇటువంటి చారిత్రక సమానతలు ఇప్పటి దౌత్య సంబంధాలకు పునాది వేస్తున్నాయి, పాకిస్తాన్‌కు ఇది సవాలుగా మారుతోంది. 2021లో తాలిబాన్ ఆఫ్ఘనిస్తాన్‌లో అధికారం చేపట్టిన తర్వాత, అంతర్జాతీయ సమాజం ఆందోళనలు వ్యక్తం చేసింది. అయితే, భారత్ ఈ పరిస్థితిని దౌత్యపరంగా ఎదుర్కొంది. 2022లో భారత దౌత్యవేత్త జేపీ.సింగ్ ఆఫ్ఘన్ పర్యటన చేయడం పాకిస్తాన్‌కు ఊహించని దెబ్బ. పాక్ భావన ప్రకారం, తాలిబాన్ భారత్ నిర్మాణాలను ధ్వంసం చేస్తుందని ఆశించింది, కానీ తాలిబాన్ వాటిని రక్షించడానికి బాధ్యత తీసుకుంది, ఇది పాక్ అంచనాలను తలకిందులు చేసింది. ఇటీవలి సమావేశాలు ఈ మైత్రిని మరింత బలపరిచాయి. 2025లో దుబాయ్‌లో ఆఫ్ఘన్ విదేశాంగ మంత్రి అమీర్ ఖాన్ ముట్టగీ, భారత సెక్రెటరీ వివేక్ మిస్త్రీ మధ్య జరిగిన చర్చలు పాకిస్తాన్‌కు మరో ఆఘాతం. అలాగే, పహల్గాం దాడి తర్వాత ఆఫ్ఘన్ మంత్రి భారత్‌కు మద్దతు తెలపడం, ఉగ్రవాదాన్ని ఖండించడం పాక్ ఆశలను భగ్నం చేసింది. తాలిబాన్ నాయకులు భారత ప్రతినిధులతో తరచూ సమావేశమవుతున్నారు, ఇది పాకిస్తాన్ పెంచిన తాలిబాన్ తమకు వ్యతిరేకంగా మారుతున్నట్టు సూచిస్తుంది. ఈ పరిణామాలు భారత్ దౌత్య విజయాన్ని ప్రతిబింబిస్తాయి, పాక్ ఆధిపత్య ఆశలను దెబ్బతీస్తున్నాయి. ఇదిలా ఉంటే ఆఫ్ఘనిస్తాన్‌కు పలు సందర్భాల్లో సహాయం అందించిన మానవత్వాన్ని చాటుకుంది. కోవిడ్ కాలంలో భారీ మొత్తంలో మందులు సరఫరా చేయడం, రైతులకు 40 వేల లీటర్ల క్రిమిసంహారక మందు పంపడం వంటివి తాలిబాన్ మనసును మార్చాయి. ఇటీవలి భూకంప సమయంలో భారత్ ముందుగా స్పందించి, వెయ్యి టెంట్లు, 15 టన్నుల ఆహారం, 20 టన్నుల మందులు, దుప్పట్లు, జనరేటర్లు అందించింది. ఇది ఇతర దేశాలకన్నా వేగవంతమైన స్పందనగా నిలిచింది. ఈ సహాయం తాలిబాన్‌ను భారత్ వైపు మరల్చింది. ఆగస్టులో ఆఫ్ఘన్ మంత్రి భారత్ పర్యటనను పాక్ అడ్డుకున్నా, అక్టోబర్ 9 నుంచి 16 మధ్య ఆ మంత్రి రాక పాక్‌కు మరో దెబ్బ. అలాగే, భారత మహిళా ప్రతినిధి మండలి ఆఫ్ఘన్ పాఠశాలల్లో సౌకర్యాలను పరిశీలించడం, తాలిబాన్ వారికి ఘన స్వాగతం పలకడం ఇరు దేశాల మధ్య విశ్వాసాన్ని పెంచుతోంది. ఈ మానవతా ప్రయత్నాలు కేవలం సహాయానికి పరిమితం కాకుండా, దీర్ఘకాలిక సంబంధాలకు పునాది వేస్తున్నాయి. ప్రధాని మోదీ నాయకత్వంలో భారత్ దౌత్యం ఆఫ్ఘన్‌ను మిత్రదేశంగా మార్చుతోంది. ఆఫ్ఘన్ నుంచి వలస వచ్చినవారు తిరిగి తమ దేశానికి వెళ్లేలా తాలిబాన్ ఒప్పించడం, కాబూల్ గురుద్వారాను పునరుద్ధరించడం వంటివి భారతీయులపై తాలిబాన్ సహనాన్ని చూపిస్తున్నాయి. ఇది పాకిస్తాన్‌కు నిద్రపట్టకుండా చేస్తోంది. ఎందుకంటే తమ ప్రభావంలో ఉండాల్సిన తాలిబాన్ భారత్ వైపు మొగ్గు చూపుతోంది. మొత్తంగా, ఈ సంబంధాలు భారత్‌కు వ్యూహాత్మక ప్రయోజనాలను అందిస్తున్నాయి, పాకిస్తాన్ ఆధిపత్య ఆశలను దెబ్బతీస్తున్నాయి. భవిష్యత్తులో ఈ మైత్రి మరింత బలపడితే, దక్షిణాసియా రాజకీయాల్లో మార్పులు తప్పవు.

# బీహార్ పై అన్ని పార్టీలు గురి

పాట్నా, అక్టోబరు 10,

బీహార్ అసెంబ్లీకి నవంబర్‌లో ఎన్నికలు జరుగనున్నాయి. రెండు విడతల్లో ఎన్నికలు నిర్వహించేలా ఎన్నికల సంఘం షెడ్యూల్ ప్రకటించింది. ఈ ఎన్నికల్లో గతంలో ఎన్నడూ అమలు చేయని మూడు కీలక చర్యలను ఎన్నికల సంఘం ప్రవేశపెట్టింది. అధికార, విపక్ష పార్టీలకు అభ్యంతరం చెప్పే వీలు లేకుండా, ఈ మార్పులు ఓట్ల క్రమబద్ధమైన లెక్కింపు, ఫేక్ ఓటింగ్ నిరోధానికి దోహదం చేయనున్నాయిఈసీ చేపట్టిన మూడు మూడు మార్పుల్లో మొదటిది ఇది. ప్రతీ పోలింగ్ బూత్‌లో ఓటింగ్ ప్రారంభం నుంచి అంటే ఈవీఎంల స్టిక్కర్లు తొలగించి పోలింగ్ తర్వాత మళ్లీ ఈవీఎంలకు సీల్ వేసే వరకూ వెబ్‌కాస్టింగ్




జరుగుతుంది. నేరుగా ఈ ప్రసారం మానిటరింగ్ బృందాలకు చేరుతుంది. పోలింగ్ అనంతరం కూడా మానిటరింగ్‌పై సమగ్రంగా సంతకాలతో ధృవీకరణ ఉంటుంది. దీంతో రిగ్గింగ్, ఓట్ల దొంగతనం వంటి తప్పిదాలు తక్షణమే గుర్తించడం, నిరోధించడం సాధ్యం.

పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు విధానంలో మార్పు

ఇక రెండో కీలక మార్పు ఇదీ.. ఇప్పటి వరకు ఈవీఎం ఓట్లు సరిచూసిన తర్వాత పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు జరిగేది. ఇకపై ముందుగా పోస్టల్ ఓట్ల లెక్కింపు పూర్తయి చివర్లో ఈవీఎం ఓట్ల చివరి రౌండ్ కౌంటింగ్ జరుగుతుంది. పోస్టల్ ఓట్లలో అవకతవకలకు అవకాశమే లేకుండా, ఫలితాలపై ప్రభావం జరగకుండా ఉంటుంది.మూడోది అత్యంత కీలకమైనది ఇది. బుర్కా ధరించి వచ్చే మహిళా ఓటర్ల గుర్తింపుపై ప్రతిసారి వివాదం జరుగుతోంది. మిగతా సందర్భాల్లో బుర్కా తొలగించేందుకు అభ్యంతరం చెప్పని ముస్లిం మహిళలు.. పోలింగ్ కేంద్రాల్లో మాత్రం అభ్యంతరం చెబుతున్నారు. దీంతో ఈసారి అలాంట సమస్య ఉండకుండా ముస్లిం మహిళా ఓటర్ల బుర్కా తొలగించి ఓటర్ ఐడీ లేదా ఇతర గుర్తింపు కార్డుతో ముఖాన్ని పోల్చేందుకు అంగన్‌వాడీ మహిళలను నియమించారు.

# పవన్ నోట నిరాశజనకంగా మాటలు

కాకినాడ, అక్టోబరు 10, (

కొద్దీ రోజుల క్రితం ఆంధ్ర ప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రాతినిధ్యం వహిస్తున్న పిఠాపురం లోని ఉప్పాడ ప్రాంతంలో మత్స్యకారులు సముద్రపు నీరు



ఫ్యాక్టరీల కారణంగా కలుషితం అవుతున్నాయని, చేపలు విషపూరితంగా మారిపోతున్నాయని, దీనిపై స్పష్టమైన విచారణ చేపట్టి, చర్యలు తీసుకోకపోతే మేము అసలు చేపలు పట్టడానికే వెళ్ళమని, పవన్ కళ్యాణ్ వచ్చి మాట్లాడాలి అంటూ పెద్ద ఎత్తున నిరసన తెలిపిన వీడియోలను మనమంతా చూసాము. ఈ విషయం తెలుసుకున్న పవన్ కళ్యాణ్ వెంటనే సమీక్ష నిర్వహించి, నేడు కాకినాడ జిల్లాలో పర్యటించి, ఉప్పాడ లో బహిరంగ సభని ఏర్పాటు చేసి అక్కడి మత్స్యకారులతో మాట్లాడాడు. ఈ సందర్భంగా ఆయన ఇచ్చిన వాగ్దానాలు ఇప్పుడు సోషల్ మీడియా లో బాగా వైరల్ అయ్యాయి. పవన్ కళ్యాణ్ మాట ఇచ్చాడంటే, చేసి తీరుతాడు అంతే అంటూ ఈ వీడియోలను చూసిన ప్రతీ ఒక్కరు కామెంట్స్ చేస్తున్నారు.ఆయన మాట్లాడుతూ 'ఈరోజు ఉదయం కాకినాడ కలెక్టర్ గారితో ఈ సమస్య గురించి మాట్లాడాను. దాదాపుగా వంద మంది యువకుల నుండి ఏమి జరుగుతుందో తెలుసుకున్నాను. ఇది ఒక్క రోజులో తీరిపోయే సమస్య కాదు, కాబట్టి నాకు ఒక మూడు నెలలు సమయం ఇవ్వండి. దీని పరిష్కార మార్గం వెతుకుతాను, ఒక చక్కటి రూట్ మ్యాప్ తో మీ ముందుకొస్తాను, ఈ విషయం పై క్యాబినెట్ లో చర్చించడమే కాదు, అవసరమైతే అసెంబ్లీ లో కూడా చర్చిస్తాను. కాస్త సమయం ఇవ్వండి' అంటూ చెప్పుకొచ్చాడు. ఇంకా ఆయన మాట్లాడుతూ 'ఉప్పాడ సముద్ర తీరం చుట్టూ రేటెన్షన్ వాల్ కట్టించడానికి కేంద్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. కాకపోతే ఈ వాల్ కోసం 350 కోట్ల రూపాయిలు కేంద్రం నుండి విడుదల అవ్వాలి. ఇప్పటికే రెండు సార్లు దీనిపై చర్చించారు, రేపు మూడవసారి చర్చించబోతున్నారు'.'కేంద్రం ఆమోదం అయితే తెలిపింది కానీ, 250 కోట్లు ఇవ్వాలా?, లేకపోతే 350 కోట్లు ఇవ్వాల్సిందేనా అనే విషయం పై మాత్రం నిర్ణయం తీసుకోవాల్సి ఉంది. నేను మన సాధక బాధకాలు మొత్తం చెప్పి, 350 కోట్ల రూపాయిలు ఇవ్వాలని రిక్వెస్ట్ చేసాను. అతి త్వరలోనే నిధులు విడుదల కాబోతున్నాయి. నేను మిగిలిన రాజకీయ నాయకులూ లాగా రెండు మూడు రోజుల్లో అయిపోతుందని మిమ్మల్ని మభ్యపెట్టే వ్యక్తిని కాదు. ప్రతీ దానికి ఒక నిర్దిష్టమైన సమయం ఉంటుంది. సమయానుసారం అన్ని పనులు చకచకా జరిగిపోతాయి.

# టారిఫ్ పై ట్రంప్ యూ టర్న్...

హైదరాబాద్, అక్టోబరు 10,

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తన సుంకాల బాంబుతో అనేక దేశాల ఆర్థిక వ్యవస్థలపై ప్రభావం చూపారు. భారతదేశం కూడా దీని ప్రభావానికి గురైంది. అయితే, స్వాగతించదగిన పరిణామంలో, ట్రంప్ సర్కార్ జనరిక్ ఔషధాలపై సుంకాలు విధించే ప్రణాళికలను పక్కన పెట్టింది. ఈ నిర్ణయం భారత ఔషధ పరిశ్రమకు గణనీయమైన ఉపశమనం కలిగిస్తుంది. ఎందుకంటే అమెరికాలో ఉపయోగించే తక్కువ ధర మందులు చాలావరకు భారతదేశం నుండి ఎగుమతి చేసుకున్నవే కావడం విశేషం. సుంకాలు విధించినట్లయితే, భారతీయ మందులు అమెరికా మార్కెట్లో మరింత ఖరీదైనవిగా మారతాయి. వాటి డిమాండ్ తగ్గే అవకాశం ఉంది.మెడికల్ డేటా అనలిటిక్స్ కంపెనీ నివేదిక ప్రకారం, అమెరికాలో ఉపయోగించే జనరిక్ ఔషధాలలో దాదాపు 47% భారతదేశం నుండే వస్తున్నాయి. భారతదేశం వాటా చాలా ముఖ్యమైనది. దీనిని తరచుగా "ప్రపంచ ఫార్మసీ" అని పిలుస్తారు. అమెరికా ఆరోగ్య సంరక్షణ



రంగంలో భారతీయ ఔషధాలు ముఖ్యమైన పాత్ర పోషిస్తాయి. మధుమేహం, రక్తపోటు, కొలెస్ట్రాల్, యాంటీబయాటిక్స్ వంటి ప్రాణాలను రక్షించే మందులు భారతీయ కంపెనీల నుండి పెద్ద మొత్తంలో దిగుమతి అవుతాయి. ఈ మందులు స్థానికంగా ఉత్పత్తి చేసిన వాటి కంటే అమెరికాలో చాలా తక్కువ ధరకు లభిస్తాయి. దీని వలన దాని పౌరులకు ఉపశమనం లభిస్తుంది.ది వాల్ స్ట్రీట్ జర్నల్‌లోని ఒక కథనం ప్రకారం, ట్రంప్ సర్కార్ జెనరిక్ ఔషధాలపై సుంకాలు విధించడంపై దర్యాప్తు ప్రారంభించింది. ఈ దర్యాప్తులో పూర్తయిన ఔషధాలే కాకుండా వాటి తయారీలో ఉపయోగించే ముడి పదార్థాలు కూడా ఉన్నాయి. అయితే, దర్యాప్తు తర్వాత, వాణిజ్య శాఖ పరిధిని తగ్గించాలని సిఫార్సు చేసింది. ఎందుకంటే జెనరిక్ ఔషధాలపై సుంకాలు విధించడం వల్ల అమెరికాలో ఔషధ ధరలు పెరుగుతాయని, మార్కెట్ కొరత ఏర్పడవచ్చని చాలా మంది నిపుణులు అభిప్రాయపడ్డారు. ఒక వర్గం విదేశీ ఔషధాలపై అధిక సుంకాలు విధించడం ద్వారా ఉత్పత్తిని జూకు తిరిగి తీసుకురావాలని కోరుకోగా, మరొక వర్గం అలాంటి చర్య అమెరికన్ ప్రజలకు హానికరం అని అభిప్రాయపడ్డారు.

సుంకాల యుద్ధంతో ప్రపంచంపై ప్రభావం!

గత కొన్ని నెలలుగా డొనాల్డ్ ట్రంప్ సుంకాల విధానాలు ప్రపంచవ్యాప్తంగా వార్తల్లో నిలిచాయి. మొదట, ఆయన చైనాపై దిగుమతి సుంకాలను విధించారు. దీని ఫలితంగా చైనా అమెరికన్ వ్యవసాయ ఉత్పత్తుల కొనుగోళ్లను నిలిపివేసింది. ఇది అమెరికన్ రైతులకు గణనీయమైన దెబ్బ తగిలింది. వ్యవసాయ మార్కెట్లో సంక్షోభాన్ని సృష్టించింది. అదేవిధంగా, భారతదేశంపై ఔషధ సుంకాలు విధించినట్లయితే, అది జూ ఆరోగ్య సంరక్షణ వ్యవస్థపై ప్రభావం చూపేది. సరసమైన, నమ్మదగిన భారతీయ మందులు అందుబాటులో లేకుండా, అదే చికిత్స అమెరికన్ రోగులకు చాలా ఖరీదైనదిగా ఉండేది.భారత ఔషధ పరిశ్రమ జనరిక్ ఔషధాలలో ప్రపంచవ్యాప్తంగా అగ్రగామిగా ఉంది. భారతీయ కంపెనీలు సరసమైన, అధిక నాణ్యత గల మందులను అమెరికాకు మాత్రమే కాకుండా యూరప్, ఆఫ్రికా, ఆసియా దేశాలకు కూడా ఎగుమతి చేస్తాయి. అమెరికా మార్కెట్ భారతదేశానికి అతిపెద్ద ఎగుమతి గమ్యస్థానం. ఏటా బిలియన్ డాలర్ల విలువైన మందులను రవాణా చేస్తుంది. కాబట్టి ట్రంప్ సర్కార్ వాయిదా వేయాలనే నిర్ణయం భారతీయ కంపెనీలకు స్వాగతించదగిన ఉపశమనం..

# నవంబర్ నుంచి బంగారం తవ్వకాలు..

కర్నూలు, అక్టోబరు 10, (

రాయి రాయి అన్నది ఒకనాటికి రత్నమవునురా. బంగారం లాంటి ఈ మాట ఇప్పుడు రాయలసీమలో బంగారం ఉత్పత్తికి బాటలేసింది. ఇన్నాళ్ల నెర్రలు బాసిన నేలలో ఇప్పుడు ఇక కనకధారే. అవును.. కరువుకు కేరాఫ్‌గా నిలిచిన కర్నూలు సీమ ఇప్పుడు ఆత్మనిర్భర్ భారత్‌కు సిరుల సిగ కాబోతోంది. కర్నాటక గోల్డ్ ఫీల్డ్‌ను మించి తుగ్గలి మండలంలో జొన్నగిరి గోల్డ్ ప్రాజెక్ట్‌లో



భారీ మైనింగ్‌కు రంగం సిద్ధమైంది. దేశంలోనే మొట్ట మొదటి అతిపెద్ద ప్రవేటు గోల్డ్ మైన్‌గా కర్నూలు రికార్డు క్రియేట్ చేయబోతుంది. తుగ్గలి మండలం బొల్లవానిపల్లి గ్రామంలో గోల్డ్ మైనింగ్ ప్రారంభిస్తున్నట్టు జియో మైసూర్ సర్వీసెస్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ ప్రకటించింది. పసిడి ధరలు రికార్డు స్థాయిలో ఆకాశన్నంటుతున్న వేళ డెఫినెట్‌గా ఇది బంగారంలాంటి మాటే. స్వాతంత్ర్యం వచ్చాక ఇప్పటి వరకు దేశంలో అతిపెద్ద ఫస్ట్ ప్రయివేటు గోల్డ్ మైన్ ఇదే.వానొస్తే కర్నూలు జిల్లా తుగ్గలి, పగిడిరాయి, తుగ్గలి, జొన్నగిరి సహా చుట్టుపక్కల గ్రామాల్లో వజ్రాలవేట జోరుగా సాగేది. అంతేకాదు నెర్రలు బాసిన ఈ నేలలో బంగారు నిక్షేపాలున్నాయని పరిశోధనల్లో తేలింది. అలా తుగ్గలి మండలం బొల్లవానిపల్లి గ్రామం దగ్గర జియో మైసూర్ సర్వీసెస్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో జొన్నగిరి గోల్డ్ ప్రాజెక్టును ఏర్పాటు చేశారు. బంగారం, వెండి వంటి ఖనిజాల వెలికితీతలో ఎంతో అనుభవం వున్న త్రివేణి త్రివేణి ఎర్త్ మూవర్స్, లాయ్‌లాడ్స్ మెటల్ అండ్ ఎనర్జీ లిమిటెడ్, దక్కన్ గోల్డ్ మైన్స్ భాగస్వామ్యంతో జొన్నగిరి గోల్డ్ ప్రాజెక్ట్ రాయలసీమలో సువర్ణ శకానికి తెరలేచింది.జియో మైసూర్ సర్వీసెస్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ 70 శాతంతో ప్రధాన వాటాదారులైన త్రివేణి సంస్థ ఎండీ ప్రభాకరన్ ? జొన్నగిరి గోల్డ్ ప్రాజెక్ట్ త్వరలో మైనింగ్ చేపడుతామని ప్రకటించారు. ఏడాదికి 500 కేజీల ఉత్పత్తి లక్ష్యంగా త్వరలో పనులు ప్రారంభిస్తామన్నారు. ఏటా టన్ను బంగారం ఉత్పత్తి చేసేలా ప్రణాళికలు సిద్దంచేసినట్టు చెప్పారాయన. భవిష్యత్తులో ఇక్కడ బంగారం ఉత్పత్తి మరింత పెరిగే అవకాశం ఉందన్నారు. ప్రస్తుత కొత్తగా నిర్మించిన ప్లాంట్‌లో ట్రయల్ రన్ కొనసాగుతుందన్నారు. భారత్ ఆత్మనిర్భర్ సంకల్పానికి జొన్నగిరి గోల్డ్ ప్రాజెక్ట్ బాసటగా నిలుస్తుందన్నారు. బంగారం ఉత్పత్తితో పాటు సామాజిక బాధ్యతగా పరిసర గ్రామాల అభివృద్ధి, ప్రజా సంక్షేమానికి తామ ప్రాజెక్ట్ చేయూతనిస్తుందన్నారు ప్రభాకరన్. భూములిచ్చిన రైతు కుటుంబాలకు, స్థానిక యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామన్నారు.

# సంక్రాంతి నాటికి డీఎస్సీ...

విజయవాడ, అక్టోబరు 10,

ఆంధ్రప్రదేశ్‌లో ఉపాధ్యాయ ఉద్యోగాల కోసం ఎదురు చూస్తున్న వారికి విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ మరో గుడ్ న్యూస్ చెప్పారు. పాఠశాల విద్య, ఇంటర్మీడియట్, కళాశాల విద్య ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించిన ఆయన డీఎస్సీ జనవరిలో నిర్వహించబోతున్నట్టు వెల్లడించారు. ఇచ్చిన మాట ప్రకారం ప్రతి ఏటా డీఎస్సీ, టెట్ ఉంటాయని పునరుద్ఘాటించారు. ప్రతిఏటా డిఎస్సీ ద్వారా టీచర్ పోస్టుల భర్తీకి ఇచ్చిన హామీకి కట్టుబడి ఉన్నామని మంత్రి నారా లోకేష్ మరోసారి ప్రకటించారు. ఈ ఏడాది నవంబర్ చివరి వారంలో టెట్, 2026 జనవరిలో డీఎస్సీ నోటిఫికేషన్, మార్చిలో డిఎస్సీ నిర్వహించి, టీచర్ పోస్టులను భర్తీకి ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. టెట్, డిఎస్సీలకు అభ్యర్థులంతా సన్నద్ధం కావాలి సూచించారు. కొత్త డీఎస్సీ నిర్వహణ తర్వాత వచ్చే విద్యాసంవత్సరం ప్రారంభం నాటికి కొత్త ఉపాధ్యాయులు విధుల్లో చేరేలా ప్రణాళిక అమలు చేస్తామన్నారు లోకేష్. 2026 జనవరిలో నోటిఫికేషన్, మార్చిలో డిఎస్సీ, స్పెషల్ డిఎస్సీ నిర్వహిస్తామన్నారు. విద్యార్థుల్లో కనీస అభ్యసన సామర్థ్యాలపై లక్ష్యసాధనకు యాక్షన్ ప్లాన్ రూపొందించాలని అన్నారు. బేస్ లైన్ టెస్ట్ నిర్వహణకు చర్యలు తీసుకోవాలని సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా 78మంది ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలను మెరుగైన విద్యాప్రమాణాలపై అధ్యయనానికి సింగపూర్ పర్యటనకు పంపించేందుకు ఏర్పాట్లు చేయాలని అధికారులకు ఆదేశించారు. మెగా డీఎస్సీ పేరుతో ఇప్పటికే ఈ ఏడాది ఒక నోటిఫికేషన్ విడుదల చేసింది. కొత్త రిజర్వేషన్లు అమలులోకి వచ్చిన తర్వాత వాటిని అమలు చేస్తూ నోటిఫికేషన్ జారీ చేసింది. ఏప్రిల్ 20న 16వేలకుపైగా పోస్టులతో తొలి నోటిఫికేషన్ ఇచ్చింది. చంద్రబాబు నాయుడు ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు అధికారంలోకి వచ్చిన తొలి రోజే డీఎస్సీ నియామక నోటిఫికేషన్ విడుదలకు సంబంధించి సంతకం చేశారు. కానీ రిజర్వేషన్ల అంశం ఇతర న్యాయ సమస్యలను పరిష్కరించుకొని ఏప్రిల్‌లో నోటిఫికేషన్ వచ్చింది. ఏప్రిల్‌లో వచ్చిన నోటిఫికేషన్‌కు జూన్‌లో పరీక్షలు పెట్టారు. నెల రోజుల పాటు పరీక్షలు నిర్వహించారు. అక్కడికి నెల రోజుల తర్వాత ఫలితాలు విడుదల చేసి నియామక ప్రక్రియను కూడా పూర్తి చేశారు. అమరావతిలో వేడుకగా కొత్త ఉపాధ్యాయులకు నియామక పత్రాలను కూడా అందజే?శారు. ఆ టైంలోనే ఏటా డీఎస్సీ ఉంటుందని నవంబర్‌లో టెట్ నోటిఫికేషన్ వేస్తున్నామని మంత్రి నారా లోకేష్, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రకటించారు. అన్నట్టుగానే అందుకు తగ్గ కార్యచరణ చేపట్టాలని అధికారులకు మంత్రి నారా లోకేష్ ఆదేశాలు జారీ చేశారు. మొన్న నోటిఫికేషన్‌లో మిగిలిన పోస్టులు, ఇంకా వివిధ పాఠశాలల్లో ఉన్న ఖాళీల గుర్తించాల్సి ఉంది. ఈసారి భారీ స్థాయిలో పోస్టులు ఉండకపోవచ్చని అధికారులు చెబుతున్నారు.


భారీగా పోలీసుల నియామాకాలు

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిరుద్యోగులకు త్వరలోనే గుడ్‌న్యూస్ అందించే అవకాశం ఉంది. ఈ మేరకు రాష్ట్రంలో పోలీసు డిపార్ట్‌మెంట్‌లో ఉన్న ఖాళీలను భర్తీ చేసేందుకు ఉద్యోగ నోటిఫికేషన్ విడుదల చేసే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. రాష్ట్ర వ్యాప్తంగా వివిధ విభాగాల్లో ఉన్న ఖాళీలను భర్తీ చేసేందుకు కసరత్తు చేస్తున్నట్లు సమాచారం. సివిల్, ఆర్మ్‌డ్ రిజర్వు, స్పెషల్ ఆర్మ్‌డ్ రిజర్వు, ఏపీఎస్‌పీ, సీపీఎల్, పీటీఓ, కమ్యూనికేషన్స్‌లో.. ఉన్న ఖాళీలను భర్తీ చేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలుస్తోంది. అయితే పోలీసు విభాగంలో ఖాళీల వివరాలకు సంబంధించిన లేఖను ఇప్పటికే డీజీపీ.. ప్రభుత్వానికి పంపించారు. ఆ వివరాలు పరిశీలించిన తర్వాత ప్రభుత్వం అనుమతి ఇస్తే.. పోలీసు ఉద్యోగాలకు నోటిఫికేషన్ విడుదలయ్యే అవకాశం ఉంది.రాష్ట్ర ప్రభుత్వానికి డీజీపీ కార్యాలయం పంపించిన లేఖలో ఖాళీల వివరాలను ప్రస్తావించింది. ఈ ఏడాది? ఆగస్టు 31వ తేదీ వరకు ఉన్న ఖాళీలని అందులో వెల్లడించారు. దాని ప్రకారం.. ఆంధ్రప్రదేశ్ పోలీసు విభాగంలో.. సివిల్ పోలీస్ ఫోర్స్‌లో 315 ఎస్సైలు, 3580 సివిల్ కానిస్టేబుల్, 96 ఆర్ఎస్ఐ, 2520 ఏపీఎస్పీ కానిస్టేబుళ్ల పోస్టులు ఖాళీగా ఉన్నాయని తెలిపింది. ఈ పోస్టుల నియామకాలకు అనుమతించాలని విజ్ఞప్తి చేసింది. అయితే ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇస్తే.. రాష్ట్రంలో పోలీస్ ఉద్యోగాల రిక్రూట్‌మెంట్‌కు నోటిఫికేషన్ విడుదలయ్యే అవకాశం ఉంది.

ఆంధ్రప్రదేశ్‌లో రోజురోజుకూ నేరాలు పెరుగుతున్నాయని ప్రభుత్వానికి రాసిన లేఖలో డీజీపీ పేర్కొ?న్నారు. నేరగాళ్లు కొత్త పద్ధతుల్లో నేరాలు పాల్పడుతున్నారని చెప్పారు. రాష్ట్రంలో శాంతి భద్రతలను పటిష్టం చేయాలంటే.. పోలీస్ ఫోర్స్ అవసరమని అన్నారు. అందుకోసం ఖాళీలను సాధ్యమైనంత త్వరగా భర్తీ చేసేందుకు నోటిఫికేషన్ ఇచ్చేందుకు అనుమతి ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తాజాగా నిరుద్యోగుల గరిష్ఠ వయోపరిమితి పెంచింది. న్-యూనిఫాం సర్వీస్‌ల్లో పోస్టులకు.. గరిష్ఠ వయోపరిమితిని 34 నుంచి 42 ఏళ్లకు పెంచుతూ ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చింది. దీని ప్రకారం.. ఇప్పుడు 42 ఏళ్ల వరకు కూడా ఈ ఉద్యోగాలకు అప్లై చేసుకోవచ్చు.యూనిఫాం పోస్టులకు రెండేళ్లు వయోపరిమితి పెంచింది. ఈ సడలింపు వచ్చే ఏడాది సెప్టెంబర్ 30 వరకు వర్తించనున్నట్లు తెలిపింది.

ఏపీపీఎస్సీ, ఇతర నియామక సంస్థల ద్వారా జరిగే నియామకాలకు ఇది వర్తిస్తుందని సర్కార్ పేర్కొంది. అయితే ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంతో చాలా మంది నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు మెరుగుపడనున్నాయి. అందులో ముఖ్యంగా, వయసు కారణంగా ఉగ్యోగాలు అనర్హులుగా ఉన్నవారు.. ఈ వయోపరిమితి పెంపుతో మళ్లీ దరఖాస్తు చేసుకో వచ్చు. అలాంటి వారికి ఇది ఒక గొప్ప అవకాశం అని చెప్పాలి.

# నోరు జారుతున్న మంత్రులు



హైదరాబాద్, అక్టోబరు 10, (
తెలంగాణ మంత్రుల మాటలు మంటలు రేపుతున్నాయి. పరుష పదజాలంతోనూ, అనాలోచితంగా చేసే వ్యాఖ్యలు పార్టీకి ఇబ్బందులు సృష్టిస్తున్నాయి. ఈ తరహా వ్యాఖ్యలు మంత్రుల మధ్య విబేధాలు సృష్టిస్తుంటే, ఇక ముఖ్యమంత్రి (సీఎం) చేసిన వ్యాఖ్యలను ఏకంగా సుప్రీంకోర్టే తప్పుబట్టింది. అందుకే నాలుకను 'రెండు అంచుల ఖడ్గం'గా చెబుతారు. అది పక్క పార్టీ వాళ్లనే కాదు, సొంత పార్టీ వాళ్లను కూడా ఖండించేయగల శక్తిగలది. అయితే, తెలంగాణలో ఈ మాటలు రేపుతున్న చిచ్చు ఏంటో ఈ కథనం ద్వారా తెలుసుకుందాం.ఒక కార్యక్రమంలో పాల్గొన్న మంత్రులు పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మధ్య మాటల యుద్ధానికి తెరలేచింది. అయితే, ఆ కార్యక్రమానికి ఆలస్యంగా వచ్చిన తనను పొన్నం ఒక జంతువుతో పోల్చి అమర్యాదగా మాట్లాడారని మంత్రి అడ్లూరి లక్ష్మణ్, పొన్నం తీరుపై మండిపడ్డారు. అయితే, తాను అడ్లూరిని ఏమీ అనలేదని, ఢిల్లీ పర్యటనకు టికెట్ బుక్ చేయని తన సిబ్బందిని ప్రస్తావిస్తూ ఆ పదం వాడానని పొన్నం వివరణ ఇచ్చారు.అయితే, ఇది ఇంతటితో ఆగలేదు. మరో మంత్రి వివేక్ కూడా తన పక్కన కూర్చోవడానికి ఇష్టపడడం లేదని, అందుకు కారణం తాను వచ్చిన సామాజిక వర్గమే అని అడ్లూరి హాట్ కామెంట్ చేయడం జరిగింది. ఈ వివాదం చివరకు పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ వరకు చేరింది. ఇద్దరూ ఈ విషయాన్ని మరిచిపోయి కలిసి పని చేయాలని ఆయన చెప్పినా, ఈ విషయంలో పొన్నం తనకు క్షమాపణ చెప్పాలని మంత్రి అడ్లూరి డిమాండ్ చేశారు. అయితే, మంత్రి అయినా, తన సిబ్బంది అయినా ఒక జంతువుతో పోల్చి తిట్టడం మాత్రం అనైతికమని పొన్నం వ్యాఖ్యలను నెటిజన్లు తప్పుబడుతున్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ చేసిన తొందరపాటు వ్యాఖ్యలు ఇప్పుడు సామాజిక వర్గాల మధ్య వివాదంగా మారాయి. అయితే, దీన్ని హస్తం (కాంగ్రెస్) పెద్దలు ఎలా కట్టడి చేస్తారో వేచి చూడాలి.నాగార్జున సాగర్ పర్యటన కోసం మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట రెడ్డి, మరో ఇద్దరు మంత్రులు హెలికాప్టర్‌లో వెళ్లాల్సి ఉంది. అయితే, ఉదయం 9 గంటలకు వెళ్లాల్సింది, గంట ఆలస్యంగా ఉత్తమ్ కుమార్ రెడ్డి రావడంతో ఆగ్రహించిన కోమటిరెడ్డి, బేగంపేట ఎయిర్ పోర్టు నుంచి వెళ్లిపోయారు. ఇతర మంత్రులు ఫోన్ చేసినా కోమటిరెడ్డి వారి కాల్‌కు ప్రతిస్పందించలేదు. ఇది ఇద్దరి మధ్య బహిరంగ వాగ్వాదానికి దారి తీసింది.ఈ క్రమంలోనే ఉత్తమ్ కుమార్ రెడ్డి, "ప్రభుత్వ వనరులను ఇష్టానుసారం వాడుకోకూడదు. కొందరు అతిగా ప్రవర్తిస్తున్నారు" అంటూ కోమటిరెడ్డిని ఉద్దేశించి పరోక్ష విమర్శలు చేశారు. దీనికి స్పందించిన కోమటిరెడ్డి, "ప్రభుత్వ వనరులను వాడుకునే హక్కు మాకు ఉంది. దీనిపై కొందరు అనవసరంగా రచ్చ చేస్తున్నారు" అని వ్యాఖ్యానించారు. ఇలా నల్గొండ జిల్లాలోనూ, క్యాబినెట్‌లోనూ ఇద్దరు సీనియర్ మంత్రుల మధ్య ఆధిపత్య పోరుకు ఈ ఘటన నిదర్శనమైంది.రాజకీయ విమర్శల్లో భాగంగా కేటీఆర్‌ను ఉద్దేశిస్తూ మంత్రి కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలు తెలంగాణలో తీవ్ర దుమారం లేపాయి. సినీ నటుడు నాగార్జున, నటి సమంతపై కొండా సురేఖ అనుచిత వ్యాఖ్యలు చేయడంతో వారు తీవ్రంగా ప్రతిస్పందించడం జరిగింది. సమంత విడాకులకు కారణం కేటీఆర్ అంటూ చేసిన తీవ్ర వ్యాఖ్యలపై సినీ పరిశ్రమ కూడా తీవ్ర స్థాయిలో తన ప్రతిస్పందన తెలియజేసింది. కొండా సురేఖ వ్యాఖ్యలను తప్పుబడుతూ సోషల్ మీడియాలో పోస్టులు పెట్టారు. అంతే కాకుండా, కేటీఆర్ దీనిపై బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తూ లీగల్ నోటీసులు కూడా పంపడం జరిగింది. ఈ క్రమంలో, తన వ్యాఖ్యలను కొండా సురేఖ బహిరంగంగా ఉపసంహరించుకోవాల్సి వచ్చింది. ఈ వివాదం తొందరపాటు వ్యాఖ్యల ఫలితంగా చెప్పవచ్చు.మంత్రుల మధ్య వివాదాస్పద వ్యాఖ్యలు ఇలా ఉంటే, ఏకంగా సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను సుప్రీంకోర్టు తీవ్రంగా పరిగణించింది. అసెంబ్లీ సమావేశాల్లో మాట్లాడిన సీఎం రేవంత్ రెడ్డి, ప్రతిపక్ష ఎమ్మెల్యేలు తమ పార్టీలో చేరినా ఉప ఎన్నికలు వచ్చేది లేదని అన్నారు. అయితే, కాంగ్రెస్ లో చేరిన బీఆర్ఎస్ ఫిరాయింపు ఎమ్మెల్యేల కేసు విచారణ చేస్తోన్న సుప్రీంకోర్టు ఈ వ్యాఖ్యలను తీవ్రంగా తప్పుబట్టింది.ఈ వ్యాఖ్యలు రాజ్యాంగంలోని 10వ షెడ్యూల్ పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టం)ను అపహాస్యం చేస్తున్నాయని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది. రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉన్న వ్యక్తి అలా ఎలా మాట్లాడతారని ప్రశ్నించింది. రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా సీఎం వ్యాఖ్యలు చేయకూడదని హితవు పలికింది. సుప్రీంకోర్టు స్పందనతో సీఎం రేవంత్ రెడ్డి తిరిగి అసెంబ్లీలో తన వ్యాఖ్యలపై విచారం వ్యక్తం చేయడం జరిగింది. రాజ్యాంగ పదవుల్లో ఉన్న వ్యక్తులు మాట్లాడేటప్పుడు జాగ్రత్తగా, రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీసేలా మాట్లాడకూడదన్న అంశం ఈ వివాదాస్పద వ్యాఖ్యల ద్వారా అర్థం అవుతోంది.విమర్శలు, సూచనలు, అభిప్రాయాలు ఏవైనా తొందరపాటుతనంతో చేస్తే అది పార్టీకి, ప్రభుత్వానికి ఇబ్బందులు కలిగిస్తాయనడానికిపై ఉదంతాలు ఉదాహరణలుగా చెప్పవచ్చు. ఇది పాలనపైనా, పార్టీ ఎదుగుదలపైనా ప్రభావం చూపుతోంది. అంతే కాకుండా, కొందరు రాజకీయ నేతల రాజకీయ జీవితాలు సమాప్తమైన ఘటనలు సమకాలీన రాజకీయాల్లోనూ ఉన్నాయి. అందుకే, ఆచి తూచి మాట్లాడిన నేతలకే గౌరవం దక్కుతుంది

## ప్రాణాలు కాపాడిన సెహభాస్ పోలీస్ అమర...!!

### బావిలో దూకి ఆత్మహత్యకు యత్నించిన యువకుడికి పునర్జన్మను ఇచ్చిన పోలీస్

మదనపల్లె అక్టోబరు 10,
అన్నమయ్య జిల్లాలోని మదనపల్లెకు వచ్చి బావిలో దూకి ఆత్మహత్యకు యత్నించిన బెంగళూరు యువకున్ని పోలీస్ కానిస్టేబుల్ అమర చాకచక్యంగా కాపాడి ప్రాణాలు నిలబెట్టి పునర్జన్మను ఇచ్చాడు. ఆ వివరాలు.. బెంగళూరుకు చెందిన చెంగాచారి(26), భార్య శశి, కుమారిడి తో కలసి గురువారం మదనపల్లి లోని ఓ ప్రముఖ ఆలయానికి వచ్చారు. తిరిగి ఇంటికి వెళ్లే క్రమంలో భార్యా భర్తలు గొడవ పడ్డారు. భార్య శశి తిట్టిందని మనస్థాపంతో చేతి నరాలు కోసుకొని స్థానిక మడికయిల శివాలయానికి సమీపంలో ఉన్న కోడుగుడ్డు బావిలో దూకి ఆత్మహత్యకు యత్నించాడు. అయితే బావిలో ఉన్న చెట్ల కొమ్మల ను పట్టుకుని రాత్రంతా కేకలు వేస్తూ.. కాపాడమని అరిచాడు. ఉదయం అటుగా వెళుతున్న పాదచారులు గుర్తించారు. అదే సమయంలో తన పిల్లలను స్కూలుకు బైకులో తోడుకుని వెళుతున్న మదనపల్లి రూరల్ సర్కిల్ సీఐ సత్యనారాయణ డ్రైవర్ అమర గుర్తించి వెంటనే రోపు సాయంతో చెంగా చారిని వెలికి తీసి కాపాడి స్థానికుల దగ్గర ప్రశంసలు అందుకున్నాడు.
=================================

## బూర్గంపాడు వద్ద ఆర్టీసీ బస్సుల ఢీ




భద్రాద్రి కొత్తగూడెం అక్టోబరు 10,
బూర్గంపాడు మండలం, సారపాక గ్రామంలో మూలమలుపు వద్ద రెండు ఆర్టీసీ బస్సులు ఎదురెదురుగా వేగంగా వచ్చి ఢీకొన్నాయి. ఒక బస్సు భద్రాచలం నుండి ఖమ్మంకు వెళ్తుండగా, మరొకటి ఖమ్మం నుండి భద్రాచలం వైపు వస్తోంది. రెండు బస్సులు ఒకేసారి మలుపు వద్దకు రావడంతో ప్రమాదం జరిగింది. ఘటనలో బస్సులో ప్రయాణికులకు స్వల్ప గాయాలు అయ్యాయి. వారిని భద్రాచలం ప్రభుత్వ హాస్పటల్ కి తరలించారు.
================================

## అటవీ శాఖలో దోపిడీ

ఖమ్మం, అక్టోబరు 10, అక్టోబరు 10,
ఖమ్మం జిల్లా అటవీ శాఖలో దోపిడీ జరిగింది. అయితే ఇదంతా ఇంటి దొంగలు పనే అని తేల్చారు ఉన్నతాధికారులు. కలప అక్రమ రవాణాలో ఎవరెవరి ప్రమేయం ఉందనే దానిపై జిల్లా ఫారెస్ట్ ఆఫీసర్ ?సిద్ధార్థ్ విక్రమ్ ?సింగ్ నేతృత్వంలో టాస్క్? ఫోర్స్ ?రేంజ్?ఆఫీసర్లు దర్యాప్తు చేపట్టారు. చింతకాని మండలం నుంచి సర్కారు తుమ్మ కలప తరలించేందుకు ముందుగా నో ఆబ్జెక్షన్ సర్టిఫికెట్ తీసుకుని, అనంతరం సూర్యాపేట, మహబూబాబాద్ ?జిల్లాలోని ప్రైవేట్ భూముల్లో నరికిన సంద్ర కలపను ఇతర రాష్ట్రాలకు తరలిస్తున్నట్టు బహిర్గతమైంది. అయితే ఎలాంటి ఫీల్డ్ వెరిఫికేషన్? లేకుండా, వాల్టా ఫీజు వసూలు చేయకుండా, నేషనల్ ట్రాన్సిట్ పాస్ ?సిస్టమ్ద్వారా ఆన్?లైన్ లో ఎన్?వోసీలను జారీ చేసినట్టు ఉన్నతాధికారులు గుర్తించారు. ఇప్పటికే ప్రాథమిక దర్యాప్తులో భాగంగా చింతకాని ఫారెస్ట్ బీట్? ఆఫీసర్‌ను సస్పెండ్? చేశారు. సంద్ర చెట్టు దుంగల అక్రమ రవాణాపై ఎంక్వైరీ చేస్తున్నామని ఖమ్మం ఆఈూ సిద్దార్థ్ విక్రమ్ సింగ్ తెలిపారు.పూర్తిస్థాయిలో ఆధారాలు సేకరించిన తర్వాత బాధ్యులపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని ఆఈూ తెలిపారు. చట్టవిరుద్ధ పనుల్లో పాల్గొన్న అధికారులు, వ్యక్తులపైనా క్రిమినల్ చర్యలు ఉంటాయన్నారు. గుట్కా వంటి పాన్?మసాలాల తయారీలో, పాన్?లో ఉపయోగించే కత్తా తయారీలో సంద్ర కలపను వినియోగిస్తారని అధికారుల ఎంక్వైరీలో తేలింది. మధ్యప్రదేశ్?, మహారాష్ట్ర, గుజరాత్, హర్యానాలో ఇలాంటి పరిశ్రమలు ఉండగా.. అక్కడ కలపకు విపరీతమైన డిమాండ్? ఉంది. దీంతో తెలంగాణ జిల్లాల్లోని విలువైన సంద్ర కలపను తరలించేందుకు ఫేక్?ఎన్వోసీ రూట్ ను స్మగ్లర్లు ఎంచుకున్నట్టు అధికారులు గుర్తించారు.

## ప్రత్యామ్నాయాలపై సర్కార్ దృష్టి కిం కర్తవ్యం

హైదరాబాద్, అక్టోబరు 10,
స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ తెలంగాణ సర్కార్ జారీ చేసిన జీవో నెంబర్ 9 అమలుపై హైకోర్టు మధ్యంతర స్టే విధించడం తెలిసిందే. దీంతో, స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియ నిలిచిపోయింది. ఈ మేరకు రాష్ట్ర ఎన్నికల సంఘం కూడా ఒక ప్రకటన విడుదల చేసింది. కోర్టు ఆదేశాలను అమలు చేస్తామని ఆ ప్రకటనలో పేర్కొంది. జీవో నెంబర్ 9పై హైకోర్టు మధ్యంతర స్టే విధించడంతో, ఇప్పుడు తెలంగాణ ప్రభుత్వం ముందు మూడు ప్రధాన ఆప్షన్స్ ఉన్నాయికామారెడ్డి డిక్లరేషన్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని హామీ ఇచ్చింది. ఈ హామీ మేరకు అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్, బీసీలకు రిజర్వేషన్ కల్పిస్తూ జీవో ఎం.ఎస్. నెంబర్ 9ని జారీ చేసింది. అయితే, ఈ జీవో అమలుపై హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వడంతో, ఇప్పుడు ఆ పార్టీ ముందున్న చట్టపరమైన, రాజకీయపరమైన 'బిగ్ త్రీ' ఆప్షన్స్ ఇవే:

ఆప్షన్ 1: సుప్రీంకోర్టుకు వెళ్లి స్టే ఎత్తివేయించడం

హైకోర్టు జీవో నెంబర్ 9పై విధించిన స్టేను సుప్రీంకోర్టులో సవాల్ చేయడం ప్రభుత్వానికి ఉన్న తొలి ఆప్షన్. దీనిపై స్పెషల్ లీవ్ పిటిషన్ దాఖలు చేసి, విచారణకు వచ్చేలా చూడటం. గతంలో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు మేరకు ట్రిపుల్ టెస్ట్ ప్రక్రియను రిజర్వేషన్లు పెంపు సందర్భంగా పాటించినట్లు చట్టపరంగా నిరూపించాల్సి ఉంటుంది. ఇందుకుగాను, బీసీ రిజర్వేషన్లు పెంచడానికి ప్రభుత్వం నిర్వహించిన సమగ్ర కుల గణన సర్వే, బీసీ కమిషన్ ఏర్పాటు, ఆ కమిషన్ చేసిన అధ్యయనం, సిఫారసులను సుప్రీంకోర్టు ముందు ఉంచడం ద్వారా, తమకు అనుకూలంగా అంటే జీవో నెంబర్ 9పై స్టేను ఎత్తివేసేలా చేయడం మొదటి ఆప్షన్‌గా చెప్పవచ్చు.

ఆప్షన్ 2: పాత రిజర్వేషన్లతో ఎన్నికలు నిర్వహించడం

హైకోర్టు ఆదేశాల మేరకు స్థానిక సంస్థల ఎన్నికలు త్వరగా నిర్వహించాలనుకుంటే, పాత రిజర్వేషన్లనే అమలు చేస్తూ ఎన్నికల ప్రక్రియలో ముందుకు సాగడం రెండో ఆప్షన్. లేదా ప్రభుత్వం దీనిపై సుప్రీంలో పిటిషన్ వేయకపోయినా, ఒకవేళ పిటిషన్ వేసినప్పటికీ జీవో నెంబర్ 9పై స్టే ఎత్తివేయకపోతే ఉన్న మరో ఆప్షన్... 42 శాతం రిజర్వేషన్లు బదులు, పాత రిజర్వేషన్లతోనే ఎన్నికలు నిర్వహించడం. అప్పుడు ఈ రిజర్వేషన్లు సుప్రీంకోర్టు తీర్పు మేరకు అంటే 50 శాతం లోపు ఉండటం వల్ల లోకల్ బాడీ ఎన్నికల నిర్వహణకు ఎలాంటి ఇబ్బందులు ఉండవు. దీనివల్ల హైకోర్టు తీర్పుకు కట్టుబడి ఉండటమే కాకుండా, కేంద్రం నుంచి స్థానిక సంస్థలకు నిధులు అందే అవకాశం ఉంది. అయితే, ఈ ఆప్షన్ ప్రకరం కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తే, ప్రతిపక్షాలు, బీసీ సంఘాల నుంచి తీవ్ర విమర్శలు ఎదుర్కొనే అవకాశం ఉంది.


ఆప్షన్ 3: గవర్నర్ ఆమోదం, చట్ట సవరణపై దృష్టి పెట్టడం

గవర్నర్ ఆమోదం లేకుండానే బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలుకు జీవో నెంబర్ 9ను జారీ చేయడంపై హైకోర్టులో వాదోపవాదాలు జరిగాయి. ఈ జీవోకు చట్టబద్ధ సవరణ చేయడం మరో ఆప్షన్ గా చెప్పవచ్చు. అంటే, బీసీ రిజర్వేషన్ల పెంపునకు అసెంబ్లీలో ఆమోదించిన బిల్లును గవర్నర్ ద్వారా ఆమోదింపజేయడం, హైకోర్టు లేవనెత్తిన సాంకేతిక అంశాల్లో ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవడం ఈ ఆప్షన్‌లో భాగంగా చెప్పవచ్చు. జీవో ద్వారా కాకుండా శాసనసభ చేసిన చట్టం ద్వారా రిజర్వేషన్లు కల్పిస్తే చట్టపరమైన రక్షణ ఉంటుందని న్యాయ నిపుణులు చెబుతున్నారు. కొంత సమయం పట్టినా, ఈ ప్రక్రియ ద్వారా అనుకున్న రీతిలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయడానికి ప్రయత్నించడం సరైన ప్రక్రియ. అయితే, చట్టసభలో ఆమోదించిన బిల్లుకు గవర్నర్ ఆమోదం తెలపడం అన్నది తెలంగాణ సర్కార్ చేతుల్లో లేని పని. ఈ ఆప్షన్ ఎంతవరకు సక్సెస్ అవుతుందనడం మాత్రం సందేహాస్పదమే.అయితే, ఈ మూడు ఆప్షన్స్ కూడా సులువుగా ఎంచుకుని అమలు చేసే పరిస్థితి అయితే లేదు. కాకపోతే, సుప్రీంకోర్టు తలుపు తట్టే అవకాశాలు మాత్రం మెండుగా ఉన్నట్లు ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. బీసీ రిజర్వేషన్ల పెంపు అన్నది కాంగ్రెస్ సర్కార్‌కు కేవలం చట్టపరమైన సవాల్ మాత్రమే కాదు. కామారెడ్డి డిక్లరేషన్ను అమలు చేయడం, బీసీల పట్ల తమ చిత్తశుద్ధి ప్రదర్శనకు కీలకం. బీసీ వర్గాల మద్దతు నిలుపుకోవడం ప్రధానం. అయితే, ప్రభుత్వం ఏ ఆప్షన్ ఎన్నుకుంటుంది, 42 శాతం బీసీ రిజర్వేషన్లతో ఎన్నికలు ఎలా నిర్వహిస్తుందన్నది మాత్రం తెలియాలంటే వేచి చూడాల్సిందే.

## కాంతారా వసూళ్ల వాన

హైదరాబాద్, అక్టోబరు 10,
భారీ అంచనాల నడుమ రీసెంట్ గా విడుదలైన 'కాంతారా 2? చిత్రం డీసెంట్ స్థాయి వసూళ్లను నమోదు చేసుకుంటూ ముందుకు దూసుకెళ్తుంది. వారం రోజులు పూర్తి చేసుకున్న ఈ చిత్రం బాక్స్ ఆఫీస్ ట్రెండ్ ని ఒకసారి పరిశీలిస్తే, ఇండియన్ మార్కెట్ లో పర్వాలేదు అనే రేంజ్ ట్రెండ్ ని కనబరిచినప్పటికీ, ఓవర్సీస్ లో మాత్రం డిజాస్టర్ పెర్ఫార్మెన్స్ ని నమోదు చేసుకుంటుంది. కానీ ఈ ఏడాది బాక్స్ ఆఫీస్ వద్ద కలెక్షన్ల వర్షం కురిపించి భారీ బ్లాక్ బస్టర్స్ గా నమోదు చేసుకున్న కూలీ, ఓజీ చిత్రాల ఫుల్ రన్ గ్రాస్ వసూళ్లను మొదటి వారం లోనే అధిగమించింది ఈ చిత్రం. సీక్వెల్ క్రేజ్ తో వచ్చిన ఈ సినిమాకు ఆ మాత్రం గ్రాస్ వసూళ్లు రావడం లో వింతేమీ లేదు కానీ, బ్రేక్ ఈవెన్ కి ఇప్పటి వరకు వచ్చిన వసూళ్లు అసలు సరిపోవని ఇండస్ట్రీ వర్గాల్లో వినిపిస్తున్న టాక్.విడుదలకు ముందు ఓవరాల్ గా ఈ చిత్రానికి 342 కోట్ల రూపాయిల ప్రీ రిలీజ్ థియేట్రికల్ బిజినెస్ జరిగింది. ఇప్పటి వరకు 220 కోట్ల రూపాయిల షేర్ వసూళ్లు వచ్చాయి. బ్రేక్ ఈవెన్ మార్కుని అందుకోవాలంటే మరో 121 కోట్ల రూపాయిల షేర్ వసూళ్లను రాబట్టాల్సి ఉంటుంది. ఒక సినిమాకు రెండవ వారం నుండి ఈ రేంజ్ షేర్ వసూళ్లు రావాలంటే రెండవ వారం నుండి వేరే లెవెల్ షేర్ హోల్డ్ ని కనబర్చాల్సిన అవసరం ఉంటుంది. కానీ ట్రెండ్ ని చూస్తుంటే కాంతారా 2 కి అంత రేంజ్ లేదని అనిపిస్తుంది. ఎంత రాబట్టిన ఈ వీకెండ్ లోనే రాబట్టాలి. ఆ తర్వాత దీపావళి కి బోలెడన్ని సినిమాలు విడుదల అవుతున్నాయి. బ్రేక్ ఈవెన్ అవ్వడం చాలా కష్టం. మన తెలుగు రాష్ట్రాల్లో కూడా ఈ చిత్రం 41 కోట్ల రూపాయిల షేర్ వసూళ్లను బ్రేక్ ఈవెన్ కోసం రాబట్టాల్సి ఉంటుంది. సోమవారం నుండి రోజుకి కోటి రూపాయిల లెక్కన షేర్ వసూళ్లను హోల్డ్ చేస్తే కానీ బ్రేక్ ఈవెన్ అసాధ్యం అని అంటున్నారు ట్రేడ్ పండితులు.ఒక్క కర్ణాటక రాష్ట్రంలో మాత్రం ఈ చిత్రం స్టడీ కలెక్షన్స్ ని నమోదు చేసుకుంటుంది. హిందీ వెర్షన్ వసూళ్లు రీసెంట్ గానే 115 కోట్ల రూపాయిల గ్రాస్ వసూళ్లను నమోదు చేసుకుంది. ఇక ఓవర్సీస్ లో అయితే 68 కోట్ల రూపాయిల గ్రాస్ వద్దనే ఆగిపోయింది ఈ చిత్రం.

## త్రిశంకు స్వర్గంలో గ్రూప్ వన్ అభ్యర్థులు



హైదరాబాద్, అక్టోబరు 10,
గ్రూప్-1కు ఎంపికకాని అభ్యర్థులు, ఇప్పటికే అపాయింట్‌మెంట్ ఆర్డర్లు అందుకున్న గ్రూప్-1 ఉద్యో గులు త్రిశంకు స్వర్గంలో ఉన్న పరిస్థితి నెలకొన్నది. తమకు ఉద్యోగం వస్తుందని కొందరు భావిస్తుంటే.. తమ ఉద్యోగాలు ఉంటయా? లేక ఊడుతాయా? అని అపాయింట్‌మెంట్ ఆర్డర్లు అందుకున్న మరికొందరు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు.గ్రూప్-1 నియామకాలను నిలిపివేయా లని కొందరు గ్రూప్-1 అభ్యర్థులు ఇటీవల వేసిన పిటిషన్‌ను సుప్రీం కోర్టు మంగళవారం డిస్పోజ్ చేయడంతో హమ్మయ్య అని ప్రస్తుతానికి ఊపిరి పీల్చుకున్నా, హైకోర్టు డివిజన్ బెంచ్ ఇచ్చే తుది తీర్పుకు లోబడే వారి నియామకాలు ఉంటాయని సుప్రీం కోర్టు స్పష్టం చేయడం గమనార్హం.అంటే అపాయింట్‌మెంట్‌లు తీసుకున్నా ఉద్యోగాలు ఉండొచ్చు.. లేకుంటే ఊడొచ్చునని అభ్యర్థులు చెబుతున్నారు. ఉద్యోగాలు రానివారు, ఉద్యోగాలు వచ్చినవారు.. ఇలా రెండు వర్గాలుగా చీలిపోయిన గ్రూప్-1 అభ్యర్థులు ఎవరికి వారు తమకే న్యాయం జరుగుతుందని భావిస్తున్నారు. కానీ, న్యాయస్థానాలు వెలువరించే తీర్పును బట్టే ఎవరికి ఉద్యోగాలొస్తాయి? ఎవరికి పోతాయి? అనేది స్పష్టమవుతుందని అంతా భావిస్తున్నారు.దాదాపు 14 ఏళ్ల తర్వాత గ్రూప్ నియామకాలు జరుగుతున్నాయి. అయితే తొలి నుంచి ఈ నియామకాల ప్రక్రియ వివాదాల చుట్టే తిరుగుతోంది. దీంతో ఎన్నో ఆశలు పెట్టుకున్న అభ్య ర్థులు తీవ్రంగా నష్టపోవాల్సి వస్తున్నది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత తొలిసారిగా 2022 ఏప్రిల్ 26న 503 గ్రూప్-1 పోస్టులకు నోటిఫికేషన్ జారీ చేశారు. 2022 అక్టోబర్ 16న ప్రిలిమి నరీ పరీక్షలు నిర్వహించగా, 2023 ఆగస్టులో మెయిన్ పరీక్షలు నిర్వహిస్తామని టీజీపీఎస్సీ ప్రకటించింది.
ఈలోగా గ్రూప్1తోపాటు పలు పోటీ పరీక్షల ప్రశ్నపత్రాల లీకేజీ వ్యవహారం వెలుగులోకి రావడంతో గ్రూప్1 పరీక్షను టీజీపీఎస్సీ రద్దు చేసింది. 2023 జూన్ 11న మరోసారి ప్రిలిమినరీ పరీక్షను నిర్వహించారు. ఈ పరీక్షను పార దర్శకంగా నిర్వహించలేదని, లోపాలు జరిగాయ ని పలువురు అభ్యర్థులు హైకోర్టును ఆశ్రయించడంతో అప్పుడు కూడా ఆ పరీక్షను రద్దు చేస్తూ తీర్పు వెలువడింది.ఆతర్వాత రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం ఏర్పాటుకావడం, టీజీపీఎస్సీ ప్రక్షాళన చేయడంతో పాటు 503 పోస్టులకు గానూ మరో 60 పోస్టులను కలిపి మొత్తం 563 పోస్టులతో కాంగ్రెస్ ప్రభుత్వం 2024 ఫిబ్రవరిలో గ్రూప్-1 నోటిఫికేషన్‌ను వేసింది. 2024 జూన్ 9న ప్రిలిమినరీ పరీక్ష, అక్టోబర్ 21 నుంచి 27 వరకు మెయిన్స్ పరీక్షలు నిర్వహించారు. ఈ ఏడాది మార్చి 10న అభ్యర్థుల ప్రొవిజనల్ మార్కుల జాబితాను టీజీపీఎస్సీ విడుదల చేయగా, మార్చి 30న జనరల్ ర్యాంకింగ్ జాబితాను విడుదల చేసింది.అదేవిధంగా ఏప్రిల్ 10న 563 ఉద్యోగాలకు ఎంపికైన గ్రూప్-1 అభ్యర్థుల తుది జాబితా ను విడుదల చేసి ధ్రువపత్రాల పరిశీలనను కూడా చేపట్టింది. అయితే మెయిన్ పరీక్షల్లో అవకతవకులు జరిగాయని పలువురు అభ్యర్థులు హైకోర్టును ఆశ్రయించడంతో గ్రూప్ మెయిన్ పరీక్షల మార్కులు, ర్యాంకింగ్ జాబితాను రద్దు చేస్తూ హైకోర్టు సింగిల్ బెంచ్ ఈ ఏడాది సెప్టెంబర్ 9న తీర్పు ఇచ్చింది.అంతేకాకుండా జవాబు పత్రాలను మరోసారి మూల్యాంకనం చేయాలని లేదా తిరిగి మెయిన్స్ పరీక్షను ఎనిమిది నెలల్లోగా నిర్వహించాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. అయి తే దీనిపై గ్రూప్-1 ఉద్యోగాలకు ఎంపికైన కొం దరు అభ్యర్థులు, టీజీపీఎస్సీ.. హైకోర్టు డివిజన్ బెంచ్‌కు అప్పీల్‌కు వెళ్లడంతో సింగిల్ బెంచ్ తీర్పుపై స్టే విధిస్తూ సెప్టెంబర్ 24న మధ్యంతర ఉత్తర్వులు జారీచేసింది.ప్రభుత్వం నియామకాలు చేపడితే అవి రిట్ అప్పీళ్ల తుది తీర్పుకు లోబడి ఉంటాయని కూడా చెప్పడం గమనార్హం. దీంతో ఉద్యోగాలకు ఎంపిక కాని కొందరు అభ్యర్థులు డివిజన్ బెంచ్ ఉత్తర్వులను సవాల్ చేస్తూ సుప్రీం కోర్టును ఆశ్రయించడంతో ఆ పిటిషన్‌ను కోర్టు మంగళవారం డిస్పోజ్ చేసింది.

మళ్లీ సుప్రీంకు వెళ్లే ఆలోచన..!

టీజీపీఎస్సీ గ్రూప్-1 ఉద్యోగాలకు ఎంపికైన వారి జాబితాను విడుదల చేయడంతో సెప్టెంబర్ 27న వారికి నియామకపత్రాలను రాష్ట్ర ప్రభు త్వం అందజేసింది. 562 మందికి సీఎం రేవంత్ రెడ్డి తన చేతుల మీదుగా నియామక పత్రాలను అందజేశారు. నియామకపత్రాలు పొందిన వారి లో కొందరు డిప్యూటీ కలెక్టర్లు, ఎక్సైజ్ డీఎస్పీలు, ఇతర పోస్టులకు చెందినవారూ ఉన్నారు. చాలా మంది ఇప్పటికే తమ తమ ఉద్యోగాల్లో చేరారు కూడా.అయితే కోర్టు తుది తీర్పుకు లోబడే మా ఉద్యోగాలుంటాయని అపాయింట్‌మెంట్ ఆర్డర్లు అందుకున్న అభ్యర్థుల నుంచి అధికారులు డిక్లరేషన్ తీసుకున్నట్లు తెలిసింది. ఒకవేళ వీరికి అనుకూలంగా డివిజన్ బెంచ్ తీర్పు వస్తే వీరి ఉద్యోగాలకు భద్రత ఉంటుంది. లేకుంటే వీరు సుప్రీం కోర్టును ఆశ్రయించే అవకాశం ఉంటుందని పలువురు అభ్యర్థులు చెబుతున్నారు. గ్రూప్-1 ఉద్యోగాలకు ఎంపికకాని అభ్యర్థులకు అనుకూలంగా తీర్పు రాకపోతే వారు సైతం సుప్రీం కోర్టును మళ్లీ ఆశ్రయించేందుకు సమాయత్తం అవుతున్నట్లు ఓ అభ్యర్థి తెలిపారు. చివరికి ఈ అంశం సుప్రీంకు చేరనుందని ఆయన పేర్కొన్నారు. ఎవరికి న్యాయం జరగకున్నా ఇది ఇలాగే సాగుతోందని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. ఏదిఏమైనా ఈనెల 15న హైకోర్టు తీర్పుతో ఈ ఉత్కంఠకు తెరపడనుంది.

# కొలువుల జాతర

హైదరాబాద్, అక్టోబరు 10,
తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ఉద్యోగాల భర్తీకి ప్రాధాన్యం ఇస్తోంది. గడిచిన ఏడాదిన్నర పాలనలో 60 వేల ఉద్యోగాలు భర్తీ చేసింది. జాబ్ క్యాలెండర్ కూడా విడుదల చేసింది. అయితే దాని ప్రకారం నోటిఫికేషన్లు రావడం లేదు. ఈ తరుణంలో రేవంత్‌రెడ్డి ప్రభుత్వం నిరుద్యోగులకు శుభవార్త చెప్పింది. సర్కార్ రెండు ఏళ్ల పాలన పూర్తి కాబోతున్న వేళ, ఉద్యోగ నియామక ప్రక్రియను వేగవంతం చేయడానికి తెలంగాణప్రభుత్వం సిద్ధమవుతోంది. వచ్చే రెండు నెలల్లో సుమారు 25 వేల ఖాళీల భర్తీకి నోటిఫికేషన్లు విడుదల చేయనున్నట్లు సమాచారం.

పోలీస్ విభాగానికే ప్రధాన ప్రాధాన్యత

? డీజీపీ శివధర్ రెడ్డి ప్రకారం, పోలీస్ శాఖలో దాదాపు 17,000 పోస్టులు ఖాళీగా ఉన్నాయి.
- సబ్‌ఇన్‌స్పెక్టర్, కానిస్టేబుల్, టెక్నికల్ సిబ్బంది, కమ్యూనికేషన్ విభాగం తదితర విభాగాలకు ఈ అవకాశాలు వచ్చే అవకాశం ఉంది.
-? అంతేకాదు, ఆధునిక పోలీసింగ్ సదుపాయాలకు అనుగుణంగా సాంకేతిక నైపుణ్యం కలిగిన అభ్యర్థులకు ప్రాధాన్యం ఇవ్వబోతున్నారు.

విద్యా రంగంలో కొత్త అవకాశాలు

- టీచర్ రిక్రూట్‌మెంట్ (డీఎస్సీ)తో పాటు డైట్, డిప్యూటీ డీఈవో, బీఈడీ కాలేజీ లెక్చరర్లు, ఎస్‌ఈఆర్టీ పోస్టుల కూడా ఈ జాబితాలో ఉన్నాయి.
- రాష్ట్రంలోని విద్యా వ్యవస్థలో ఖాళీలు తగ్గించడంతోపాటు, నాణ్యతను మెరుగుపర్చే దిశగా ఈ నియామకాలు కీలకంగా మారే అవకాశం ఉంది.

గ్రూప్ సేవల నోటిఫికేషన్లు సన్నాహాల్లో

- తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ గ్రూప్?1, గ్రూప్?2, గ్రూప్?3, గ్రూప్?4 నోటిఫికేషన్లకు కూడా తుది దశలో సన్నాహాలు పూర్తిచేస్తోంది.
- కొత్త సిలబస్, డిజిటల్ పరీక్షా పద్ధతి, పారదర్శక నియామక విధానంపై ఈసారి ప్రత్యేక దృష్టి పెట్టబోతోంది.

అభ్యర్థులకు ఇది చక్కని అవకాశం

- ఉద్యోగ నియామకాలు రాజకీయ హామీల సాకార రూపంగా మాత్రమే కాకుండా, నిరుద్యోగ యువతకు పెద్ద ఉపశమనం అవుతాయి.
- గత రెండేళ్లుగా నిలిచిపోయిన తాత్కాలిక నియామకాలు తిరిగి చోదక శక్తిగా మారవచ్చు.
- ముఖ్యంగా గ్రాడ్యుయేట్, పీజీ, బీ.ఎడ్ అభ్యర్థులకు విస్తృత అవకాశాలు లభించే అవకాశం ఉంది.

===============

# ఆగమాగమైన ధాన్యం

నల్గొండ, అక్టోబరు 10
ఆరుగాలం కష్టపడి పండించిన పంట అకాల వర్షానికి ఆగం ఆగం అయింది. వేల రూపాయలు పెట్టుబడి పెట్టి పండించిన పంట చేతికి అందకుండా అయింది. ఒకపక్క రైస్ మిల్లర్లు కుమ్మక్కైనారు. ప్రభుత్వం ఐకెపి సెంటర్లను ఇంకా ప్రారంభించక పోవడంతో రైతులు తీవ్రంగా ఇబ్బందుల గురవుతున్నారు. పండించిన పంటను ఐకేపీ తీసుకువచ్చిఆరబెట్టడామంటే తీసుకు వస్తే అకాల వర్షం ఆగం ఆగం చేసే. ఐకెపి సెంటర్లో సరైన వసతులు లేక స్థలం సదును లేకపోవడంతో అకాల వర్షానికి పూర్తిగా దాన్యమంతా కొట్టుకపోయి రైతులు లబోదిబో అంటున్నారు. కొంతమంది రైతులు వరి కోతలు మొదలు పెట్టకపోవడంతో అకాల వర్షానికి వరిసేనంత ఒరిగి వడ్లన్నీ రాలి తీవ్రంగా నష్టపోయారు. రైతులకు కష్టాలు కన్నీళ్లు తప్ప మిగిలేది ఏమీ లేదని వాపోతున్నారు. మా బాధలు ప్రభుత్వానికి పట్టవా అన్ని ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వాలు స్పందించి మా ఐకేపీ సెంటర్లు త్వరగా ప్రారంభించి రైతులు పండించిన పంటకు సరైన మద్దతు ధర కల్పించి కొనుగోలు చేయాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. నల్గొండ జిల్లా వ్యాప్తంగా నిన్న రాత్రి నుండి ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షాలు నేపథ్యంలో పిఎసిఎస్సి, ఐకెపి సెంటర్లో పోసిన ధాన్యం కొట్టుకపోవడంతో రైతన్నల ఆవేదన ఆరమ్మ గోశంగా మారింది. కట్టంగూర్ మండల పరిధిలో ఐటిపాముల గ్రామం వరి ధాన్యం అధికంగా దిగుబడి చేస్తున్న నేటికీ ఇక్కడ వ్యవసాయ మార్కెట్ లేకపోవడంతో వర్షాకాలం వచ్చిందంటే తీవ్రంగా నష్టపోతున్నామని రైతులు మహేష్, సైదిరెడ్డి, సైదులు, సతీష్, సురేందర్ ఆరోపిస్తున్నారు. నాలుగు ఎకరాల అప్పు చేసి మరి కౌలుకు చేస్తే 8 టక్కుల వరి ధాన్యం వస్తే అందులో ఒక ఎకరం ఒడ్లు మాత్రమే మిగిలినవి కొట్టుకుపోయిన వడ్లకు ఆర్థిక సాయం అందజేయాలని అన్నారు. ఇప్పటికైనా ఈ ప్రభుత్వం శాశ్వత మార్కెట్ యార్డ్ ఏర్పాటు చేయాలని ధాన్యం తేమశాతం 17 వచ్చిన గాని ఎటువంటి కటింగ్ లేకుండా తక్షణమే కొనుగోలు చేయాలని రైతుల డిమాండ్ చేస్తున్నారు.

==================

# ఫైనాన్షియల్ చీటర్ కు అధికార పార్టీ నేత సహకారం

నల్గొండ అక్టోబరు 10 నల్లగొండ జిల్లా, పెద్ద అడిసర్లపల్లి మండలం, పలుగుతండాకు చెందిన ఫైనాన్షియల్ చీటర్ బాలాజీ నాయక్ కు.. అధికార పార్టీకి చెందిన ఓ ప్రజాప్రతినిధి సహకరించారని చర్చ జిల్లాలో పెద్దఎత్తున జరుగుతుంది. బాలాజీనాయక్, అమాయక గిరిజనులలో అధిక వడ్డీ ఆశను ఆసరాగా . ఏజెంట్ వ్యవస్థ ద్వారా చేసుకొని దాదాపు 500 కోట్ల రూపాయలు పోగేసుకున్నట్లు ఆరోపణ వినిపిస్తున్నాయి. ఇటీవల జరుగుతున్న పరిణామాలు నేపథ్యంలో తెలంగాణ ప్రొటెక్షన్ ఆఫ్ డిపాజిటర్స్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ కింద కేసు నమోదు చేసి.. ఆస్తులు జప్తు చేసేందుకు అధికారులు సమాయత్తమవుతున్నట్టు తెలుస్తుంది. నికి కావలసిన ఆదాయ వివరాలు ఇవ్వాలని.. రాష్ట్ర అధికారులు.. జిల్లా రెవిన్యూ శాఖను కోరారట. బాలాజీ నాయక్ ఊరు విడిచి హైదరాబాదులోనే మకాం పెట్టాడు. ఇటీవల జరుగుతున్న పరిణామాలతో.. అతడు తెలంగాణ దాటి వెళ్లాడనే ప్రచారము సాగుతుంది. ఇక.. పీఏ పల్లి మండలం, వద్దిపట్ల గ్రామపంచాయతీ పరిధిలోని పలుగుతండాలో అధిక వడ్డీ ఆశ చూపి మోసపోయిన బాధితుల్లో ఆందోళనలు కొనసాగుతూనే ఉన్నాయి. ఇదే తండాకు చెందిన మరో వ్యక్తి గురువారం ఆత్మహత్యయత్నానికి పాల్పడినట్టు తెలుస్తుంది. ఇప్పటికే ఓ వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడడంతో.. బాధితులంతా ఇంటి మీద దాడి చేసి తగలబెట్టిన సంగతి తెలిసిందే. తాజాగా మరో వ్యక్తి సూసైడ్ అటెంప్ట్ చేయడం కలకలం రేపింది. బాధితులు మీడియా ముందుకు వెళితే.. మీ డబ్బులు ఇవ్వమంటూ ఏజెంట్లు బెదిరిస్తున్నారని తెలుస్తుంది.

# రాజక్క పేట శివారులో క్షుద్ర పూజల కలకలం

సిద్దిపేట దుబ్బాక మండలం రాజక్క పేట శివారులో క్షుద్ర పూజల కలకలం రేపాయి. సిద్దిపేట జిల్లా, సిరిసిల్ల జిల్లా సరిహద్దుల్లోని చౌరస్తా వద్ద కుంకుమ కలిపిన అన్నం, నిమ్మకాయలు గుర్తుతెలియని దుండగులు పెట్టారు. దాంతో ఇరు జిల్లాలోని రెండు గ్రామస్తులు భయభ్రాంతులకు గురవుతున్నారు.

# జూబ్లీహిల్స్ లో కాంగ్రెస్ పార్టీ గెలుస్తుంది

## జూబ్లీహిల్స్ ఎన్నిక అంజన్ కుమార్ సారధ్యంలో జరుగుతుంది.. మాజీ ఎంపి అంజన్ తో మంత్రి పొన్నం భేటీ



హైదరాబాద్ అక్టోబరు 10,
మాజీ ఎంపీ అంజన్ కుమార్ యాదవ్ తో సమావేశం అనంతరం మీడియా తో మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ కి సంబంధించి ఎన్నికల్లో అందరినీ సంప్రదించిన తర్వాతనే అభ్యర్థి ఎంపిక ఉంటుంది. జూబ్లీహిల్స్ లో అంజన్ కుమార్ యాదవ్ పోటీ చేయాలని భావించారు. ప్రస్తుత పరిస్థితుల్లో పార్టీ అధిష్టానం టికెట్ వేరే వాళ్ళకి కేటాయించింది. ఏఐసీసీ ఇన్చార్జి మీనాక్షి నటరాజన్, వివేక్, నేను వారి ఇంటికి వచ్చాం..వారి భవిష్యత్ పై మాట్లాడం. అంజన్ కుమార్ యాదవ్ కాంగ్రెస్ పార్టీలో సీనియర్ నేత. రెండు సార్లు పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గా ,రెండుసార్లు పార్లమెంట్ సభ్యుడుగా పని చేశారు. కరోనా సమయంలో ఎన్నో సేవ కార్యక్రమాలు చేసి ఆయన కూడా కరోనా బారిన పడ్డారు. హైదరాబాద్ లో కాంగ్రెస్ పార్టీకి అంజన్ కుమార్ యాదవ్ పెద్ద దిక్కుగా ఉంటూ వస్తున్నారు.. వారి హయాంలో నగరంలో పార్టీ మరింత అభివృద్ధి చెందేలా ముందుకు పోతున్నాం. ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా పార్టీ నిర్ణయం తీసుకుందని అన్నారు.

జూబ్లీహిల్స్ లో కాంగ్రెస్ పార్టీ గెలుస్తుంది. ప్రభుత్వం సంక్షేమం అభివృద్ధికి ప్రజలు పట్టం కడతారు. జూబ్లీహిల్స్ ఎన్నిక అంజన్ కుమార్ సారధ్యంలో జరుగుతుంది.. ఆయన నేతృత్వంలో ముందుకు పోతున్నాం. ఏఐసీసీ ఇన్చార్జి మీనాక్షి నటరాజన్ అంజన్ కుమార్ యాదవ్ తో మాట్లాడారు. కంటోన్మెంట్ ఎన్నికల్లో అభివృద్ధికి ప్రజలు పట్టం కట్టి కాంగ్రెస్ ను గెలిపించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కూడా అధికార కాంగ్రెస్ పార్టీ నీ గెలిపిస్తారు. అంజన్ కుమార్ యాదవ్ ముందుండి ఎన్నికల్లో ఈ కార్యక్రమాలు తీసుకుంటారు. మా పార్టీ నియంతృత్వం కాదు.. బయటికి స్వేచ్ఛగా చెప్పుకునే పరిస్థితి ఉంటుంది. అంజన్ కుమార్ యాదవ్ ముషీరాబాద్ లో గెలిచి ఉంటే మంత్రి అయ్యేవారు. రాహుల్ గాంధీ ని ప్రధానిని చేయడమే మా నాడు లక్ష్యమని అన్నారు.

# అయినా కమలం ఎందుకో వెనుకబడింది

హైదరాబాద్, అక్టోబరు 10,
జూబ్లీహిల్స్ ఉపఎన్నిక షెడ్యూల్ వెలువడింది. బీఆర్ఎస్, కాంగ్రెస్



పార్టీలు ఈ ఉపఎన్నికపై ఎక్కువగా ఫోకస్ పెట్టాయి. కానీ భారతీయ జనతా పార్టీమాత్రం ఇప్పటికీ అభ్యర్థి ఎంపిక, ప్రచార వ్యూహం విషయంలో వెనుకబడింది. ఇది రాజకీయ వర్గాల్లో ఆసక్తిని రేకెత్తిస్తోంది. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని ఈ కీలక నియోజకవర్గాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకుంటామని చెబుతున్నప్పటికీ, పార్టీలో నెలకొన్న అంతర్గత సందిగ్ధత, ఆలస్యం పలు ప్రశ్నలకు తావిస్తున్నాయి. బీజేపీ ఇప్పటివరకు అభ్యర్థిని ప్రకటించకపోవడానికి ప్రధాన కారణం, రాష్ట్ర నాయకత్వం మధ్య తలెత్తిన అభిప్రాయ భేదాలేనని ప్రచారం జరుగుతోంది. ముఖ్యంగా, రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్ర రావు , కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మధ్య అభ్యర్థి ఎంపిక విషయంలో ఏకాభిప్రాయం కుదరలేదని వార్తలు వస్తున్నాయి. ఈ అంతర్గత విభేదాల కారణంగానే జాప్యం జరిగిందని, అందుకే సమస్య పరిష్కారం కోసం హైకమాండ్ ఒక కమిటీని కూడా ఏర్పాటు చేసిందని సమాచారం. ఇది పార్టీలోని సమన్వయ లోపాన్ని బహిర్గతం చేస్తోంది. మరోవైపు, మాజీ ఎమ్మెల్యే, ప్రముఖ సినీ నటి జయసుధను బీజేపీ బరిలోకి దించే అవకాశం ఉందనే ప్రచారం జోరుగా సాగుతోంది. జయసుధ గతంలో కాంగ్రెస్ తరపున సికింద్రాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం నుండి ప్రాతినిధ్యం వహించారు. జూబ్లీహిల్స్‌లో ఉన్న గ్లామర్, ఎలైట్ వర్గాల ఓటర్లను, అలాగే సినీ అభిమానులను ఆకట్టుకోవడానికి బీజేపీ ఆమె అభ్యర్థిత్వాన్ని ఒక స్ట్రాటజీగా ఉపయోగించుకునే అవకాశం ఉంది. ఆమె అభ్యర్థిత్వం ఖరారైతే, అది నిస్సందేహంగా ఎన్నికలకు కొత్త ఫ్లేవర్ తీసుకొస్తుంది. అయితే జయసుధ క్రిస్టియన్ కావడం, ఇటీవలే పార్టీలో చేరడం లాంటివి ఆమెకు మైనస్ కావచ్చు. ఆర్ఎస్ఎస్ బ్యాక్ గ్రౌండ్ లేకపోవడం, హిందుత్వ నినాదాన్ని తీసుకెళ్లే అవకాశం ఉండకపోవడం లాంటివి జయసుధ అభ్యర్థిత్వాన్ని వెనక్కు నెట్టవచ్చు. బీజేపీ ప్రస్తుతానికి వేచి చూసే ధోరణిలో కనిపిస్తోంది. అభ్యర్థిని ఆలస్యంగా ప్రకటించడం ద్వారా, చివరి నిమిషంలో ప్రచార పదును పెంచి, ప్రత్యర్థులు వ్యూహాలు మార్చుకోవడానికి సమయం లేకుండా చేయాలని భావిస్తూ ఉండొచ్చు. అయితే, అభ్యర్థి ఎంపిక విషయంలో అంతర్గత సమస్యే ఎక్కువగా కనిపిస్తోంది. ప్రధాన ప్రత్యర్థులైన కాంగ్రెస్, బీఆర్ఎస్ అభ్యర్థులు, వారి సామాజిక సమీకరణాలను బేరీజు వేసిన తర్వాత, అత్యంత బలమైన లేదా అత్యంత ప్రభావవంతమైన అభ్యర్థిని ఎంపిక చేయాలని బీజేపీ చూస్తుంది. జూబ్లీహిల్స్ పరిధిలోని ఓటరు వైవిధ్యాన్ని పరిగణలోకి తీసుకుని, జయసుధ లాంటి బలమైన గ్లామర్ అస్త్రాన్ని ఉపయోగించాలనుకోవచ్చు. అయితే అభ్యర్థి ఖరారులో జరుగుతున్న ఈ జాప్యం, బీజేపీకి ప్రతికూల అంశంగా మారే అవకాశం ఉంది. ప్రచారం కోసం సమయం తక్కువగా ఉంటుంది. అయితే, జయసుధ లాంటి సెలబ్రిటీని బరిలోకి దింపితే, ఆలస్యాన్ని అధిగమించి, ప్రజల్లో త్వరగా పట్టు సాధించే అవకాశం ఉంటుంది. మొత్తం మీద, ఉపఎన్నికలో సత్తా చాటాలంటే, బీజేపీ వెంటనే అంతర్గత సమస్యలను పరిష్కరించుకుని, వ్యూహాత్మకంగా అభ్యర్థిని ప్రకటించి, ప్రచారాన్ని వేగవంతం చేయాల్సిన అవసరం ఉంది.

================

# ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం వారి సౌజన్యంతో పంట వైవిధ్యం కార్యక్రమం

నంద్యాల అక్టోబరు 10
ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానము మారుటేరు మరియు ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం నంద్యాల వారి సౌజన్యంతో "పంట వైవిధ్యము" పథకం కర్నూలు మరియు నంద్యాల జిల్లాల్లో 2025-26 నుండి అమలు చేస్తున్నారు. దీనిలో భాగంగా ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానము నంద్యాలలో ఈరోజు శిక్షణ కార్యక్రమము మరియు మొక్కజొన్న విత్తనాలను రుద్రవరం మండలం మందలూరు కు చెందిన 40 మంది రైతులకు అందజేశారు ఈ సందర్భంగా అసోసియేట్ డైరెక్టర్ ఆఫ్ రీసెర్చ్ డాక్టర్ ఎం జాన్సన్ మాట్లాడుతూ మొక్కజొన్న పంటలో పాటించవలసిన సమగ్ర సస్య రక్షణ గురించి వివరిస్తూ మొక్క జొన్న పంటలో ఆశించు కత్తెర పురుగును సకాలంలో గుర్తించి సస్యరక్షణ చర్యలను చేపట్టడం ద్వారా పంటను సాగు చేయాలని సూచించారు. డా.బి సహదేవరెడ్డి ప్రధాన శాస్త్రవేత్త మారుటేరు మాట్లాడుతూ, వరి పంటకు బదులుగా మొక్కజొన్న సాగు చేయాలని విత్తనాలను పుష్ హో సీ డ్రిల్ ద్వారా విత్తుకోవాలని డ్రిప్ ద్వారా నీటి యాజమాన్యం చేపట్టవలసిన అవసరం ఉందని సూచించారు. జిల్లా వ్యవసాయ అధికారి శ్రీ మద్దిలేటి మాట్లాడుతూ సూక్ష్మ నీటిపారుదల పద్ధతైన డ్రిప్ నీటిపారుదల పద్ధతి సబ్సిడీని ఉపయోగించుకోవాలని సూచించారు డాక్టర్ కే అశోక్ కుమార్




మాట్లాడుతూ మొక్కజొన్న పంటలో చేపట్టవలసిన ఎరువుల యాజమాన్యం గురించి తెలియపరిచారు పశువుల ఎరువుతో పాటు భూసార పరీక్ష అనుసరించి నత్రజని ఎరువులు సిఫారసు మేరకు వేసుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో రైతులకు మొక్క జొన్న విత్తన పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆళ్లగడ్డ ఏడిఏ విజయ శేఖర్ గరుద్రవరం వ్యవసాయ అధికారి సుమతి, శాస్త్రవేత్తలు మరియు రైతులు పాల్గొన్నారు.

## సిరివెళ్ల గ్రామపంచాయతీ

# నిర్లక్ష్యం ? ప్రజల్లో ఆందోళన

శిరివెళ్ల సిరివెళ్ల గ్రామంలో వీధి కుక్కల సమస్య రోజు రోజుకి తీవ్రరూపం దాలుస్తోంది. గ్రామ వీధుల్లో స్వేచ్ఛగా తిరుగుతున్న కుక్కలు ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నాయి. చిన్న పిల్లలు, వృద్ధులు పగలుపూట, రాత్రివేళ బయటికి రావడానికే భయపడుతున్నారు.

ఈ పరిస్థితిని కళ్లారా చూసి కూడా గ్రామపంచాయతీ అధికారులు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం ప్రజల్లో తీవ్ర అసంతృప్తికి దారితీసింది. గ్రామస్థులు ఇప్పటికే పలు సార్లు ఫిర్యాదులు చేస్తూ వీడియోలు, ఫోటోలు సోషల్ మీడియా గ్రూపుల్లో షేర్ చేశారు. అయినప్పటికీ అధికారులు స్పందించకపోవడం పట్ల గ్రామ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

"రేపు ఏదైనా దుర్ఘటన జరిగితే బాధ్యత ఎవరు తీసుకుంటారు? ప్రజల ప్రాణాలు పణంగా ఉన్నా కూడా అధికారులు ఎందుకు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు?" అని గ్రామస్థులు ప్రశ్నిస్తున్నారు. ప్రజలు ఇప్పుడు అధికారులు ఏదైనా సంఘటన జరిగాక స్పందించకూడదు, ముందుగానే చర్యలు తీసుకోవాలి అని డిమాండ్ చేస్తున్నారు. లేకపోతే అధికారులు కర్తవ్యాల పట్ల మరింత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని భావించి పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరిస్తున్నారు.

# హుస్నాబాద్ మండలంలో జిల్లా కలెక్టర్ కె హైమావతి పలు పర్యటనలు

:హుస్నాబాద్ అక్టోబరు 10,
హుస్నాబాద్ మండలంలోని పందిల్ల స్టేజి వద్ద గల ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్న భోజన ప్రక్రియను జిల్లా కలెక్టర్ కె. హైమావతి ఆకస్మికంగా తనిఖీ చేశారు. టమాటా పప్పు, పచ్చి పులుసు, గుడ్డు మాత్రమే వండారని పిల్లలకు పచ్చి పూలుసు పెడుతూ అనారోగ్యానికి గురిచేస్తారా వంట సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తంచేశారు. కొత్త కామన్ డైట్ మెనూ వాడకుండా ఇష్టానుసారంగా పెడతారా ప్రిన్సిపల్ పైన మండిపడ్డారు. పిల్లలకు మెనూ ప్రకారం పెట్టలేదని యాక్షన్ తీసుకోవాలని డిఈఓ కీ ఫోన్ ద్వారా ఆదేశించారు. తక్కువ మంది పిల్లలు వచ్చారు, కూరగాయలు దొరకట్లేదు అని సాకులు చెబితే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. పిల్లలకు పౌష్టికాహారం అందించడమే మధ్యాహ్న భోజన పథకం ముఖ్య ఉద్దేశం అని తెలిపారు. మండలం లోని పందిళ్ల గ్రామ అంగన్వాడి సెంటర్ ను జిల్లా కలెక్టర్ సందర్శించి అంగన్వాడి లో పిల్లలకు అందించే సేవలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పిల్లలకు సాంబారు గుడ్డు పెట్టినట్లు ఆయా కలెక్టర్ కి తెలిపారు. పిల్లలతో ఆప్యాయంగా పలకరించారు. పిల్లలకు అందించే స్నాక్స్ టేస్ట్ చేశారు రోజు సరిపడినన్ని పెట్టాలని ఆయా ను ఆదేశించారు. బాలింతలకు అందించే బాలమృతం ఇతర సరుకులను చెక్ చేశారు. విధులు సక్రమంగా నిర్వహించాలని అలసత్వం ప్రదర్శిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. హుస్నాబాద్ మున్సిపల్ పరిధిలోని బస్తీ దవాఖాన ను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. మెడికల్ ఆఫీసర్ డిప్యూటిషన్ రద్దు వల్ల వెళ్ళారని డాక్టర్ లేక వచ్చే రోగులు ఇబ్బంది పడుతున్నారని సిబ్బంది కలెక్టర్ కి తెలిపారు. డాక్టరు వచ్చేలా చూస్తానని రోగులకు మాత్రం ఓపికగా వైద్యం చెయ్యాలని సిబ్బందిని ఆదేశించారు.

# కార్పొరేషన్ లో పట్టు వయా ఉపఎన్నిక

హైదరాబాద్, అక్టోబరు 10,
జూబ్లీహిల్స్ ఉపఎన్నిక నేపథ్యంలో తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు అనుసరించాలనుకున్న వ్యూహం ఆశించిన ఫలితాన్ని ఇవ్వలేకపోయిందనే సంకేతాలు వెలువడుతున్నాయి. బీజేపీ అభ్యర్థికి తమ మద్దతు ప్రకటించి, తెలంగాణ రాజకీయాల్లో తమ ఉనికిని, నిర్ణయాత్మక శక్తిని చాటుకోవాలని టీడీపీ భావించింది. అయితే, ఊహించని విధంగా భారతీయ జనతా పార్టీ (బీజేపీ) ఆ మద్దతును తిరస్కరించినట్లు వార్తలు వస్తున్నాయి. దీంతో జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో తటస్థ వైఖరి అవలంబించాలని పార్టీ శ్రేణులకు ఆయన దిశానిర్దేశం చేశారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో టీడీపీ మద్దతు ఇచ్చేందుకు సిద్ధమైనా కూడా బీజేపీ



నిరాకరించిందని సమాచారం. ఇందుకు అనేక కారణాలను బీజేపీ వెల్లడించినట్లు సమాచారం. ముఖ్యంగా తెలంగాణలో చంద్రబాబుపై ఉన్న వ్యతిరేకత వల్లే టీడీపీ మద్దతు తీసుకోకూడదని బీజేపీ నిర్ణయించుకున్నట్టు తెలుస్తోంది. తెలంగాణలోని ప్రధాన వర్గాల్లో చంద్రబాబుపై బలమైన వ్యతిరేకత ఉన్నట్లు బీజేపీ నాయకత్వం గుర్తించింది. ఈ సమయంలో టీడీపీ మద్దతు తీసుకుంటే, అది ఉపఎన్నికలో తమ పార్టీ అభ్యర్థికి నష్టం చేకూరుస్తుందని, ఓటర్లు దూరం జరిగే అవకాశం ఉంటుందని బీజేపీ భావించింది. అందుకే టీడీపీ మద్దతు తమకు అక్కర్లేదని, ఒంటరిగానే బరిలోకి దిగుతామని చెప్పినట్లు ఆ పార్టీ వర్గాలు వెల్లడించాయి. ఇతరుల మద్దతుపై ఆధారపడకుండా, సొంత బలంతోనే విజయం సాధించాలనే సంకేతాన్ని బీజేపీ ఇవ్వదలుచుకున్నట్లు తెలుస్తోంది. బీజేపీ నుంచి పాజిటివ్ రెస్పాన్స్ రాకపోవడంతో టీడీపీ నాయకత్వం డీలా పడినట్లు సమాచారం. అలాగని ఆ పార్టీకి వ్యతిరేకంగా పనిచేసే అవకాశం లేదు. మంగళవారం ఉండవల్లిలో టీటీడీపీ నేతలతో చంద్రబాబు సమావేశం సందర్భంగా ఈ అంశంపై సుదీర్ఘంగా చర్చించారు. బీజేపీ మద్దతు కోరితే ఇవ్వడానికి సిద్ధంగా ఉండాలని, లేకుంటే తటస్థంగా ఉండాలని పార్టీ కేడర్ కు ఆయన సూచించారు. అలాగే, ప్రధాన ప్రత్యర్థులుగా ఉన్న బీఆర్ఎస్ , కాంగ్రెస్ పార్టీలకు మద్దతు ఇచ్చే ప్రసక్తే లేదని తేల్చి చెప్పారు. బీజేపీకి మద్దతు ఇవ్వడం ద్వారా తెలంగాణలో కూడా ప్రభావం చూపించాలని టీడీపీ భావించింది. రాబోయే జీహెచ్ఎంసీ ఎన్నికల్లో కొన్ని సీట్లయినా గెలుచుకోవడం ద్వారా ప్రభావం చూపించాలనని చంద్రబాబు వ్యూహం పన్నినట్లు తెలుస్తోంది. కానీ, బీజేపీ తమ మద్దతును తిరస్కరించడంతో ఆయన వ్యూహం బెడిసికొట్టినట్లయింది.

పోటీకి దూరం

తెలంగాణ రాష్ట్రంలో జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ పోటీకి దూరంగా ఉంటుందని అధికారికంగా ప్రకటించింది. జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఉప ఎన్నికల్లో పోటీ చేయరాదని తెలుగుదేశం పార్టీ నిర్ణయించింది. పోటీకీ పార్టీ శ్రేణులు సమాయత్తంగా లేరన్న ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకుంది. ఈ ఉప ఎన్నికల్లో ఏ పార్టీకీ మద్దతు ఇవ్వరాదని కూడా నిర్ణయం తీసుకున్నారు. ఉండవల్లిలోని తన నివాసంలో టీడీపీ జాతీయ అధ్యక్షులు, ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు తెలంగాణ టీడీపీ నాయకులతో సమావేశం నిర్వహించి ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. జాతీయ స్థాయి కూటమిలో భాగస్వామ్యంగా ఉన్నందున బీజేపీ కోరితే జూబ్లీహిల్స్‌లో మద్దతు విషయం ఆలోచిద్దామని చంద్రబాబు అన్నారు. సమర్థ నాయకత్వాన్ని అందించేవారికే రాష్ట్ర అధ్యక్ష బాధ్యతలు అప్పగిస్తామని తెలంగాణ టీడీపీ నాయకులకు స్పష్టం చేశారు. పార్టీ సంస్థాగత కమిటీల నియామకాలు పూర్తిచేసుకుని కార్యక్రమాలు పెంచాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రాజకీయాల్లో బలమైన శక్తిగా ఎదుగుదాం, ఇందుకోసం సంస్థాగతంగా బలోపేతం కావడం ముఖ్యం. అన్ని స్థాయుల్లో కమిటీలను పూర్తిచేయండి. ఎప్పటికప్పుడు నేను కూడా దిశానిర్దేశం చేస్తా అని చంద్రబాబు అన్నారు.

# బంక్ ల్లో సౌకర్యాలేవీ.. సార్.?

-కొరవడిన నాణ్యతా ప్రమాణాలు
-తాగునీరు, మౌళిక సదుపాయాలు కరవు
-అగ్నిమాపక నివారణ యంత్రాలు లేవు
-అధికారుల వివరాలు, హెచ్చరికల బోర్డులు నిల్
-బంకుల్లో ఇసుక లేని బకెట్లు దర్శనం
-పనిచేయని గాలి యంత్రాలు



మణుగూరు, ఆక్టోబర్ 10 (భారతశక్తి): పెట్రోల్ బంకుల్లో నిబంధనలకు నీళ్లొదులుతున్నారు. ఇక యజమానుల నిర్లక్ష్యానికి సౌకర్యాలు కల్పించటంలేదు. అధికారుల వివరాలు, కనీసం హెచ్చరికల బోర్డులులేనేలేవు. ఏదైనా ప్రమాదం జరిగినప్పుడు బంకుల్లో ఇసుక బక్కెట్ల సాయంతో మంటలను అదుపు చేస్తారు. కనీసం ఇసుక లేకపోవడం నిర్లక్ష్యానికి నిదర్శనమని చెప్పవచ్చు. రెవెన్యూ, పౌరసరఫరా అధికారులు ఇటువైపు కన్నెత్తి చూడకపోవడం గమనార్హం. నాణ్యతా నిర్ధారణకు డెన్సిటీ పరీక్షలకు అవసరమైన ఫిల్టర్ పేపర్ అందుబాటులో ఉంచటం లేదు. పెట్రోలు బంకుల్లో నియమ నిబంధనలు కొరవడ్డాయి. బంకుల్లో కనీస సౌకర్యాలు, భద్రతా ప్రమాణాలు కొరవడి వినియోగదారులు తీవ్రఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. బంకుల యజమానులు వినియోగదారులకు సౌకర్యాలు కల్పించడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారు. బంకులను పర్యవేక్షించాల్సిన రెవెన్యూ, పౌరసరఫరా అధికారులు బంకులవైపు కన్నెత్తి చూడడం లేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. అందుకు ఉదాహరణగా మణుగూరులోని హెచ్ పి బంక్, ఇండియన్ ఆయిల్ బంక్ లను చెప్పుకోవచ్చు.

కొరవడిన నాణ్యతా ప్రమాణాలు:

మణుగూరు పట్టణ పరిధిలో ఉన్న బంక్ ల్లో పెట్రోల్, డీజల్ నాణ్యతపై ఉన్న అనుమానాలను నివృత్తి చేసే ఉపకరణాలు అందుబాటులో ఉండడంలేదు. నాణ్యత నిర్ధారణలో భాగంగా నిర్వహించాల్సిన డెన్సిటీ పరీక్షలకు అవసరమైన ఫిల్టర్ పేపర్ అందుబాటులో ఉంచడంలేదు. నాణ్యతపై అనుమానాలు ఉంటే స్థానిక రెవెన్యూ, పౌరసరఫరాశాఖ అధికారులకు పిర్యాదు చేయాలి. ఇందుకోసమై అధికారుల వివరాలు, ఫోన్ నెంబర్ల బోర్డులు వినియోగదారులకు కనిపించే విధంగా అందుబాటులో ఉంచాలి. అగ్నిమాపక నివారణ పరికరాలు అలంకారప్రాయంగానే ఉంటున్నాయి. పెట్రోలు పోయించుకునేటప్పుడు సెల్ ఫోన్లో మాట్లాడ కూడదనే నిబంధనలు పాటించక పోవడంతో తరచూ కొన్ని చోట్ల అగ్నిప్రమాదాలు జరుగుతున్నాయన్న వార్తలు వినబడుతూనే ఉన్నాయి. అయినప్పటికీ అక్కడ సూచిక బోర్డులులేవు. ఇసుక బకెట్లు ఏర్పాటు చేయడంలేదు. ఉన్న బకెట్లు పూర్తిగా ధ్వంసం అయిఉన్నాయి. ఆయిల్ కార్పొరేషన్ నిబంధనల మేరకు ప్రతి పెట్రోల్ బంకులో వాహనాలకు ఉచితంగా గాలినింపే యంత్రాలు ఉంచాలి. కోరిన ప్రతి వినియోగదారునికి ఉచితంగా గాలి నింపాలి. ఇక్కడ గాలినింపే యంత్రం ఎప్పుడూ పనిచేయదు. అలంకార ప్రాయంగా దిష్టిబొమ్మ లాగా కన్పిస్తుంటాయి. ఉచితంగా శుద్ధమైన త్రాగునీరు వాహనదారులకు అందుబాటులో ఉంచాలి. అలాగే మరుగుదొడ్లు, సేద దీరడానికి అనువైన గదులు ఏర్పాటు చేయాలి. మహిళలకు సురక్షితమైన ప్రదేశంలో విశ్రాంతి గదులు ఏర్పాటు చేయాలి. రాత్రి వేళల్లో దూరప్రయాణాలు చేసిన వాహనాలు కోరితే వాటికి పార్కింగ్ ఏర్పాటు చేయాలి. రాత్రివేళల్లో బంకులకు చుట్టూ విద్యుత్తైట్లను ఏర్పాటు చేయాలి. పెట్రోల్ బంకుల నిర్వహణపై వినియోగదారులకు అవగాహన లేకపోవడంతో బంకు నిర్వాహకులకు ఇష్టారాజ్యంగా మారింది.

కేటాయింపులపై నిర్లక్షం:

పోలీసు, అంబులెన్స్, జ్యూడిషియరీ, అగ్నిమాపక వంటి అత్యవసర సేవలందించే ప్రభుత్వ వాహనాలకు నిత్యం పెట్రోల్, డీజల్ను అందుబాటులో ఉంచాలి. కొన్ని చోట్ల స్టాకు లేదంటూ బోర్డులు పెట్టి ఇబ్బందులకు గురిచేస్తున్నారు. వీరికి కేటాయించిన ఆయిల్ ను సైతం ఇతర వాహనాల్లో బయటకు తీసుకెళ్లి అమ్ముకుంటున్నారు.

డిజిటల్ లావాదేవీల నిర్వహణ

నగదు కొరతను అధిగమించడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఏర్పాటు చేసిన డిజిటల్ లావాదేవీలను ప్రోత్సహించడానికి పెట్రోల్ బంకుల్లో స్వైప్ యంత్రాలు ఏర్పాటు చేయాలని ఆదేశాలు జారీచేశారు. కొన్ని చోట్ల ఈ యంత్రాలు మూలనపడడంతో వినియోగదారులు ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తోంది. స్థానిక రెవెన్యూ అధికారులు నెలకోసారి బంకులను తనిఖీ చేయాల్సి ఉండగా బంకుల వైపు వెళ్లడమే మానేశారు. మణుగూరు తహశీల్దార్ అద్దంకి నరేష్ ను వివరణ కోరేందుకు చరవాణి ద్వారా ప్రయత్నించగా ఆయన ఫోన్ లిఫ్ట్ చేయలేదు.

# మరణించిన కానిస్టేబుల్ కుటుంబానికి బీమా చెక్కును అందించిన సీపీ

ఉమ్మడి వరంగల్ బ్యూరో(భారత శక్తి)అక్టోబర్10:

రోడ్డు ప్రమాదం మరణించిన ఆర్మడ్ రిజర్వ్ కానిస్టేబుల్ కుటుంబానికి వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ చేతుల మీదుగా 5లక్షల ప్రమాద బీమా చెక్కును కానిస్టేబుల్ భార్య కీర్తికి శుక్రవారం అందజేశారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ ఆర్మడ్ రిజర్వ్ కానిస్టేబుల్ విధులు నిర్వహిస్తున్న పి. హాతీరామ్ గత సంవత్సరం మే నెల 10న జరిగిన రోడ్డు ప్రమాదం లో కానిస్టేబుల్ హాతీరామ్ మరణించాడు.



ఈ సందర్భంగా మరణించిన కానిస్టేబుల్ కుటుంబానికి ప్రభుత్వం తరుపున అందజేయాల్సిన బెనిఫిట్ల ను సకాలంలో అందజేసేందుకు తగు చర్య తీసుకోవాల్సిందిగా సీపీ అధికారులను అదేశించారు.

ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీ రవి, సూపరింటెండెంట్ యాకుబ్ బాబా, సహాయకుడు తులసి పాల్గొన్నారు.

# విద్యార్థులు చేసే పనిలో పర్ఫెక్ట్‌గా ఉండాలి

-నైపుణ్యం ఉన్నవారికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు విస్తారంగా ఉంటాయయి
-జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



జయశంకర్ భూపాలపల్లి జిల్లా, అక్టోబర్ 10 (భారత శక్తి ప్రతినిధి):భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ఆధునాతన సాంకేతిక కేంద్రాన్ని ల్యాబ్‌లను, పరికరాలను పరిశీలించి వాటి పని విధానాన్ని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ వివరంగా అడిగి తెలుసుకున్నారు.


అనంతరం కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ.. ఆధునాతన పరికరాలు ఏర్పాటు చేసినందున వాటిని సమర్థంగా ఉపయోగించి నైపుణ్యం సాధించాలని విద్యార్థులకు సూచించారు.

తరగతి గదులను సందర్శించిన కలెక్టర్ విద్యార్థులతో మాట్లాడారు. క్రమం తప్పక కళాశాలకు హాజరు కావాలని, ఎంపిక చేసుకున్న కోర్సుల్లో చక్కటి నైపుణ్యం సాధించాలని సూచించారు.

ప్రిన్సిపల్ జూమ్లా నాయక్ కలెక్టర్‌కు ఏటీసీలో ఒక సంవత్సరం, రెండు సంవత్సరాల వ్యవధిలో 6 కోర్సులు అందుబాటులో ఉన్నాయని, మొత్తం 244 మంది విద్యార్థులు నమోదు చేసుకునే అవకాశం ఉండగా ఇప్పటివరకు 172 మంది విద్యార్థులు నమోదు అయ్యారని వివరించారు.

## భక్తిశ్రద్ధలతో వాసవి మాత పారాయణం కుంకుమార్చన పూజలు

– అమ్మవారిని దర్శించుకున్న వాసవి మా ఇల్లు అధ్యక్షులు తోపాజి అనంత కిషన్



సంగారెడ్డి, భారతశక్తి ప్రతినిధి, అక్టోబర్ 10 :

సంగారెడ్డి పట్టణంలోని వాసవి మాత ఆలయంలో శుక్రవారం కృష్ణ నక్షత్రం సందర్భంగా వాసవి మాత పారాయణం కుంకుమార్చన పూజలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్మన్ తోపాజి అనంత కిషన్ ఆధ్వర్యంలో అర్చకులు ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన పూజల్లో ఆర్యవైశ్య సోదరులతో పాటు భక్తులు పెద్ద సంఖ్యలో సాంప్రదాయ దుస్తుల్లో తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. మధ్యాహ్నం జరిగిన అమ్మవారి పల్లకి సేవ పూజలు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఇటీవల దేవీ నవరాత్రి ఉత్సవాల్లో దంపతులచే అమ్మవారికి ఒడిబియ్యం సమర్పించగా వాటిని ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాలు చేపట్టారు. భక్తుల రాకతో ఆలయ ప్రాంగణాలు కోలాహలంగా మారాయి. దీంతో పట్టణంలో ఆధ్యాత్మిక వాతావరణం చోటుచేసుకుంది.

## రైతులకు ఏ సమస్య లేకుండా చూసుకుంటాం

-ఎటువంటి సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకురావాలి
-సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి

సూర్యాపేట,భారత శక్తి ప్రతినిధి,అక్టోబర్ 10: సూర్యాపేట నియోజకవర్గ పరిధిలోగల అన్ని మండలాల రైతులకు ఎలాంటి సమస్యలు లేకుండా చూసుకుంటా మని, అదేవిధంగా రైతులకు కొనుగోలు కేంద్రాలలో ఎలాంటి సమస్యలు ఏర్పడిన తమ దృష్టికి తీసుకురావాలని సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి శుక్రవారం సాయంత్రం ఒక ప్రకటనలో తెలిపారు.సూర్యాపేట పరిధిలోని ఐదు మండల ల ప్రభుత్వ ధాన్యం కొనుగోలు నిర్వహకులు కేంద్రాల కు ఎమ్ ఎస్ ఎస్పీ పరికరాలు టర్బాలిన్స్,పాడి క్లీనర్ లు, ఎలక్ట్రానిక్ కాంటలు, మాయిచర్ మీటర్స్ సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ యార్డ్ నందు అందుబాటులో ఉన్నాయని వాటిని వినియోగించు కోవాలని తెలిపారు.




మోతె,ఆత్మకూరు (ఎస్) చివ్వెంల,సూర్యాపేట మండలం, పెన్ పహాడ్, మండలా ల ప్రభుత్వ ధాన్యం కొనుగోలు వారికి మాత్రమే ఇవి వర్తిస్తాయని తెలిపారు.

## మిషన్ భగీరథ నీటి సరఫరా తాత్కాలికంగా నిలిపివేత

సంగారెడ్డి, భారత శక్తి ప్రతినిధి, అక్టోబర్ 10:

సంగారెడ్డి జిల్లా పరిధిలోని మునిపల్లి, కోహిర్, ఝరాసంఘం, జహీరాబాద్, మొగుడంపల్లి, కంది, సదాశివపేట, కొండాపూర్, తెల్లాపూర్ మున్సిపాలిటీ, పటాన్‌చెరు మండలాల ప్రజలకు మిషన్ భగీరథ ద్వారా సరఫరా అయ్యే రక్షిత మంచి నీటిని మరమ్మత్తుల కారణంగా తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు మిషన్ భగీరథ ఈ ఈ విజయలక్ష్మి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. సింగూరు ఆనకట్ట వద్ద ఉన్న బూసరెడ్డిపల్లి 100 ఎంఎల్డీ నీటి శుద్ధి కర్మాగారంలో అత్యవసర మరమ్మత్తు పనులు జరుగుతున్నందున, శనివారం (11 అక్టోబర్) మధ్యాహ్నం 12 గంటల నుండి ఆదివారం (12 అక్టోబర్) సాయంత్రం 8 గంటల వరకు రెండు రోజులపాటు మిషన్ భగీరథ ద్వారా నీటి సరఫరా నిలిపి వేయనున్నట్లు తెలిపారు. అందువల్లన సంబంధిత మండలాల ప్రజలందరూ వారి అవసరాలకు సరిపడా నీటిని ముందుగానే నిల్వ చేసుకోవాలన్నారు. ఆయా మండలాల ప్రజలు మిషన్ భగీరథ సిబ్బందికి సహకరించవలసిందిగా మిషన్ భగీరథ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ ఈ.ఈ విజయలక్ష్మి విజ్ఞప్తి చేశారు.

## ముదిగొండ మండలం సువర్ణాపురం నందు జరిగిన పుట్టినరోజు వేడుకలు



ఖమ్మం బ్యూరో, భారత శక్తి, అక్టోబర్ 10: మున్నూరు కాపు రాష్ట్ర ఉపాధ్యక్షులు పసుపులేటి దేవందర్-లక్ష్మీ దంపతుల మనవరాలు మ్నెదటి పుట్టినరోజు వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి.

ఈ పుట్టినరోజు వేడుకలకు రాష్ట్ర మరియు జిల్లా మున్నూరు కాపు సోదరులు సోదరిమణులు వివిధ రాజకీయ పార్టీల నాయకులు హాజరయ్యి చిన్నారిని దీవించడం జరిగింది.

ఈ పుట్టినరోజు వేడుకకు జిల్లా సీనియర్ మున్నూరు కాపు నాయకులు పొదిల రవికుమార్, కొత్త సీతారాములు, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ శెట్టి రంగారావు, పిసిసి రాష్ట్ర కార్యదర్శి కట్ల రంగారావు, సిపిఎమ్ నాయకులు యర్రా శ్రీనివాసరావు, కనిశెట్టి నర్సయ్య, పగడాల మంజుల, మెంతుల శ్రీశైలం, పలుపులేటి నాసరయ్య, మదూరి పూర్ణచంద్రరావు, సముద్రాల శ్రీనివాసరావు, మదూరి ప్రసాద్, జి శ్రీదేవి, చెరుకూరి జనార్ధన్,చెరుకూరి శేషగిరిరావు, సంపటి నరసింహారావు, పగడాల కిషోర్, జివివిఎల్ నరసింహారావు, కి హెచ్ విప్లవ్ కుమార్, చౌడం నరసింహారావు, సత్యాల మధు, బండారు నాగేశ్వరరావు, చెరుకూరి పూర్ణచంద్రరావు, యాసా రామరావు రమేష్, గోకుల్, ఇమ్మడిశెట్టి సంపత్, కోనేటి నారాయణ, పాల్వంచ ధర్మా నాయుడు, బి శ్రావ్య తదితరులు పాల్గొన్నారు.

## రసాయన శాస్త్రంలో కె.వి. గిరిజకు పీహెచ్ డీ

సంగారెడ్డి, భారత శక్తి ప్రతినిధి, అక్టోబర్ 10:



హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ సైన్స్, రసాయన శాస్త్ర విభాగం పరిశోధక విద్యార్థిని కె.వి. గిరిజ డాక్టరేట్ కు అర్హత సాధించారు. ఫోటోల్యూమినిసెన్స్ అధ్యయనాలు, జీవసంబంధ కార్యకలాపాల కోసం అరుదైన భూమి డోప్డ్ నానోఫాస్ఫర్ పదార్థాల హైడ్రోథర్మల్ సంశ్లేషణ, లక్షణంపై అధ్యయనం చేసి, సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ రసాయన శాస్త్ర విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ పీ.వీ. నాగేంద్ర కుమార్ శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు. ఈ అధ్యయనం ప్రకాశించే నానోమెటీరియల్స్ రంగానికి గణనీయంగా తోడ్పడుతుందని, వాటి ఆప్టికల్, బయోమెడికల్, చికిత్సా పద్ధతులను కూడా ప్రముఖంగా ప్రస్తావించినట్టు తెలిపారు. హైడ్రోథర్మల్, సాల్వోథర్మల్ సంశ్లేషణ పద్ధతులను ఉపయోగించి, డాక్టర్ గిరిజ %ఎశీట?, చీఎట?, ‾ఎట?, ఖఅఎ జవట? ఎశీజూవఎ +నూా4, ‾్ఖూూ4, ఖఅఎ +ఎమా4% వంటి పదార్థాలను అన్వేషించినట్టు ఆయన పేర్కొన్నారు. వాటి స్పటిక నిర్మాణం, కాంతి ప్రవర్తన, క్యాన్సర్ నిరోధక, బాక్టీరియా నిరోధక, శిలీంధ్ర నిరోధక కార్యకలాపాలతో సహా జీవ లక్షణాలను అంచనా వేసినట్టు తెలిపారు. ఆమె పరిశోధనలు స్టెఫిలోకాకస్, ఈ.కోలి, కాండిడా వంటి సాధారణ వ్యాధికారకాలకు వ్యతిరేకంగా బలమైన కాంతి పనితీరును, గుర్తించదగిన నిరోధక ప్రభావాలను వెల్లడించాయన్నారు.బయో-ఇమేజింగ్, వైద్యంలో వినియోగానికి పదార్థాల సామర్థ్యాన్ని నొక్కి చెబుతోందని తెలియజేశారు.ఆమె పరిశోధనా పత్రాలను స్కోపస్-ఇండెక్స్ జర్నల్స్ లో ప్రచురించడం, ఆమె పనితీరుతో పాటు గీతం యొక్క వినూత్న, ప్రభావవంతమైన శాస్త్రీయ పరిశోధనకు నిబద్ధతగా నిలుస్తోందన్నారు.డాక్టర్ గిరిజ సిద్ధాంత వ్యాసం పీహెచ్.డీ. పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం హైదరాబాదు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.రెజా, రసాయన శాస్త్ర విభాగాధిపతి డాక్టర గౌసియా బేగం, పలు విభాగాల అధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు అభినందించినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## రాష్ట్ర స్థాయికి ఎంపికైన రాధిక కాన్సెప్ట్ స్కూల్ విద్యార్థి



మణుగూరు, అక్టోబర్ 10 (భారతశక్తి): మణుగూరు బ్రాంచ్ కి చెందిన రాధిక కాన్సెప్ట్ స్కూల్ విద్యార్థి రాష్ట్ర స్థాయి క్రీడలకు ఎంపికవ్వడం పట్ల స్కూల్ యాజమాన్యం సంతోషం వ్యక్తం చేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో జరుగుతున్న 69వ స్కూల్ గేమ్ ఫెడరేషన్ (ఎస్.జి.ఎఫ్) పాఠశాలలో జిల్లా స్థాయి క్రీడల్లో భాగంగా షాట్ పుట్ అండర్ 14 విభాగంలో పి సంపత్ కుమార్ బహుమతి సాధించి రాష్ట్ర స్థాయి క్రీడలకు ఎంపిక అయ్యాడు. పాఠశాల చైర్మన్ గంగిరెడ్డి మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణించాలని ఆకాంక్షించారు. రాష్ట్రస్థాయిలో జరగబోయే క్రీడల్లో కూడా ఉత్తమ ప్రతిభ కనబరిచి మంచి పేరు తీసుకురావాలని కోరారు. క్రీడల వలన మానసిక ఉల్లాసంతో పాటు క్రమశిక్షణ మెరుగుపడుతుందని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. డైరెక్టర్లు జయసింహ రెడ్డి, సంపత్ రెడ్డి, బద్ధం శ్రీనివాసరెడ్డి, నూకారపు రమేష్ ప్రధానోపాధ్యాయులు నరేష్, కోఆర్డినేటర్లు ఉష, కీర్తి పిఈటి నరేందర్, చంద్రకళ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థిని శుక్రవారం స్కూల్లో ప్రత్యేకంగా అభినందించారు.

## విశాఖ అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక

విజయవాడ, అక్టోబరు 10

ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక, అభివృద్ధి ప్రస్థానంలో రాష్ట్ర ప్రభుత్వం ఒక చారిత్రాత్మక ముందడుగు వేసింది. ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన శుక్రవారం జరిగిన కేబినెట్ సమావేశంలో రాష్ట్రానికి రూ. 1,14,824 కోట్ల విలువైన భారీ పెట్టుబడుల ప్రతిపాదనలకు ఆమోదముద్ర వేసినట్టు తెలుస్తోంది. ఈ నిర్ణయం రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు కొత్త ఊతాన్ని ఇవ్వడంతో పాటు, వేలాది ఉద్యోగాల కల్పనకు మార్గం సుగమం చేస్తుందని ప్రభుత్వం

విశ్వాసం వ్యక్తం చేస్తోంది. రాష్ట్ర భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని తీసుకున్న ఈ నిర్ణయాలు పారిశ్రామిక రంగంలో ఏపీని అగ్రస్థానంలో నిలబెడతాయని భావిస్తున్నారు.ఈ కేబినెట్ సమావేశంలో విశాఖపట్నం అభివృద్ధిపై ప్రత్యేకంగా దృష్టి సారించారు. విశాఖను దేశ ఆర్థిక రాజధాని ముంబై తరహాలో ఒక శక్తివంతమైన ఆర్థిక, సాంకేతిక కేంద్రంగా తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆకాంక్షించారు. ఇప్పటికే గూగుల్, టీసీఎస్ వంటి ప్రపంచ ప్రఖ్యాత టెక్ దిగ్గజాలు విశాఖకు వస్తున్నాయని, నగరాన్ని ఒక అంతర్జాతీయ ఐటీ హబ్‌గా మార్చడమే లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. ఈ పెట్టుబడులతో విశాఖ స్వరూపం పూర్తిగా మారిపోనుందని, మౌలిక సదుపాయాలు మెరుగుపడి ప్రజల జీవన ప్రమాణాలు పెరుగుతాయని ఆయన పేర్కొన్నారు.రాజధాని అమరావతి నిర్మాణ పనులను వేగవంతం చేసే దిశగా కూడా కేబినెట్ కీలక నిర్ణయాలు తీసుకుంది. అమరావతిలో రూ. 212 కోట్ల అంచనా వ్యయంతో నూతన రాజ్‌భవన్ నిర్మాణానికి పరిపాలన అనుమతులు మంజూరు చేసింది.

# ఓట్ల కాలం ప్రగతికి దారి "దీపం" కావాలి

ఐదేళ్లకోసారి ఓటు వేసే కాలం
ప్రభుత్వాలను నిర్మించే కాలం
జాతి తల రాతను మార్చే కాలం దేశ ఐక్యత భద్రత సుస్థిరత సంక్షేమం స్వావలంబన సమగ్రత సార్వభౌమత్వ రక్షకులకు ఓటు వేసే కాలం

రాజకీయ పార్టీల విచిత్ర వేషధారణ నాటకాల కాలం
ఆయారం గయారం జంప్ జిలానీలకు చరమ



గీతం పాడే కాలం ఉచితాల ఊహల్లో ఓటరును ఊరడించే కాలం
గ్యారంటీల నినాదాలతో ఓటర్లకు గాలం వేసే కాలం

స్కీముల స్కాముల దోపిడీ దొంగల పీడనకు విముక్తి పలికే కాలం సారా చీరల పంపిణీ కాలం మాయా మాటల మాంత్రికుల కాలం

చుక్క బొక్క బీరు బిర్యానీకి

లొంగి పోయే కాలం మనీ మద్యం ఏరులై పారే కాలం ఊసర వెల్లుల్లాగ రంగులు మార్చిన పార్టీ ఫిరాయింపు దారులకు బుద్ధి చెప్పే కాలం బూతు మాటలు పలికిన నాయకులకు పోలింగ్ బూతులోనే ఓటుతో బుద్ధి చెప్పే కాలం చట్టం చేయని పని ఓటర్లు చేసే కాలం

ఓటుతో నేర చరితులను అడ్డుకునే కాలం
అక్రమార్కులను అడ్డుకొని

అభివృద్ధి ప్రగతి శీలురను ఎన్నుకునే కాలం ఉచితాలకు వివిధ ప్రలోభాలకు లొంగకుండా ఉత్తమ ప్రజా ప్రతినిధులను ఎన్నుకునే కాలం

ఓటుతో అవినీతి అంతానికి బాటేయి
ప్రజాస్వామ్యానికి పీటెయ్యి
ఓటు వజ్రాయుధం ఓటును
అంగట్లో అమ్ముకోకు
జాతి తలరాతను మార్చేది ఓట్ల కాలమే
ఓటరు దేవుళ్లే పార్టీల గెలుపు ఓటములు నిర్ణయించే శక్తిఓటరు తెలివితో ఓటు వేయాలి
ఎన్నికల హామీలను అమలు చేయని నాయకుల పై వేటు వేయాలి
ఓటు ప్రగతికి దారి దీపం కావాలి.

నేదునూరి కనకయ్య
ఫ్రీలాన్స్ రచయిత సామాజిక ఆర్థిక విశ్లేషకులు
9440245771

## ధాన్యం సేకరణకు ఏర్పాట్లు చేయండి.

**-తొలుత తొమ్మిది ఆర్ ఎస్ కెలలో కొనుగోలు కేంద్రాలు ప్రారంభించండి.**
**-జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి**

వైయస్సార్ కడప జిల్లా, అక్టోబర్ 10(భారత శక్తి): జిల్లాలో తొలి ఖరీఫ్ సీజన్ కు సంబంధించి వరి ధాన్యం కొనుగోలుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి అధికారులను ఆదేశించారు.

స్థానిక కలెక్టరేట్లోని కలెక్టర్ ఛాంబర్ నందు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు తదితర అంశాలపై జాయింట్ కలెక్టర్ అదితి సింగ్,వ్యవసాయ శాఖ అధికారులు, సివిల్ సప్లై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ జిల్లాలో మే ,జూన్ మాసాలలో నాట్లు వేసిన వరి పంటలు కోతదశకు చేరిన నేపథ్యంలో రైతులు దళారులను నమ్మి మొసపోవద్దని అన్నారు. జిల్లాలో ఏర్పాటు చేయనున్న దాదాపు 9 ఆర్ ఎస్ కె కొనుగోలు కేంద్రాల్లోనే మద్దతు ధర లభిస్తుందని అన్నారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా గన్ని బ్యాగ్స్ కొరత లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని, ఎలాంటి ఇబ్బందులు ఉన్న నా దృష్టికి తీసుకురావాలని అధికారులకు తెలిపారు. తొలి ఖరీఫ్ సీజన్ కు సంబంధించి కనీస మద్దతు ధర క్వింటాలుకు గ్రేడ్ "ఏ" రకానికి రూ.2389 లుగా, సాధారణ రకానికి రూ.2369 లుగా మద్దతు ధరను ప్రభుత్వం నిర్ణయించడం జరిగిందని అన్నారు. రైతులు నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా ధాన్యాన్ని తీసుకవచ్చి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించి కనీస మద్దతు ధరను పొందాలన్నారు.అలాగే రైతులు వరి ధాన్యంలో తగినంత తేమ శాతం ఉండేవిధంగా చూసుకోవాలని సూచించారు.ప్రస్తుతం వేంపల్లి-1, కమలాపురం-2, సిద్ధవటం-1,చెన్నూరు-2, ఖాజీపేట-1,నంది మండలం- 1,పెన్నా పేరూరు- 1లలో తొమ్మిది ఆర్ఎస్కే లలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. రైతుల అవసరాన్ని బట్టి మరిన్ని ఆర్ఎస్కే లలో కొనుగోలు కేంద్రాలను పెంచుతామని తెలిపారు. ఈనెల అక్టోబర్ 15 నుండి ప్రభుత్వం మద్దతు ధర ప్రకారం కొనుగోలు చేస్తామని తెలిపారు.

## విషాలను తొలగిద్దాం విలువలను రక్షిద్దాం

మనిషి మనసులోని
విషతుల్యమైన
అంశాలను తొలగిద్దాం
విలువలను రక్షిద్దాం

మనిషి తన కోరికల
సాధనలో కోపం అహం
గర్వం సంకుచితత్వం
ఓర్వలేనితనం కుట్ర
నేరప్రవృత్తి కుయుక్తులు
పగ ప్రతీకారం
మోసం కులతత్వం
మతతత్వం
ప్రాంతీయవాదం
ఉగ్రవాదం అవినీతి
మితిమీరిన స్వార్థం
భయం స్వేచ్ఛ
విశృంఖలత
విచ్చలవిడితనం
మనిషిలో ఉన్న విషాలు

ఈ విషాల ఊబిలో
చిక్కుకున్న మనిషి
వ్యక్తిత్వాన్ని దిగజార్చి
సమాజంలో విలువలను
పతనం చేస్తాయి

ఈ విషాలను మనసు
నుండి మనిషి
త్యజించపోతే
మనిషికే ప్రమాదం
అవి మనకు చేటు
చేస్తాయి

కోపం అసహనం
విషయాలనుజి
అర్థం చేసుకోనివ్వవు
ఈరెండింటిని వదిలితే
జీవితం ఆనందమయం
జీవితం సార్థకమౌతుంది
జీవితం ఇతరులకు
ఆదర్శమౌతుంది

మనకు శ్రీరామరక్ష మన
చెడు తనమే మనకు
మనం సృష్టించుకున్న శిక్ష

మరణం తర్వాత నీవు
గుర్తుండాలంటే పుస్తకాలు
రచించాలి రాయదగిన
పనులైనా చేయాలి
ఇతరుల కొరకు చేసిన
త్యాగాలు సేవలు నిన్ను
చరిత్రలో నిలుపుతాయి
నీ సేవలు భవిష్యత్
తరాలకు స్ఫూర్తినిస్తాయి

సంతోషాలను లెక్కపెడితే
ప్రతి చోట ఆనందాన్ని
సమకూర్చుకోవచ్చుజి
వ్యక్తి తనకొరకు గాక
పరుల కొరకు బతుకాలి

జనహితమే పరమావధిగా
సమాజ మార్పుకు కృషి
చేసిన వారే యువతకు స్ఫూర్తి
దేశానికి మార్గదర్శి అవుతారు

నీతి నిజాయితీ మానవీయ
విలువల వికాసానికి ప్రతి
పౌరుడు పునరంకితం కావాలి
ప్రగతి శీల సమాజానికి పట్టం
కట్టాలి పురోగతిని సాధించాలి

నేదునూరి కనకయ్య
అధ్యక్షులు
తెలంగాణ ఎకనామిక్ ఫోరం

అహాన్ని విడనాడాలి
అందరిని సమభావంతో
చూడాలి సమత దృక్పథం
మనిషి జీవనశైలి కావాలి

సంతృప్తిని మించిన
సంపద లేదు చీకటి
నిందిస్తూ కూర్చునే కంటే
ఓ కొవ్వొత్తిని వెలిగించాలి

ఆగ్రహం కలిగినప్పుడు
నిగ్రహం చూపిన వాడే
నిజమైన బలశాలి

మనిషి బతుకు ఇంటికి కిటికీ
వంటిది తెరిస్తే వెలుగు లేకుంటే
చీకటి శ్రమిస్తే సుఖం లేకుంటే
దుఃఖం అంతా మన చేతుల్లోనే
ఉంటుంది మన మంచి తనమే



# నిరంతర అప్రమత్తతోనే వినియోగదారుల హక్కుల పరిరక్షణ
## (అప్రమత్తతే వినియోగ దారుల హక్కులకు రక్ష)

"మహాత్మా గాంధీ జాతిపిత చెప్పినట్లు కొనుగోలుదారుడే అందరికీ మూలం ' అతని హక్కులను కాపాడడం మన బాధ్యత' ప్రతి ఏడు మార్చి 15 ప్రపంచ వినియోగధారుల హక్కుల పరిరక్షణ దినోత్సవం నిర్వహించి వినియోగదారుల్లో చైతన్యం అవగాహన కలిగిస్తారు."

ఆర్థిక వ్యవస్థలో వినియో గదారుడే సార్వభౌమాధికారి.ఏమి ఉత్పత్తి చేయాలి? ఎలా ఉత్పత్తి చేయాలి? ఎవరికొరకు ఉత్పత్తి చేయాలి? అన్న ఆర్థిక సమస్యలకు మూలం వినియోగదారుని కోరికలే. "అర్థశాస్త్రంలో కోరికలే ఆర్థిక కార్యకలాపాలకు మూలం"

అప్రమత్తత బి హక్కుల రక్షణ
వస్తు వినిమయ వ్యవస్థలో వినియోగదారుడే రాజు. వస్తు సేవలో నాణ్యత లేకపోయినా నష్టపోయిన పరిహారాన్ని పొందవచ్చు. ఏ సమాజంలో అయితే నిరంతర జాగరూకతతో 'అప్రమత్తతతో వినియోగదారులు ఉంటారో వారి హక్కులు పరిరక్షించ బడుతాయి.

ప్రతి వ్యక్తి వినియోగ దారుడే.
భూమిపై పుట్టిన ప్రతి వ్యక్తి నియోగదారుడే. వినియోగ దారులు ప్రపంచమంతా విస్తరించి ఉన్నారు. ఉచిత వస్తువులను' ఆర్థిక వస్తువులను' సేవలను వినియోగిస్తూ దేశాల ఆర్థిక వ్యవస్థలు నడవడానికి ఇంధనంగాతోడ్పడుతున్నారు.
కోరికలే ఆర్థిక కార్య కలాపాలకు మూలం.
వినియోగ దారుల కోరికలే ఉత్పత్తి దారుల ఉత్పత్తి స్థాయిని ఉత్పాదకతకు ఉపాధి 'మార్కెటింగ్ నిర్వహణ వ్యవస్థలకు దశ దిశను నిర్దేశిస్తారు.
వినియోగదారుడు ఎలాంటి రుసుము లేకుండా సరైన 'ధర తూకం' నాణ్యత 'స్వచ్ఛత కలిగిన వస్తువులను సేవలను పొందే హక్కు వినియోగదారులకు వుంటుంది.

ప్రకటనల ప్రపంచం
మోసాలు బికల్తీ .
నేడు పోటీ ప్రపంచంలో అడ్వర్టైజ్మెంట్ల కబంధ హస్తాలలో చిక్కుకు పోయిన వినియోగదారుడు మార్కెట్లో మోసాలకు బలై పోతున్నారు. మార్కెట్లో మోసాలు కల్తీ ఎక్కువైనాయి. చివరికి మనం తాగే పాలు నీళ్లు కూడా నాణ్యత లేకుండా పోయింది. తూకాల్లో భారీగా తేడాలు ఉంటున్నాయి.వీటిపై ప్రశ్నించిన నిలదీసిన న్యాయం జరిగడం లేదు.ఈ తరహా మోసాలని అరికట్టాలంటే వినియోదారుడు మేల్కొనాలి.
తమ హక్కులపై అవగాహన పెంచుకోవాలి.

ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవం ప్రపంచవ్యాప్తంగా వినియోగదారులహక్కుల కై ఉద్యమిస్తున్న " కన్స్యూమర్ ఇంటర్నేషనల్ "అనే సంస్థ 1983 మార్చ్ 15 నుండి ఈ దినోత్సవం నిర్వహిస్తుంది. ప్రపంచ వినియోగదారుల దినోత్సవం 1962 న మార్చ్ 15వతేదీనాడుప్రారంభమైంది.
వినియోగదారుల హక్కులు గుర్తించిన అమెరికాఅధ్యక్షుడు జాన్ కెన్నెడీ 1962 మార్చి 15న ప్రపంచ వినియోగ దారుల హక్కులను ప్రకటించారు. దీన్ని పురస్కరించుకొని 1983 నుంచి ప్రతి యేడాది మార్చి 15 న ప్రపంచ వినియోగ దారుల దినోత్సవం నిర్వహిస్తారు. ఏప్రిల్ 9' 1985' ఐక్యరాజ్య సమితి వినియోగదారుల హక్కులపై సాధారణ నియమావళిని రూపొందించింది.
వినియోగదారునికి ఎంపిక ప్రాతినిధ్యం నాణ్యత కనీస అవసరాలు తీర్చుకోవడం నష్టపరిహారం 'చైతన్యం వినియోగ విద్య ఆరోగ్యకర వాతావరణం తదితర హక్కులు ఉన్నాయని ఈ నియమావళి పేర్కొంది. 120 దేశాలలో 250 సంస్థలతో కలిసి పనిచేస్తున్న" కన్స్యూమర్ ఇంటర్నేషనల్ వినియోగ దారుల హక్కుల పరిరక్షణ కోసం కృషి చేస్తుంది.
మన దేశంలో వినియోగ దారుల హక్కుల రక్షణకు 1986 లో రూపొందించిన చట్టం. వినియోగదారుల హక్కుల పై మాగ్నాకార్టగా పేరొందింది .ఈ చట్టం కొనుగోలు దారుల ప్రయోజనాలను కాపాడడం' వివిధ రకాల దోపిడీలు' అక్రమ వ్యాపారాల నుండి వినియోగధారుల హక్కుల రక్షణకు వ్యవస్థ వుండాలని నియమావళిని రూపొందించింది.డిసెంబర్ 24' 1987 నుండి దేశ వ్యాప్తంగా అమల్లోకి వచ్చింది.వివిధ స్థాయిల్లో కమిషన్ ఏర్పాటు చేశారు. జిల్లా 'రాష్ట్ర 'జాతీయ స్థాయిలో కమిషన్ ఏర్పడ్డాయి. ఫోరం స్థానంలోనే జిల్లా 'వినియోగదారుల జాతీయ 'వినియోగ దారుల కమీషన్స్ పనిచేస్తున్నాయి.ఒక వస్తువు ఏ ప్రదేశంలో కొనుగోలు చేసిన తమ నివాసముంటున్న న్యాయ స్థానములో పిర్యాదు చేయవచ్చు. జిల్లా వినియోగారుల కమీషన్ తీర్పును 45 రోజుల్లో పల రాష్ట్ర కమిషన్ కు అప్పీలు చేసుకోవచ్చు . జిల్లా కమిషన్ తీర్పు బట్టి వ్యాపారి విక్రయదారుల ఆస్తి జప్తు చేసే అధికారి వుంటుంది.

రశీదు తీసుకోవాలి.

వినియోగదారులు వస్తు నాణ్యతను పరిశీలించి కొనాలి.కొన్న వస్తువుల రసీదులు తప్పని సరిగా తీసుకోవాలి. అప్పుడు మాత్రమే సమస్య పరిష్కారం
అవుతుంది.
ఆన్లైన్ మోసాలు బిఆర్థిక అక్షరాస్యత.
ఇంటర్నెట్ మార్కెట్లో జరిగే మోసాలకు తెరదించడం.ఈ మోసాల నుండి వినియోగ దారులను రక్షించడం కొత్త సవాలుగాపరిమించింది . నిరక్షరాస్యులు ఎక్కువగా ఉన్న మనదేశంలో ఆర్థిక అక్షరాస్యత 'వినియోగ విద్య'గల వారి సంఖ్య జరిగితేనే మోసాలకు అడ్డుకట్ట వేయగలము.
మీడియా వినియోగదారుల హక్కుల విస్తృత ప్రచారం.
జాతీయ అంతర్జాతీయ' వినియోగదాల దినోత్సవం నిర్వహించడం ద్వారా అక్రమాలకు అడ్డుకట్ట వేయడం. వినియోగ పరిజ్ఞానం ప్రచారం చేయడం. పత్రికలు సాధనాలు కరపత్రాలు' పోస్టర్ల ద్వారా ప్రచారం చేయడం 'నైతిక వ్యాపారాన్ని ప్రోత్సహించడం. వినియోదారుల వ్యాపారల మధ్య సంబంధాలను పెంచడం. వస్తు' సేవల నాణ్యత పెంచడం . సామాజిక అవినీతి అరికట్టడం. ప్రభుత్వాలను వ్యాపార వర్గాలను చైతన్యం చేయడం . వస్తు సేవల నాణ్యతను పెంచడం.వినియోగదారుల హక్కుల గురించి తెలపడం. వినియోగ మోసాల గురించి కరపత్రాలు ముదిరించి ప్రచారం చేయడం. నష్టపరిహారం చెల్లించిన కేసుల గూర్చి ప్రచారం చేయడం.
వినియోగ విద్యను పాఠ్యాంశంగా చేర్చాలి.
వినియోగదారుల్లో వినియోగ విద్య స్పృహ పెరగనిదే వారిని మార్కెట్ మోసాల బారి నుండి ఎవరు రక్షించలేరు.మార్కెట్లో లభించే వస్తువుల్లో ఏది అసలు? ఏది నకలు? ఏది కల్తీ ? ఏదీ స్వచ్ఛమైనది? ఏది బ్రాండెడ్? మొన్నగు అంశాలను వినియోగ విద్యలో చేర్చాలి. కేంద్ర ప్రభుత్వం నూతన విద్యావిధానంలో వినియోగ విద్యను పాఠ్యాంశంగా చేర్చాలి.కేంద్ర 'రాష్ట్ర 'స్థానిక ప్రభుత్వాలు 'పౌరసమాజం వినియోగదారుల సంఘాలు' మహిళా' యువజన సంఘాలు' వినియోగదారుల హక్కుల పరిరక్షణ మీధ గ్రామీణ ప్రాంతాల్లో వివిధ కళా రూపాల ద్వారా అవగాహన చైతన్యం కలిగించాలి. పాఠశాల కళాశాల స్థాయిలో వినియోగదారుల క్లబ్బులను ఏర్పాటు చెయ్యాలి. వినియోగ విద్యను పాఠ్యాంశంగా చేర్చాలి. పత్రికలు' ప్రసార :ప్రచార సాధనాలు' మీడియా సోషల్ మీడియా లో వినియోగదారుల హక్కుల పరిరక్షణ గురించి ప్రచారం చెయ్యాలి. వినియోగదారుల ఫోరాలను పటిష్టం చెయ్యాలి. సైబర్ క్రైమ్ కొరకు ప్రత్యేక విభాగాలను ఏర్పాటు చేయాలి. ఆన్ లైన్ మోసాలను సత్వరమే అరికట్టాలి.
నిఘా వ్యవస్థను పటిష్టం చేయాలి.
గ్రామీణ ప్రాంతాలలో నిరక్షరాస్యులు జరిగే నకిలీ 'చౌక రకపు మార్కెట్ మోసాలను అరికట్టడానికి ప్రభుత్వం అన్ని స్థాయిల్లో నిఘా వ్యవస్థను పటిష్టం చెయ్యాలి.
అవార్డులు ఇవ్వాలి.
వినియోగ దారుల మోసాలను అరికట్టి వినియోగ దారుల హక్కుల రక్షణకు కృషి చేసే వ్యక్తులకు సంస్థలకు అవార్డులు ఇచ్చి సంత్కరించాలి. నాణ్యమైన వస్తు సేవలు అందించే నీతి నిజాయితీ కలిగిన వ్యాపార వేత్తలను సంస్థలను సత్కరించి నాణ్యమైన వస్తువులు సేవలు వినియోగదారులకు సరఫరా చేసే వాతావరణం సృష్టించాలి. వినియోగ దారుల అప్రమత్తతే వినియోగదారుల హక్కుల రక్షణకు శ్రీరామ రక్ష.



నేదునూరి కనకయ్య
రాష్ట్ర అధ్యక్షులు తెలంగాణ ఎకానమిక్ ఫోరం
కరీంనగర్ 944245771

## సమాచార హక్కు చట్టం ద్వారా పౌరులు కోరిన సమాచారాన్ని నిర్దేశిత వ్యవధిలోగా అందించాలి: జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ




జయశంకర్ భూపాలపల్లి జిల్లా, అక్టోబర్ 10 ( భారత శక్తి ప్రతినిధి ):భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ఐడిఓసి కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన "సమాచార హక్కు చట్టం %-% 2005" వారోత్సవ కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వ పనితీరులో పారదర్శకత, జవాబుదారీతనం పెంపొందించడంలో సమాచార హక్కు చట్టం కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు.పౌరులు కోరిన సమాచారాన్ని సకాలంలో అందించడం ప్రతి అధికారి బాధ్యతగా భావించాలని సూచించారు. అలాగే స్వచ్ఛందంగా ఇవ్వాల్సిన సమాచారాన్ని పౌరులకు సులభంగా అందుబాటులో ఉంచే విధంగా వ్యవహరించాలని అధికారులకు సూచించారు.అంతకుముందు ఈ కార్యక్రమంలో అధికారులు, సిబ్బందితో సమాచార హక్కు చట్టాన్ని గౌరవిస్తూ పౌరులు కోరిన సమాచారాన్ని సకాలంలో అందిస్తానని, స్వచ్ఛందంగా ఇవ్వవలసిన సమాచారాన్ని పౌరులకు అందుబాటులో ఉండేలా వ్యవహరిస్తారని, పనితీరులో పారదర్శకతను, జవాబుదారీతనాన్ని పాటిస్తూ పని చేస్తానని ప్రతిజ్ఞ చేశారు.

# బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చి తీరాల్సిందే.

**- టిఆర్పీ జిల్లా నాయకుడు రవి పటేల్.**
**- భూపాలపల్లిలో ధర్నా, రాస్తారోకో.**
**- లీడర్లను అదుపులోకి తీసుకున్న పోలీసులు.**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా, అక్టోబర్ 10 (భారత శక్తి ప్రతినిధి):బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చి తీరాల్సిందేనని తెలంగాణ రాజ్యాధికార పార్టీ (టిఆర్పీ)జిల్లా నాయకుడు రవి పటేల్ డిమాండ్ చేశారు. తెలంగాణ రాజ్యాధికార పార్టీ పిలుపుమేరకు రాష్ట్రవ్యాప్త బంద్ లో భాగంగా పార్టీ జిల్లా నాయకులు రవి పటేల్ ఆధ్వర్యంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లాకేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద ధర్నా, రాస్తారోకో చేశారు. అంతకుముందు నాయకులు, కార్యకర్తలు కలిసి భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. అంబేద్కర్ సెంటర్ వద్ద ప్రధాన రహదారిపై ధర్నా చేస్తున్న విషయాన్ని గమనించిన ఎస్సై సాంబమూర్తి ట్రాఫిక్ ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని తమ సిబ్బందితో వెళ్లి ధర్నా చేస్తున్న నాయకులను బలవంతంగా లాక్కెళ్లి, అదుపులోకి తీసుకుని వదిలేశారు.

ధర్నా సందర్భంగా టిఆర్పీ జిల్లా నాయకుడు రవి పటేల్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం బీసీలను అణిచివేయడానికి పెద్ద మొత్తంలో పోలీసులను మోహరించి ఉద్యమాన్ని అణిచివేసే విధంగా కఠినంగా వ్యవహరిస్తుందన్నారు. ఏం జరిగినా తెలంగాణ రాజ్యాధికార పార్టీ నాయకులు, కార్యకర్తలు భయపడేది లేదన్నారు. బీసీలకు 42శాతం రిజర్వేషన్ ఇచ్చే వరకు పెద్ద ఎత్తున ప్రజా ఉద్యమాలు చేస్తామని చెప్పారు. కాంగ్రెస్, బీఆర్ఎస్, బిజెపి పార్టీలకు బీసీలపై చిత్తశుద్ధి




లేదని, 42 శాతం రిజర్వేషన్లపై అన్ని పార్టీలు తమ ద్వంద వైఖరిని ప్రకటిస్తున్నాయన్నారు. 64శాతం ఉన్న బీసీలు తమ రిజర్వేషన్ల కోసం తెలంగాణ ఉద్యమ తరహాలో మరో ఉద్యమం చేయవలసిన ఆవశ్యకత ఏర్పడిందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం షెడ్యూల్ 9లో ఈ అంశంపై కేంద్ర ప్రభుత్వం మీద ఒత్తిడి తీసుకురాకుండా దొంగ కారణాలు చెప్పి వెనకబడేస్తున్నారని విమర్శించారు. అన్ని పార్టీలకు స్థానిక సంస్థల ఎన్నికల మీద ఉన్న శ్రద్ధ, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వడంలో లేదని, కావున ప్రజలంతా కాంగ్రెస్, బీఆర్ఎస్, బిజెపి నేతలను నిలదీయాలని ఆయన పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో టిఆర్పీ జిల్లా నాయకులు కరుణాకర్, చంద్రశేఖర్, సంతోష్, శ్రీను, వెంకన్న, సమ్మయ్య, నవీన్, అక్షయ్, సన్నీ, శంకర్రావు, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

## వాళ్ల పేర్లు చెప్పడం నాకు ఇష్టం లేదు: వర్కింగ్ అవర్స్‌పై స్పందించిన దీపిక



ఎన్నో ఏళ్లుగా ఇండస్ట్రీలో చాలామంది హీరోలు 8 గంటలు మాత్రమే పని చేస్తున్నారని అగ్ర కథానాయిక దీపికా పదుకొణె అన్నారు. వర్కింగ్ అవర్స్ కారణంగా ఆమె భారీ ప్రాజెక్ట్‌ల నుంచి వైదొలిగారని వార్తలు వస్తోన్న విషయం తెలిసిందే. దీనిపై ఎట్టకేలకు తాజాగా ఆమె స్పందించారు. ఓ ఆంగ్ల మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. "ఒక ఆత్మాభిమానం ఉన్న నటిగా నన్ను ఇబ్బందిపెట్టే వాటిని అంగీకరించను. భారతీయ చలనచిత్ర పరిశ్రమలో చాలామంది సూపర్‌స్టార్‌లు, అగ్ర హీరోలు ఎన్నోఏళ్లుగా 8 గంటలు మాత్రమే పని చేస్తున్నారు. ఇదేం రహస్యం కాదు. కానీ, ఇన్నేళ్లలో ఈ విషయం ఎప్పుడూ వార్తల్లో నిలవలేదు. ఇప్పుడు వాళ్ల పేర్లు చెబితే మొత్తం విషయం తప్పుదోవ పడుతుంది. అందుకే వాళ్ల పేర్లు చెప్పాలనుకోవడం లేదు. కానీ, చాలామంది హీరోలు 8 గంటలే పని చేస్తారని అందరికీ తెలిసిన విషయమే. అంతేకాదు.. వారిలో చాలామంది సోమవారం నుంచి శుక్రవారం వరకు మాత్రమే షూటింగ్‌లలో పాల్గొంటారు. వారాంతాల్లో పని చేయరు" అని తెలిపారు. న్యాయంగా పోరాటం చేస్తున్న కారణంగా మీరు ఇబ్బందిపడ్డారా అని అడిగిన ప్రశ్నకు దీపిక స్పందించారు. "నేను దీన్ని చాలాసార్లుఎదుర్కొన్నాను. ఇది కొత్తేం కాదు. దీన్ని ఎలా వెల్లడించాలో కూడా నాకు తెలియడం లేదు.

# ఇదే కెరీర్ అంటే కాళ్లు విరగ్గొడతామన్నారు

## నిహారిక



'థియేటర్లకు వచ్చిన ప్రతి ఒక్కరినీ కడుపుబ్బా నవ్వించే సినిమా 'మిత్ర మండలి'' అంటోంది నిహారిక ఎన్ఎం. ఇన్‌ఫ్లుయెన్సర్‌గా సామాజిక మాధ్యమాల ద్వారా అందరికీ సుపరిచితమైన ఆమె.. ఇప్పుడు 'మిత్ర మండలి' సినిమాతో కథానాయికగా తెలుగులోకి అడుగు పెడుతోంది. ప్రియదర్శి హీరోగా నటించిన ఈ చిత్రాన్ని విజయేందర్ తెరకెక్కించారు. ఇది ఈ నెల 16న విడుదల కానుంది. ఈ నేపథ్యంలో గురువారం హైదరాబాద్‌లో విలేకర్లతో చిత్ర విశేషాలు పంచుకుంది"నటిగా నేను ఒప్పుకున్న తొలి సినిమా 'మిత్ర మండలి'నే. ఇది భారీ తారాగణంతో కూడిన చిత్రం కావడం వల్ల అందరి డేట్స్ సర్దుబాటు చేసుకుని చిత్రీకరణ ప్రారంభించడానికి కాస్త ఎక్కువ సమయం పట్టింది. ఈలోగా దీని తర్వాత నేను ఒప్పుకున్న తమిళ చిత్రం 'పెరుసు' నా తొలి సినిమాగా విడుదలై.. మంచి గుర్తింపు తెచ్చిపెట్టింది".

"మ్యాడ్', 'జాతిరత్నాలు' తరహా జానర్‌లో సాగే వినోదాత్మక చిత్రం 'మిత్ర మండలి'. ఈ కథ.. మా పాత్రలు.. కామెడీ అన్నీ ప్రేక్షకుల్ని హాయిగా ఆద్యంతం నవ్విస్తాయి. ఈ సినిమా కోసం మా దర్శకుడు నాతో కామెడీ, యాక్షన్ అన్నీ చేయించారు. ప్రియదర్శి, రాగ్ మయూర్, విష్ణు.. ఇలా ఇందులోని ప్రతి పాత్ర ఫన్నీగానే ఉంటుంది. ఈ సినిమా చిత్రీకరణ సమయంలోనే ప్రియదర్శి 'కోర్ట్' సినిమా విడుదలై, పెద్ద విజయాన్ని అందుకుంది. కానీ, అంతటి విజయం దక్కినా దర్శి మా అందరితో చాలా ఒదిగే ఉండేవాడు".

# అందరూ.. ఆశ్చర్యపోతారు



ఇటీవలే 'హిట్ 3'తో తెలుగు ప్రేక్షకుల్ని పలకరించింది నటి శ్రీనిధి శెట్టి. ఇప్పుడామె ఈ దీపావళికి సిద్ధు జొన్నలగడ్డ, రాశీ ఖన్నాలతో కలిసి 'తెలుసు కదా'తో అలరించేందుకు సిద్ధమైంది. ఈ ముగ్గురు కలిసి నటించిన ఈ చిత్రాన్ని నీరజ కోన తెరకెక్కించారు. ఇది ఈనెల 17న విడుదల కానుంది. ఈ నేపథ్యంలోనే గురువారం హైదరాబాద్‌లో విలేకర్లతో ముచ్చటించింది శ్రీనిధి.

"స్వతహాగా నాకు రొమాంటిక్ కథలు చేయడం ఇష్టం. కానీ, నేనింత వరకు 'కేజీఎఫ్', 'హిట్ 3' ఇలా హింస, రక్తపాతంతో కూడిన సినిమాలు చేశా. ఇన్నాళ్లకు కొత్తగా 'తెలుసు కదా' లాంటి ఆహ్లాదకరమైన రొమాంటిక్ డ్రామాలో చేయడం సంతోషంగా అనిపించింది. ఇద్దరమ్మాయిలు, ఓ అబ్బాయి చుట్టూ తిరిగే కథంటే అందరూ ముక్కోణపు ప్రేమకథా చిత్రం అనుకుంటారు. కానీ, ఇందులో మేము ఓ వినూత్నమైన అంశాన్ని స్పృశించాం. దాన్ని తెరపై చూసినప్పుడు కచ్చితంగా ప్రతి ఒక్కరూ ఆశ్చర్యపోతారు".

ఇద్దరమ్మాయిలు, ఓ అబ్బాయి చుట్టూ తిరిగే కథంటే అందరూ ముక్కోణపు ప్రేమకథా చిత్రం అనుకుంటారు. కానీ, ఇందులో మేము ఓ వినూత్నమైన అంశాన్ని స్పృశించాం. దాన్ని తెరపై చూసినప్పుడు కచ్చితంగా ప్రతి ఒక్కరూ ఆశ్చర్యపోతారు".

## ఆ.. అవకాశం


# రావాలని కోరుకుంటున్నా

'ఇద్దరు అమ్మాయిలు, అబ్బాయి ఉన్నప్పుడు ట్రై యాంగిల్ లవ్ స్టోరీ అనుకుంటారు. కానీ 'తెలుసు కదా'లో ఒక యూనిక్ పాయింట్‌ని టచ్ చేశాం. అది ఇప్పుడు రివీల్ చేయకూడదు. సినిమా చూసినప్పుడు ప్రేక్షకులు ఖచ్చితంగా సర్‌ప్రైజ్ అవుతారు' అని కథానాయిక శ్రీనిధి శెట్టి అన్నారు. 'మిరాయ్' లాంటి పాన్ ఇండియా బ్లాక్‌బస్టర్ తర్వాత పీపుల్ మీడియా ఫ్యాక్టరీ నుంచి వస్తున్న మ్యూజికల్ రొమాంటిక్ ఎంటర్టైనర్ 'తెలుసు కదా'. సిద్ధు జొన్నలగడ్డ హీరోగా నటిస్తున్న ఈ చిత్రంలో శ్రీనిధి శెట్టి, రాశి ఖన్నా హీరోయిన్స్. స్టైలిస్ట్-ఫిల్మ్ మేకర్ నీరజా కోన దర్శకత్వంలో టిజి విశ్వ ప్రసాద్, కృతి ప్రసాద్ నిర్మించారు. ఈనెల 17న సినిమా విడుదల కానున్న సందర్భంగా నాయిక శ్రీనిధి శెట్టి మీడియాతో ముచ్చటించారు.



## రొమాంటిక్ మెలోడి 'దోచావే నన్నే'

ప్రియదర్శి ప్రస్తుతం 'ప్రేమంటే' చిత్రంలో నటిస్తున్నారు. 'థ్రిల్-యు ప్రాప్తిరస్తు!' అనేది ట్యాగ్‌లైన్. రానా దగ్గుబాటి సమర్పణలో పుస్కూర్ రామ్ మోహన్ రావు, జాన్వి నారంగ్ నిర్మాణంలో ఈ సినిమా రానుంది. ఆనంది హీరోయిన్. నవనీత్ శ్రీరామ్ డైరెక్టర్‌గా అరంగేట్రం చేస్తున్నారు. దివంగత నారాయణ్ దాస్ నారంగ్ వారసత్వాన్ని కొనసాగిస్తూ శ్రీ వెంకటేశ్వర సినిమాస్ బ్యానర్ దీన్ని నిర్మిస్తుండగా, స్పిరిట్ మీడియా సమర్పిస్తోంది. మ్యూజిక్ ప్రమోషన్స్‌లో భాగంగా ఈ సినిమాలోని ఫస్ట్ సింగిల్ 'దోచావే నన్నే' పాటను హీరో నాని లాంచ్ చేశారు. లియోన్ జేమ్స్ స్వరపరిచిన ఈ రొమాంటిక్ ట్రాక్ అందర్నీ అలరిస్తోంది. సాఫ్ట్ మెలోడీకి స్టైలిష్ విజువల్స్‌ను మేళవించి ప్రేమలో ఉన్న ఎమోషన్‌ని అందంగా ప్రజెంట్ చేసింది.



ఎలిగెంట్ డ్యాన్స్ సీక్వెన్స్‌లు ఆకట్టుకున్నాయి. అబ్బీ వి వాయిస్ ఈ పాటకు ప్రాణం పోసింది. శ్రీమణి రాసిన సాహిత్యం హార్ట్ టచ్చింగ్ వుంది. ప్రియదర్శి, ఆనంది కెమిస్ట్రీ చాలా సహజంగా, హృదయానికి హత్తుకునేలా ఉంది అని చిత్రయూనిట్ తెలిపింది.

## ప్రేక్షకుల్ని భయపెట్టే 'పంజరం'



సే స్టోరీ ప్రొడక్షన్స్, ఆర్3 ప్రొడక్షన్స్ సంయుక్తంగా నిర్మిస్తున్న చిత్రం 'పంజరం'. సాయికృష్ణ దర్శకత్వంలో ఆర్ రఘన్ రెడ్డి తెరకెక్కిస్తున్న ఈచిత్రంలో అనిల్, యువతేజ, ముస్కాన్, రూప ప్రధాన పాత్రల్లో నటించారు. కొత్త వాళ్లంతా కలిసి చేసిన ఈ హర్రర్ మూవీ ట్రైలర్‌ను మేకర్స్ రిలీజ్ చేశారు. దర్శకుడు సాయికృష్ణ మాట్లాడుతూ,'నాకు ఈ ప్రయాణంలో సహకరించిన టీంకు థ్యాంక్స్. మోహన్ మ్యూజిక్ ఈ సినిమాకు ప్లస్ అవుతుంది. ఆర్ఆర్, పాటలు అందరినీ ఆకట్టుకుంటాయి. ఈ చిత్రానికి పని చేసిన ప్రతీ ఒక్కరూ పెద్ద స్టార్స్ అవుతారు. ప్రదీప్ ఈ చిత్రంలో మంచి పాత్ర పోషించారు. పద్మ మాకు ఎంతో సపోర్ట్ చేశారు. రమణ, సురేష్, ప్రదీప్..ఇలా అందరూ బాగా నటించారు.

నాకు ఈ జర్నీలో సపోర్ట్ చేసిన అనిల్, యువతేజ, ముస్కాన్, రూపలకు థ్యాంక్స్. మా ట్రైలర్ అందరికీ నచ్చిందని అనుకుంటున్నాను' అని అన్నారు. 'ఈ చిత్రంలో నేను మల్లి అనే పాత్ర పోషించాను. నా కారెక్టర్, లుక్స్ అన్నీ కొత్తగా ఉంటాయి. మా దర్శకుడు సాయి ఈ మూవీని గొప్పగా తీశారు. సినిమా అందరినీ ఆకట్టుకుంటుంది' అని హీరో యువతేజ అన్నారు. మరో హీరో అనిల్ మాట్లాడుతూ, "పంజరం' ట్రైలర్ అందరికీ నచ్చిందని ఆశిస్తున్నాను. సినిమా కూడా అంతే స్థాయిలో ఉంటుంది. ఇందులో నేను కార్తిక్ అనే పాత్రలో నటించాను' అని తెలిపారు.

## రాజమౌళి బర్త్‌డే.. స్పెషల్ ఫొటోతో మహేశ్ విషెస్



టాలీవుడ్‌కు ప్రపంచస్థాయిలో గుర్తింపు తీసుకువచ్చిన దర్శకుడు.. ఆర్ఆర్ఆర్‌తో తెలుగు చలనచిత్ర పరిశ్రమను అంతర్జాతీయంగా అందలం ఎక్కించిన దర్శక ధీరుడు రాజమౌళి. నేడు ఈ జక్కన్న పుట్టినరోజు సందర్భంగా సోషల్ మీడియా వేదికగా శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి.

అగ్ర కథానాయకుడు మహేశ్ బాబు ( ఒక స్పెషల్ ఫొటోతో విషెస్ చెప్పారు. రాజమౌళితో దిగిన ఫొటో పంచుకున్న మహేశ్.. "ఇండస్ట్రీలో ఉన్న ఒకేఒక్క దర్శకధీరుడు రాజమౌళికి పుట్టినరోజు శుభాకాంక్షలు. మీరు తెరకెక్కించేవన్నీ అద్భుతాలే. మీ నుంచి మరో అద్భుతం త్వరలోనే రానుంది" అని రాసుకొచ్చారు. అందులో మహేశ్ చ%ూవీది%29 లుక్‌లో ఉండడంతో ఈ ఫొటో వైరల్ అవుతోంది.

ప్రస్తుతం మహేశ్ - రాజమౌళిల కాంబినేషన్‌లో చ%ూవీది%29 తెరకెక్కుతోంది. భారీస్థాయిలో రానున్న ఈ ప్రాజెక్ట్‌కు 'వారణాసి' అనే టైటిల్ పరిశీలనలో ఉన్నట్లు వార్తలు వస్తున్నాయి. నవంబర్ 16న దీన్ని అధికారికంగా ప్రకటించనున్నట్లు సమాచారం. ఇందులో మహేశ్ సరసన ప్రియాంకచోప్రా కథనాయికగా నటించనున్నారు. అమెజాన్ అడవుల నేపథ్యంలో సాగే ఈ కథలో పలువురు విదేశీ నటులు కనిపించనున్నారు. భారతీయ భాషలతో పాటు, విదేశీ భాషల్లోనూ దీనిని అనువదించనున్నారు.

## రివ్యూ: అరిబీ సాయికుమార్, అనసూయల మూవీ ఎలా ఉంది?

చిత్రం: అరిబీ నటీనటులు: వినోద్ వర్మ , అనసూయ భరద్వాజ్, సాయి కుమార్, శ్రీకాంత్ అయ్యంగార్, వైవా హర్ష, శ్రీనివాస రెడ్డి, చమ్మక్ చంద్ర, శుభలేక సుధాకర్ తదితరులుబీ సంగీతం: అనుప్ రూబెన్స్‌బీ రచన దర్శకత్వం: జయశంకర్‌బీ విడుదల: 10-10-2025

'పేపర్‌బాయ్' ఫేం జయశంకర్ దర్శకత్వంలో రూపొందిన తాజా చిత్రం 'అరి'. అంతర్గత శత్రువులుగా పరిగణించే అరిషడ్వర్గాల చుట్టూ అల్లుకున్న కథతో రూపొందిన చిత్రమిది. మరి ఈ మూవీ కథేంటి? ఎలా ఉంది?




కథేంటంటే..

'ఇక్కడ అందరి కోరికలూ తీర్చబడును' అనే ప్రకటనని చూసి అపర కోటీశ్వరుడైన విప్రనారాయణ పాశ్వాన్ (సాయికుమార్) మొదలుకొని టీ కొట్టులో పనిచేసే అమూల్ కుమార్ (వైవా హర్ష) వరకూ వరుస కడతారు. వృద్ధుడైన గుంజన్ (శుభలేఖ సుధాకర్), ఎయిర్ హోస్టెస్ ఆత్రేయి (అనసూయ), చైతన్య అనే పోలీస్ అధికారి (శ్రీకాంత్ అయ్యంగార్), సూర్య అనే ఒక దొంగ (పురిమెట్ల సూర్య), గృహిణి అయిన లక్ష్మి (సురభి ప్రభావతి) ఇలా చాలా మందే ఉంటారు. వాళ్లలో ఒకొక్కరిదీ ఒక్కో కోరిక. ఒక గ్రంథాలయంలో ఉంటూ అందరి కోరికల్నీ సావధానంగా విని, అవి నెరవేరడం కోసం ఒకొక్కరికీ ఒక్కో టాస్క్‌ని అప్పజెబుతుంటాడు ఓ వ్యక్తి (వినోద్ వర్మ). తనని తాను సైకో అంటూ పరిచయం చేసుకునే ఆ వ్యక్తి అప్పజెప్పే కొన్ని టాస్క్‌లు ప్రమాదకరంగా కూడా ఉంటాయి. అయినా సరే, తమ కోరికలు నెరవేరడం కోసం ఆ టాస్క్‌లు పూర్తి చేయడానికి ఏమాత్రం వెనకాడరు. నిజంగానే ఆ టాస్క్‌లు పూర్తి చేస్తే కోరికలు నెరవేరతాయా?ఇంతకీ అవి ఎలాంటి టాస్క్‌లు?వాటిని పూర్తి చేయగలిగారా? ఆ ప్రయత్నంలో వాళ్లకు ఎదురైన అనుభవాలు ఎలాంటివి? అందరి కోరికలూ తీరుస్తానంటున్న ఆ వ్యక్తి ఎవరు? అన్నది చిత్ర కథ.

ఎలా ఉందంటే..

కథల్ని పురాణాలతో ముడిపెడుతూ సినిమాలు తీయడం ఇప్పుడో ట్రెండ్. 'అరి' కూడా అలాంటి ప్రయత్నమే. మనుషులందరిలోనూ ఉండే అంతర్గత శత్రువులైన అరిషడ్వర్గాల్ని అదుపులో పెట్టకపోతే వినాశనానికి దారి తీస్తాయని మన పురాణాలు చెబుతాయి. కామ, క్రోధ, లోభ, మోహ, మద, మాత్సర్యాలైన ఆరు అంతర్గత శత్రువుల కారణంగానే రావణుడు, దుశ్శాసనుడు, దుర్యోధనుడు, హిరణ్యాక్ష తదితరులు అంతమయ్యారు. అలాంటి ప్రమాదరకమైన అరిషడ్వర్గాల్ని జయించడం ఎలాగో, మనిషి మార్పు ఎప్పుడు ఎలా సాధ్యమవుతుందో చెప్పే ప్రయత్నమే ఈ చిత్రం.

ఇలాంటి ఓ కథని చెప్పాలనుకోవడం ఎంత మంచి ప్రయత్నమో, అంత సాహసం కూడా! సంక్లిష్టమైన ఈ తరహా కథాంశాల్ని అందరికీ అర్థమయ్యేలా చెప్పడం కత్తిమీద సాము. ఆ విషయంలో చాలా జాగ్రత్తలే తీసుకున్నారు. ప్రధానంగా ఆరు పాత్రల చుట్టూ కథని నడిపించారు. ఒక్కో పాత్ర ఒక్కో దుర్గుణానికి ప్రతీకగా నిలుస్తుంది. ఒక్కొక్కరూ ఒక్కో కోరికతో గ్రంథాలయానికి రావడం, వారికి బిగ్‌బాస్‌లా టాస్క్‌లు అప్పజెప్పడం, వాటిని పూర్తి చేసే ప్రయత్నాలే ప్రథమార్ధం. కొన్ని టాస్క్‌లు మరీ అతిగా అనిపిస్తాయి. వాటిని చేయడానికి ఎవరైనా అంత సులభంగా ఎలా ఒప్పుకొంటారు అనిపిస్తుంది. అసలు వీళ్లంతా ఈ టాస్క్‌లు ఎలా పూర్తి చేస్తారో అనే ఆసక్తి మధ్య ద్వితీయార్ధం మొదలవుతుంది. చివరి అరగంట ఈ సినిమాకి కీలకం. అన్ని పాత్రల్నీ కథతో ముడిపెట్టిన తీరు మెప్పిస్తుంది. పతాక సన్నివేశాల్లో మైథలాజికల్ టచ్ ఈ సినిమాకి హైలైట్. చివర్లో శ్రీకృష్ణుడిని చూపించిన విధానం చాలా బాగుంది.

## 'ఇండస్ట్రీలోనే డిజాస్టర్ మూవీ..'

# అంతటి రాజమౌళి నిరాశపడిన వేళ..

ఎస్.ఎస్.రాజమౌళి కేవలం పేరు మాత్రమే కాదు.. ఇదొక బ్రాండ్. ఆయన మేకింగ్, టేకింగ్‌తో భారతీయ సినిమా, ముఖ్యంగా తెలుగు సినిమాను ప్రపంచవ్యాప్తం చేశారు. ఇన్నేళ్ల సుదీర్ఘ సినీ కెరీర్‌లో ఆయన అపజయం అంటూ చూడలేదు. కానీ, తాను తీసిన ఓ సినిమా విడుదల సందర్భంగా వచ్చిన టాక్ విని నిరాశకు గురయ్యారట. అవును.. మీరు చదివింది నిజమే. ఓ ఇంటర్వ్యూలో ఈ విషయాన్ని జక్కన్నే స్వయంగా పంచుకున్నారు.

"బాహుబలి: ది బిగినింగ్' విడుదలైన రోజున వచ్చిన టాక్ విని చాలా నిరాశకు గురయ్యా. అది తొలి పాన్ ఇండియా ఫిల్మ్. తెలుగుతో సహా దక్షిణాది భాషలతో పాటు, ఉత్తరాదిలోనూ విడుదల చేశాం. అమెరికా, యూఏఈ సహా ప్రపంచవ్యాప్తంగా పలు భాషల్లో తీసుకొచ్చాం. ఈ మూవీకి సంబంధించి మాకు ప్రధాన ఆదాయ వనరు తెలుగు రాష్ట్రాలే. ఇక్కడినుంచే ఎక్కువ కలెక్షన్లు వస్తాయని అనుకున్నాం. అమెరికా సహా ఇతర దేశాల్లో మూవీ బాగుందని టాక్ వినిపించింది. కానీ, తెలుగులో షో పడగానే నెగెటివ్ టాక్ బయటకు వచ్చింది. ఫిల్మ్ ఇండస్ట్రీలోనే అతిపెద్ద ఫ్లాప్ మూవీ అని ప్రచారం జరిగింది. ఆ సమయంలో నేను చాలా బాధపడ్డా. ఎందుకంటే నన్ను నమ్మి నా నిర్మాతలు ప్రసాద్ దేవినేని, శోభు యార్లగడ్డ నాతో మూడేళ్ల పాటు ప్రయాణం చేయడమే కాదు, 'బాహుబలి'పై ఎంతో ఖర్చు చేశారు. వారిని ఎలా బయటకు తీసుకురావాలో నాకు అర్థం కాలేదు. ఆ తర్వాత నెమ్మదిగా పాజిటివ్ టాక్ మొదలై, 'బాహుబలి2'పై అంచనాలను పెంచింది" అని రాజమౌళి చెప్పుకొచ్చారు.




తాను నిత్య విద్యార్థినని ఎప్పుడూ ఏదోఒకటి నేర్చుకుంటూనే ఉంటానని ఆ సందర్భంగా పంచుకున్నారు. హాలీవుడ్ మేకర్స్ ప్రణాళిక, నిర్వహణ, పని ప్రదేశం, పని సమయం ఇవన్నీ తనకెంతో ఇష్టమని తెలిపారు. తన జీవితంలో ముగ్గురు వ్యక్తులు ఎప్పుడూ స్ఫూర్తి నింపుతారని అన్నారు. 'కష్టపడి పని చేస్తూ, నియమబద్ధ జీవితం గడిపే విషయంలో రామోజీరావుగారు నాకు స్ఫూర్తి. అలాగే, ఎన్ని అవాంతరాలు, ఆకర్షణలు ఉన్నా నిజాయతీ మార్గంలో నడిచే డాక్టర్ జయప్రకాశ్ నారాయణగారు, ఆ తర్వాత అమూల్ ఫౌండర్ డాక్టర్ కురియన్‌లు నాకు స్ఫూర్తి" అని చెప్పుకొచ్చారు.

# ఏ జట్టులో ఆడతాడంటే?



## రిటైర్‌మెంట్ నుంచి వెనక్కి

రిటైర్‌మెంట్ నుంచి రాస్ టేలర్ వెనక్కి.. న్యూజిలాండ్ మాజీ కెప్టెన్ రాస్ టేలర్ సంచలన నిర్ణయం ప్రకటించాడు. అంతర్జాతీయ క్రికెట్‌కు 2021 డిసెంబర్ 30న వీడ్కోలు పలికిన 41 ఏళ్ల టేలర్ ఇప్పుడు యూటర్న్ తీసుకున్నాడు. రిటైర్‌మెంట్‌ను వెనక్కి తీసుకుంటున్నట్లు వెల్లడించాడు. తాను మళ్లీ మైదానంలోకి అడుగు పెడుతున్నానని సోషల్ మీడియా వేదికగా ప్రకటించాడు. అయితే, ఈసారి కివీస్ తరపున కాకుండా.. కొత్త జట్టు సమోవాకు ప్రాతినిధ్యం వహిస్తున్నట్లు పేర్కొన్నాడు. టేలర్‌కు ఇప్పటికే సమోవా పాస్‌పోర్టు కూడా ఉన్నట్లు కథనాలు వస్తున్నాయి. మరొక జట్టుకు ఆడేందుకు అవసరమైన మూడేళ్ల స్టాండ్‌ఔట్ వ్యవధి పూర్తి కావడం కూడా టేలర్‌కు కలిసొచ్చింది. “అధికారికంగా ప్రకటించేందుకు గర్విస్తున్నా. నేను సమోవా జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తున్నా. ఆటపై ఇష్టంతో ఉన్న నాకు ఈ పునరాగమనం గొప్పగా మారుతుందని భావిస్తున్నా. నా వారసత్వం తరపున ప్రాతినిధ్యం వహించడం పెద్ద గౌరవం. నాకు వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకొనేందుకు ప్రయత్నిస్తా. జట్టుతో కలిసి నా అనుభవాలను పంచుకుంటా” అని టేలర్ వెల్లడించాడు.

క్వాలిఫయర్స్‌లో..2026లో టీ20 ప్రపంచకప్ జరగనుంది. ఆ టోర్నీకి అర్హత సాధించాలంటే.. ఆసియా - ఈస్ట్ ఆసియా - పసిఫిక్ రీజియన్ తరపున 2026 క్వాలిఫయర్‌లో సమోవా మంచి ఫలితాలను సాధించాలి. ఒమన్ వేదికగా ఈ క్వాలిఫయర్ మ్యాచులు జరుగుతాయి. రాస్ టేలర్ తల్లి తరపున వారసత్వం సమోవాలోనే ఉండటం గమనార్హం. దీంతో తన రెండో ఇన్నింగ్స్‌ను ఇక్కడి నుంచి ప్రారంభించాలని టేలర్ నిర్ణయం తీసుకున్నాడు. న్యూజిలాండ్‌కు కెప్టెన్‌గా వ్యవహరించిన అతడు అన్ని ఫార్మాట్లలో 18 వేలకుపైగా పరుగులు చేశాడు. ఐపీఎల్, కరీబియన్ లీగ్‌లోనూ ఆడాడు.



# ‘ఇది పూరన్ స్టైల్‌లా ఉందే..’ హార్దిక్ పాండ్య న్యూ లుక్ వైరల్

: భారత క్రికెటర్ హార్దిక్ పాండ్య ఎప్పుడూ కొత్తగా కనిపించేందుకు ప్రయత్నిస్తుంటాడు. ఒక్కో టోర్నీకి ఒక్కోలా దర్శనమిస్తాడు. ఇప్పుడు ఆసియా కప్ కోసం విభిన్నంగా సిద్ధమయ్యాడు. ఇప్పటికే దుబాయ్ చేరుకున్న హార్దిక్ తనదైన న్యూలుక్‌తో సోషల్ మీడియాలో వైరల్‌గా మారాడు. కొత్త హెయిర్ స్టైల్‌తో ఉన్న ఫొటోలను షేర్ చేశాడు. దీంతో నెట్టింట అభిమానులు తమ కామెంట్లకు పనిజెప్పారు. “హార్దిక్ భాయ్ నీ స్వాగ్ స్టైల్ సూపర్. చాలా ప్రత్యేకంగా కనిపిస్తున్నావు. నికోలస్ పూరన్, బెన్ స్టోక్స్ లుక్‌ను చూసినట్లు ఉంది. టాటూలు కూడా భలేగా ఉన్నాయి” అని కితాబిస్తున్నారు.

రింకు స్థానంలో దూబె బెటర్.. ఇదే కారణం: మాజీ క్రికెటర్

మరోసారి అదరగొట్టేందుకు..

పేస్ ఆల్‌రౌండర్‌గా హార్దిక్ పాండ్య పరిమిత ఓవర్ల క్రికెట్‌లో ఇప్పుడు భారత జట్టుకు అత్యంత కీలక ఆటగాడు. ఇటీవల ఛాంపియన్స్ ట్రోఫీలోనూ తనదైన ప్రతిభ కనబరిచాడు. దాదాపు వంద పరుగులు, నాలుగు వికెట్లు తీశాడు. లోయర్ ఆర్డర్‌లో జట్టుకు అవసరమైనప్పుడు రాణించాడు. టీ20లకు రోహిత్ శర్మ తర్వాత కెప్టెన్ అవుతాడని అంతా భావించినా.. గాయాల కారణంగా అవకాశం దక్కలేదు. సూర్యకుమార్‌ను మేనేజ్‌మెంట్ సారథిని చేసింది. ఇప్పుడు అతడికి డిప్యూటీగా శుభ్‌మన్ గిల్‌ను తీసుకొచ్చింది. అయితే, ఇప్పుడు ఆసియా కప్‌తోపాటు వచ్చే పొట్టి కప్‌లోనూ ఆల్‌రౌండర్‌గా కీలక పాత్ర పోషించాల్సిన బాధ్యత హార్దిక్‌పై ఉంది.


# యుకీ బాంబ్రీ ‘గ్రాండ్‌స్లామ్’ కల చెదిరె.. సెమీస్‌కే పరిమితం

భారత టెన్నిస్ ఆటగాడు యుకీ బాంబ్రీకి నిరాశ ఎదురైంది. కెరీర్‌లో తొలిసారి గ్రాండ్‌స్లామ్ అందుకోవాలన్న అతడి కల



సెమీస్‌కే పరిమితమైంది. యూఎస్ ఓపెన్ 2025 డబుల్స్ సెమీఫైనల్ పోరులో యుకీ - మైకెల్ వీనస్ జోడీ.. జో సలిస్‌బరీ-నీల్ స్కుప్స్కీ ద్వయం చేతిలో 7-6 (2), 6-7 (5), 4-6 తేడాతో ఓటమిపాలైంది. దాదాపు రెండు గంటల 53 నిమిషాలపాటు సాగిన పోరులో ప్రతి పాయింట్ కోసం ప్రత్యర్థులు తీవ్రంగా పోరాడారు. తొలుత ఆధిక్యం లభించినా.. మొదటి సెట్‌లో యుకీ జోడీ విజయం సాధించింది. రెండో సెట్‌లోనూ అదే పోరాటం ప్రదర్శించినా ఆఖర్లో తడబాటుతో కోల్పోవాల్సి వచ్చింది. ఇక మూడో సెట్‌లోనూ హోరాహోరీగా సాగింది. ముందు దూకుడుగా ఆడిన యుకీ - మైకెల్ తర్వాత వెనుక డుగు వేశారు. 5-4తో ప్రత్యర్థి టీమ్ ఆధిక్యం సాధించింది. ఆ తర్వాత బ్రేక్ పాయింట్‌ను సాధించడంలో విఫలమైన యుకీ జోడీకి ఓటమి తప్పలేదు. చివరికి 6-4 తేడాతో మూడో సెట్‌తో పాటు మ్యాచ్‌నూ కోల్పోవాల్సి వచ్చింది.

# దక్షిణాఫ్రికా చేతిలో సిరీస్ ఓటమి.. ఇంగ్లాండ్‌కు పెద్ద చిక్కొచ్చింది



వన్డే ప్రపంచ కప్‌నకు ఇంకా రెండేళ్ల సమయం ఉంది. అయినా సరే ఇంగ్లాండ్ క్రికెట్ జట్టులో ఆందోళన మొదలైంది. దానికి కారణం దక్షిణాఫ్రికా చేతిలో సిరీస్‌ను కోల్పోవడం. అదేంటి ఒక్క సిరీస్ పోయినంత మాత్రాన ఇంగ్లాండ్‌కు వచ్చే నష్టమేంటి? అనే అనుమానం రాకమానదు. అయితే, ఈ సిరీస్ మాత్రమే కాదు ఈ రెండేళ్ల కాలంలో ఆ జట్టు ఆడే వన్డేల్లో ఎక్కువ ఓడిపోతే మాత్రం అవమానంతో పాటు పెద్ద చిక్కు వచ్చి పడటం ఖాయం. మరి వరల్డ్ కప్ టోర్నీకి ఇంగ్లాండ్ వన్డేలకు లింక్ ఏంటో చూద్దాం..

హ్యారీ బ్రూక్ నాయకత్వంలో ఇంగ్లాండ్ జట్టుకు ఇటీవల ఏదీ కలిసిరావడం లేదు. తొలిసారి అతడు సారథ్యం చేపట్టి విండీస్‌తో సిరీస్ ఆడాడు. అక్కడ క్లీన్‌స్వీప్ చేయడంతో బ్రూక్‌పై ప్రశంసల వర్షం కురిసింది. ఆ తర్వాత నుంచి అంతా గడ్డుకాలమే. వరుస ఓటములను చవిచూసింది. గత వన్డే ప్రపంచ కప్ తర్వాత ఇప్పటి వరకు ఆ జట్టు ఆడిన 21 వన్డే మ్యాచుల్లో కేవలం ఏడింట్లోనే విజయం సాధించింది. దీంతో ఆ జట్టు ర్యాంక్ 8కి చేరింది. ఒకవేళ ఇలాగే కొనసాగి భవిష్యత్తులో ఆడబోయే మ్యాచుల్లోనూ ఓడితే మాత్రం.. 2027 వన్డే ప్రపంచకప్ పోటీల్లో పాల్గొనేందుకు నేరుగా అర్హత దక్కదు. అప్పుడు క్వాలిఫయర్స్‌లో ఆడాల్సిన పరిస్థితి ఎదురవుతుంది. ప్రస్తుతం విండీస్ (80) కంటే ఇంగ్లాండ్ (86) ఆరు పాయింట్లు మాత్రమే ముందుంది. బంగ్లాదేశ్ (77) కూడా రేసులో నిలిచింది. ఈ జాబితాలో టీమ్‌ఇండియా (124)దే అగ్రస్థానం. ఇప్పుడు దక్షిణాఫ్రికాతో చివరి వన్డేలోనూ ఇంగ్లాండ్ ఓడితే పాయింట్లపై ప్రభావం పడటం ఖాయం.

బరిలోకి 14 జట్లు..

దక్షిణాఫ్రికా, జింబాబ్వే, నమీబియా సంయుక్తంగా 2027 వన్డే ప్రపంచకప్‌నకు ఆతిథ్యం ఇవ్వనున్నాయి. తొలి రెండు జట్లకు నేరుగా అర్హత లభిస్తుంది. నమీబియా పూర్తిస్థాయి సభ్యదేశం కాకపోవడంతో.. ఆ జట్టు క్వాలిఫయర్స్‌లో ఆడి రావాల్సి ఉంది. ఐసీసీ ర్యాంకుల్లో తొలి ఎనిమిదిలో నిలిచిన జట్లకు డైరెక్ట్ ఎంట్రీ ఉంటుంది. మిగతా జట్లు క్వాలిఫయర్స్‌లో ఆడి రావాలి.

# రింకు స్థానంలో దూబె బెటర్.. ఇదే కారణం: మాజీ క్రికెటర్..



టీ20 ఫార్మాట్‌లో ఆల్‌రౌండర్లే కీలక పాత్ర పోషిస్తారని భారత మాజీ క్రికెటర్ ఆకాశ్ చోప్రా వ్యాఖ్యానించాడు. అందుకే, ఆసియా కప్ కోసం తుది జట్టులో ఎక్కువ మంది అలాంటి ప్లేయర్లే ఉండాలని సూచించాడు. లోయర్ ఆర్డర్‌లో వచ్చే బ్యాటర్‌పై అధిక బాధ్యత ఉంటుందని.. ఆ ప్లేయర్ బౌలింగ్‌లోనూ రాణిస్తే జట్టుకు చాలా బలమని వ్యాఖ్యానించాడు. అందుకే, ఫైనల్ %శ×%లో రింకు సింగ్‌కు బదులు శివమ్ దూబెను ఏడో స్థానంలో ఆడించాలని సూచించాడు.

“తుది జట్టు ఎలా ఉండాలి? అన్నప్పుడు చాలా అంశాలు ప్రభావితం చేస్తాయి. ఆల్‌రౌండర్ జాబితాలో హార్దిక్ పాండ్య ఎలానూ ఉంటాడు. జితేశ్ శర్మకు చోటు ఇవ్వాలంటే రింకును పక్కన పెట్టాలి. అప్పుడు ఏడో స్థానంలో రింకు సింగ్‌ను ఆడించకుండా.. అతడికి బదులు శివమ్ దూబెను తీసుకోవాలి. రింకు సింగ్ అద్భుతమైన ఫినిషర్ అనడంలో సందేహం లేదు. కానీ, ఇటీవల దేశవాళీతోపాటు ఐపీఎల్‌లో గొప్పగా ఏమీ రాణించలేదు. అవసరమైతే బౌలింగ్‌లోనూ దూబె అక్కరకొస్తాడు” ఆకాశ్ చోప్రా వ్యాఖ్యానించాడు. సెప్టెంబర్ 10న భారత్ తన తొలి మ్యాచ్ యూఏఈతో ఆడనుంది. ఆ తర్వాత పాక్‌తో 14న, ఒమన్‌తో 19న తలపడనుంది.

కుల్‌దీప్ ఉండాల్సిందే..: మదన్ లాల్

“ఆసియా కప్‌ను టీమ్‌ఇండియా కైవసం చేసుకోవడం ఖాయమే. ఇందులో ఎలాంటి అనుమానం లేదు. పాకిస్థాన్, బంగ్లాదేశ్, శ్రీలంక, అఫ్గానిస్థాన్ జట్లలో అఫ్గాన్ మినహా మిగతా వాటి ప్రదర్శన ఏమాత్రం గొప్పగా లేదు. పాకిస్థాన్‌కు అఫ్గాన్ నుంచి ప్రతిఘటన తప్పదు. అయితే, భారత జట్టు ఎంపిక విషయంలోనే ఇప్పుడు పెద్ద వివాదం నడుస్తోంది. శ్రేయస్ అయ్యర్ వంటి ప్లేయర్‌ను పక్కనపెట్టడంతో విమర్శలు వచ్చాయి. ఇప్పుడు కేవలం తుది జట్టు కూర్పుపైనే టీమ్‌ఇండియా దృష్టి పెట్టాలి. ఇద్దరు స్పిన్నర్లు, ముగ్గురు పేసర్లతో బౌలింగ్ ఎటాక్ ఉండాల్సిందే. అందులోనూ కుల్‌దీప్ యాదవ్‌కు చోటు కల్పించాల్సిందే. అతడు విన్నింగ్ బౌలర్. కుల్‌దీప్ బౌలింగ్ శైలి దుబాయ్ పిచ్‌లకు నప్పుతుంది” అని మాజీ క్రికెటర్ మదన్‌లాల్ తెలిపాడు.

# ఆసియా కప్.. ఈ మూమెంట్స్ ఎంతో మధురం



ఆసియా కప్ మరికొద్ది రోజుల్లో మొదలు కానుంది. ఇప్పటికే టీమ్‌ఇండియా ప్లేయర్లు దుబాయ్‌లో అడుగుపెట్టేశారు. ఈసారి పొట్టి ఫార్మాట్ మ్యాచులు కావడంతో సర్వత్రా ఆసక్తి నెలకొంది. భారత్ - పాక్ పోరు ఉండటంతో అందరిలోనూ ఒకటే హైటెన్షన్. మరి ఇలాంటి ‘మినీ టోర్నీ’లో టీమ్‌ఇండియాకు మరిచిపోలేని తీపిచేదు గురుతులెన్నో.. వాటిపై ఓ లుక్కేద్దాం..

ఏకైక సారథి.. ఎంఎస్ ధోనీఆసియా కప్ ఈసారి టీ20 ఫార్మాట్‌లో జరగనుంది. ఇలా నిర్వహించడం ఇది మూడోసారి. ఇంతకుముందు ఎక్కువగా వన్డే ఫార్మాట్‌లోనే టోర్నీలు జరిగేవి. అయితే, టీమ్‌ఇండియా ఇప్పటి వరకు ఎనిమిది సార్లు విజేతగా నిలిచింది. అందులో రెండుసార్లు ఎంఎస్ ధోనీ నాయకత్వంలో ఛాంపియన్‌గా అవతరించింది. వన్డే, టీ20 ఫార్మాట్‌లో జట్టును విజేతగా నిలిపిన ఏకైక సారథి ధోనీ కావడమే ఇక్కడ విశేషం.

కోహ్లీ సూపర్ ఇన్నింగ్స్.. అది 2012.. విరాట్ కోహ్లీ కెరీర్‌లోనే మంచి ఫామ్‌లో ఉన్న రోజులు. ఆసియా కప్‌లోనూ అతడు బరిలోకి దిగాడు. పాకిస్థాన్‌పై మ్యాచ్ అంటే చెలరేగడం ఇక్కడ్నుంచే మొదలైందేమో. ఆ మ్యాచ్‌లో ఏకంగా 183 పరుగులు చేశాడు. ఆ ఇన్నింగ్స్ దెబ్బకు పాక్ నిర్దేశించిన 330 పరుగుల టార్గెట్ 48 ఓవర్లలోనే భారత్ ఛేదించింది.

సచిన్ వందో ‘ంద’అంతర్జాతీయ క్రికెట్‌లో వంద సెంచరీలు బాదిన ఏకైక క్రికెటర్ సచిన్ తెందూల్కర్ ). టెస్టుల్లో 51, వన్డేల్లో 49 కొట్టాడు. ఆసియా కప్‌లోనే వంద ‘వంద’ల రికార్డు నమోదు చేయడం గమనార్హం. 2012 ఆసియా కప్‌లో బంగ్లాదేశ్‌పై 114 పరుగులు చేశాడు. ఆ తర్వాత అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలికినా.. తన శతకాల రికార్డు చెక్కుచెదరలేదు. అయితే, వన్డేల్లో మాత్రం విరాట్ కోహ్లీ (51) సచిన్‌ను అధిగమించాడు.

ఆ మ్యాచ్ టై..2018 ఆసియా కప్ )లో అఫ్గానిస్థాన్‌తో మ్యాచ్‌ను ధోనీ నడిపించాడు. రెగ్యులర్ సారథి విరాట్ ఆ టోర్నీలో ఆడకపోవడంతోపాటు తాత్కాలిక సారథి రోహిత్ రెస్ట్ తీసుకోవాల్సి వచ్చింది. అది సూపర్ 4 మ్యాచ్. అందులో ఫలితం భారత్‌పై ప్రభావం చూపించపోయినా.. తొలిసారి అఫ్గాన్‌తో మ్యాచ్ టైగా ముగిసింది. ఆ జట్టు నిర్దేశించిన 253 పరుగుల లక్ష్య ఛేదనలో భారత్ 252 పరుగులకు ఆలౌటైంది. ఆ ఎడిషన్ విజేతగా భారత్ (%×అఃఖు%) నిలిచింది. ఫైనల్‌లో బంగ్లాదేశ్‌తో చివరి బంతికి విజయం సాధించి టైటిల్‌ను ఎగరేసుకుపోయింది.


రూ.100కే ప్రపంచకప్ టికెట్అంతర్జాతీయ వేదికపై భారత్ - పాక్ మ్యాచ్‌లంటే ప్రతి ఒక్కరూ ఆస్వాదిస్తారు. ఇక ఆటగాళ్ల మధ్య టెన్షన్ కూడా అదే స్థాయిలో ఉంటుంది. ఆసియా కప్ )లో రెండు ప్రధాన జట్లు కూడా ఇవే. ఈసారి కూడా అదే జోష్ రానుంది.



# టైటాన్స్ గెలిచింది

విశాఖ : ప్రొ కబడ్డీ లీగ్ సీజన్ 12లో తెలుగు టైటాన్స్ తొలి విజయాన్నందుకుంది. గురువారం ఆసక్తికరంగా సాగిన మ్యాచ్‌లో 37-32తో జైపూర్ పింక్ పాంథర్స్‌ను ఓడించింది. కెప్టెన్ విజయ్ మలిక్, భరత్ హుడా చెరో 8 పాయింట్లతో టైటాన్స్ విజయంలో కీలక పాత్ర పోషించారు. జైపూర్‌ను ఆలౌట్ చేసిన టైటాన్స్ ప్రథమార్ధం ముగిసేసరికి 16-9తో ఆధిక్యంలో నిలిచింది. ద్వితీయార్ధంలో జైపూర్ పుంజుకున్నా టైటాన్స్ పట్టు కోల్పోలేదు. ట్యాక్లింగ్‌లో నిలకడ ప్రదర్శిస్తూ ప్రత్యర్థి జట్టును కట్టడి చేసింది. ఆఖరి వరకు ఆధిక్యాన్ని నిలబెట్టుకుంది. మూడు మ్యాచ్‌ల్లో టైటాన్స్‌కు ఇదే తొలి విజయం. నితిన్ కుమార్ (13 పాయింట్లు, జైపూర్) శ్రమ వృథా అయింది. మరో మ్యాచ్‌లో దబంగ్ దిల్లీ గోల్డెన్ రెయిడ్ (2-0)లో పుణెరి పల్టాన్‌ను ఓడించింది. నిర్ణీత సమయానికి రెండు జట్లు 28-28తో సమంగా నిలిచాయి.

# స్వైటెక్‌కు షాక్



న్యూయార్క్ : ఎనిమిదో సీడ్ అమండా అనిసిమోవా (అమెరికా) అదరగొట్టింది. సూపర్ ఫామ్‌ను కొనసాగిస్తూ యుఎస్ ఓపెన్ మహిళల సింగిల్స్ సెమీఫైనల్లో ప్రవేశించింది. క్వార్టర్‌ఫైనల్లో ఆమె 6-4, 6-3తో ఆరుసార్లు గ్రాండ్‌స్లామ్ ఛాంపియన్ స్వైటెక్ (పోలెండ్)కు షాకిచ్చింది. రెండు నెలల కింద వింబుల్డన్ ఫైనల్లో స్వైటెక్ చేతిలో 0-6, 0-6తో అనిసిమోవా ఓడిపోవడం గమనార్హం. కేవలం 54 నిమిషాల్లో ముగిసిన ఆ పోరులో అనిసిమోవా 24 పాయింట్లు మాత్రమే సాధించగలిగింది. ఇప్పుడు ఆ పరాజయానికి ప్రతీకారం తీర్చుకున్నట్లయింది. 24 ఏళ్ల అనిసిమోవాకు ఇదో మూడో గ్రాండ్‌స్లామ్ సెమీఫైనల్. “వింబుల్డన్‌లో ఎదురైన ఓటమి నుంచి పుంజుకోవడం గొప్పగా అనిపిస్తోంది. ఆ పరాజయం తర్వాత చాలా కష్టపడ్డా” అని విజయం అనంతరం అనిసిమోవా వ్యాఖ్యానించింది. క్వార్టర్‌ఫైనల్లో తొలి గేమ్‌లోనే సర్వీసు కోల్పోయిన ఆమె వెంటనే పుంజుకుంది. రెండో గేమ్‌లోనే బ్రేక్ సాధించి స్కోరు సమం చేసింది. ఆ తర్వాత క్రీడాకారిణులు ఇద్దరూ సర్వీసు నిలబెట్టుకుంటూ పోయారు. కానీ పదో గేమ్‌లో బ్రేక్‌తో అనిసిమోవా తొలి సెట్‌ను చేజిక్కించుకుంది. రెండో సెట్‌లో కూడా అనిసిమోవా తొలి గేమ్‌లోనే సర్వీసును పొగొట్టుకుంది. కానీ స్వైటెక్ ఆధిక్యాన్ని నిలబెట్టుకోలేకపోయింది. నాలుగో గేమ్‌లో బ్రేక్ సాధించిన అనిసిమోవా.. తిరిగి ఎనిమిదో గేమ్‌లో బ్రేక్‌తో 5-3తో ఆధిక్యంలోకి వెళ్లింది. ఆ తర్వాత సర్వీసు నిలబెట్టుకుని మ్యాచ్‌లో విజేతగా నిలిచింది. అనిసిమోవా ఈ మ్యాచ్‌లో 3 ఏస్‌లు, 23 విన్నర్లు కొట్టింది. ఆమె సెమీఫైనల్లో నాలుగుసార్లు గ్రాండ్‌స్లామ్ విజేత నవోమి ఒసాకా (జపాన్)ను ఢీకొంటుంది.



* గోల్డెన్ కేర్ వైద్య శిబిరంలో : సీపీ సుధీర్ బాబు

# వృద్ధుల సంరక్షణ ప్రాధాన్యత

ఎల్బీనగర్,అక్టోబర్ 10 (భారత శక్తి): రాచకొండ పోలీస్ కమిషనరేట్, రాచకొండ సెక్యూరిటీ కౌన్సిల్ (ఆర్‌కేఎస్‌సీ) సంయుక్తంగా నిర్వహించిన "గోల్డెన్ కేర్" వైద్య శిబిరంలో సీనియర్ సిటిజన్స్ పెద్ద ఎత్తున పాల్గొన్నారు. నాగోల్‌లోని పీయంఆర్ కన్వెన్షన్ హాల్‌లో జరిగిన ఈ కార్యక్రమానికి కామినేని హాస్పిటల్స్ సహకారం అందించింది. వృద్ధులకు సమగ్ర ఆరోగ్య పరీక్షలు, వైద్య సంప్రదింపులు అందించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించామని తెలిపారు. 147 మందికి పైగా వృద్ధులు ఈ శిబిరంలో పాల్గొన్నారు. రాచకొండ పోలీస్ కమిషనర్, ఆర్‌కేఎస్‌సి చైర్మన్ జి.సుధీర్ బాబు ముఖ్య అతిథిగా హాజరై, సమాజానికి సేవలందించిన వృద్ధులకు ఆరోగ్య సంరక్షణ, గౌరవం, సహకారం అందించడం తమ ప్రాధాన్యత అని తెలిపారు.వారి భద్రతే తమకు ముఖ్యమన్నారు.గోల్డెన్ కేర్ కార్యక్రమం విశిష్టతను వివరించారు. కన్నబిడ్డలకు దూరంగా ఉంటూ, వయో వృద్ధులై, ఒంటరి జీవితాలను గడుపుతున్న వారి సంరక్షణ, ఆరోగ్య భద్రతను ఉద్దేశించి ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్టు చెప్పారు. ముఖ్యంగా సైబర్ క్రైమ్ వలలో చిక్కుకుండా వారికి అవగాహన కార్యక్రమాలు కల్పిస్తున్నామన్నారు. పెద్దలు సమాజానికి ఎంతో ఇచ్చారని, వారికి ఎంతో కొంత తిరిగి ఇవ్వాల్సిన బాధ్యత సమాజంపై ఉందన్నారు. చట్టంలో కూడా వారి రక్షణ హక్కులు కల్పించారని గుర్తు చేశారు. ఈ శిబిరంలో జనరల్ ఫిజిషియన్లు, కార్డియాలజిస్టులు, ఆర్థోపెడిషియన్లు, డెంటిస్టులు, కంటి వైద్య నిపుణులతో ఉచిత సంప్రదింపులు, డయాగ్నస్టిక్ పరీక్షలు జరిపారు. కామినేని హాస్పిటల్స్, పోలిస్ ఐ కేర్ హాస్పిటల్స్ ఈ కార్యక్రమానికి మద్దతు ఇచ్చాయి. కామినేని హాస్పిటల్స్ మార్కెటింగ్ వైస్ ప్రెసిడెంట్ ఎఆర్ఎస్ సత్యనారాయణ కూడా హాజరై, సామాజిక ఆరోగ్య కార్యక్రమాల పట్ల హాస్పిటల్ నిబద్ధతను తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎల్బీనగర్ డీసీపీ అనురాధ, మహిళా భద్రత డీసీపీ ఉషా రాణి, ట్రాఫిక్ డీసీపీ శ్రీనివాసులు, నాగోల్ సీఐ మక్బూల్ జానీ, ఇతర పోలీస్ సిబ్బంది, ఆర్‌కేఎస్‌సీ చీఫ్ కోఆర్డినేటర్ ఎం. సావిత్రి, ఫోరమ్ కోఆర్డినేటర్లు చంద్రశేఖర్, జగన్ యాదవ్, సూర్యనారాయణ తదితరులు హాజరయ్యారు.



# బొడ్రాయి పూజా కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి

ఎల్బీనగర్, అక్టోబర్ 10 (భారత శక్తి): హయత్ నగర్ డివిజన్ పరిధిలోని దసరా గుడి ప్రాంగణంలో జరుగుతున్న బొడ్రాయి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో భాగంగా శుక్రవారం జరిగిన పూజా కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి.ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ, పార్టీలకు అతీతంగా కార్యక్రమాలు చేపట్టాలని కోరారు.తన వంతు సహాయ,సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని అన్నారు.ఈ బొడ్రాయి స్థాపన కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి,మాజీ కార్పొరేటర్ సామ తిరుమల రెడ్డి,సీనియర్ నాయకులు భాస్కర్ సాగర్,మల్లేష్ ముదిరాజ్ మరియు బొడ్రాయి ఉత్సవ సమితి కమిటీ సభ్యులు,గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# గుంతలను పూడుస్తూ.. ప్రయాణ చింతలను తీరుస్తూ

* వర్షా లు తగ్గుముఖం పట్టడంతో జీహెచ్ఎంసీ రోడ్డు సేఫ్టీ డ్రైవ్ మరింత వేగిరం.
* రాత్రిపూట కూడా కొనసాగుతున్న పనులు
* నేటి వరకూ 14 వేల 112 పైగా గుంతలను పూడ్చివేత
* ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తున్న కమిషనర్ ఆర్వీ కర్ణన్

– వారం రోజుల్లో నగరంలో గుర్తించిన మొత్తం గుంతలు పూడ్చేలా కార్యాచరణ

హైదరాబాద్, అక్టోబర్ 10 (భారత శక్తి): గ్రేటర్ హైదరాబాద్ వ్యాప్తంగా ట్రాఫిక్ అంతరాయాలు లేకుండా, పౌరుల ప్రయాణం సజావుగా జరిగేలా చూసేందుకు ఉద్దేశించిన రోడ్డు సేఫ్టీ డ్రైవ్ ముమ్మరంగా సాగుతుంది.వర్షాలు తగ్గుముఖం పట్టడంతో జీహెచ్ఎంసీ రోడ్డు సేఫ్టీ డ్రైవ్ మరింత వేగిరం చేసింది. జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్ వంద శాతం గుంతలు పూడ్చడం పై ప్రత్యేక దృష్టి పెట్టారు.రోడ్డు భద్రత చర్యలలో భాగంగా గుంతల పూడ్చివేత పనులు, క్యాచ్ పిట్ రిపేర్లు, రోడ్ల మరమ్మత్తు పనులు, ప్యాచ్ వర్క్ పనులు,కవర్ రీప్లేస్‌మెంట్‌లు, సెంట్రల్ మీడియన్ మరమ్మతులు నిరంతరంగా కొనసాగుతున్నాయి. కమిషనర్ ఆర్వీ కర్ణన్ ఆదేశాల మేరకు మేరకు జీహెచ్ఎంసీ మెయింటెన్స్ చీఫ్ ఇంజనీర్ సహదేవ్ రత్నాకర్ క్షేత్ర స్థాయిలో డ్రైవ్ ను క్షేత్ర స్థాయిలో పర్యవేక్షిస్తున్నారు.అక్టోబర్ 10 వ తేదీ నాటికీ నగరంలో మొత్తం 16,541 గుంతలు గుర్తించడం జరిగింది. వాటిలో 14,112 గుంతలకు మరమ్మతులు చేయడం జరిగింది. ఇప్పటి వరకు 771 క్యాచ్ పిట్స్ రిపేర్‌లు, 367 కవర్ రీప్లేస్‌మెంట్‌లు, 18 సెంట్రల్ మీడియన్ మరమ్మతులు పూర్తి అయ్యాయి.





**జోన్ల వారీగా వివరాలు:**

ఎల్బీనగర్ జోన్‌లో 2,743 గుంతను,చార్మినార్ జోన్‌లో 2,235 ఖైరతాబాద్ జోన్‌లో 1,987, శేరిలింగంపల్లి జోన్‌లో 1,576 ,కూకట్‌పల్లి జోన్‌లో 2,308, సికింద్రాబాద్ జోన్‌లో 3263 మొత్తం 14,112 గుంతలను పూడ్చడం జరిగింది.

**యుద్ధప్రాతిపదికన రోడ్డు సేఫ్టీ డ్రైవ్**

వర్షాలు తగ్గుముఖం పట్టడంతో , నగర ప్రజల రాకపోకలకు ఇబ్బందులు తలెత్తకుండా, ట్రాఫిక్ అంతరాయం కాకుండా రోడ్డు మరమ్మత్తు పనులు యుద్ధప్రాతిపదికన పూర్తి చేస్తున్నాం.వచ్చే వారం రోజుల్లో అన్ని గుంతలు పూడ్చే లక్ష్యంగా ముందుకుసాగుతున్నామని అన్నారు..




# పల్స్ పోలియో ఇమ్యునేషన్ కార్యక్రమం విజయవంతం చేయండి

* విజ్ఞప్తి చేసిన బడంగ్ పేట్ నగరపాలక సంస్థ కమిషనర్..
* ఒక పత్రికా ప్రకటన ద్వారా వివరాలు తెలిపిన ఆరోగ్య శాఖ..

హైరాబాద్, అక్టోబర్ 10 (భారత శక్తి): బడంగ్ పేట్ నగరపాలక సంస్థ పరిధిలో ఈ నెల 12 ఆదివారం రోజున అన్ని వార్డులు, గ్రామాలలో పల్స్ పోలియో ఇమ్యునైజేషన్ కార్యక్రమం నిర్వహించబడుతుందని ఆరోగ్య శాఖ ప్రజలకు తెలియజేస్తోంది. పోలియో నుండి రక్షణ కల్పించడానికి ఈ కార్యక్రమం ద్వారా 0 నుండి 5 సంవత్సరాల వయస్సు గల చిన్నారులకు పోలియో చుక్కలు వేయబడును. పిల్లలందరికీ తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయాలి. అన్ని అంగన్వాడీ కేంద్రాలు, ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, పాఠశాల ప్రదేశాలలో, కమ్యూనిటి హాల్ లలో ఉదయం 8:00 గంటల నుండి సాయంత్రం 5:00 గంటల వరకు ఇమ్యునైజేషన్ బూత్లు ఏర్పాటు చేయబడినవి. తల్లిదండ్రులు తమ పిల్లలను సమీపంలోని పోలియో బూత్కు తీసుకువచ్చి, వారికి ముందుగా చుక్కలు వేయించుకోవాలని అభ్యర్థించారు.. మన నగరాన్ని పోలియో రహితంగా మార్చడానికి అందరూ చేతులు కలపాలని ఆశించారు..

* పల్స్ పోలియో జరిగే కేంద్రాల వివరాలు :

19 - ఆంగన్‌వాడీ / ప్రభుత్వ పాఠశాల, అల్మాస్‌గూడ..
20 - ఆంగన్‌వాడీ / ప్రభుత్వ పాఠశాల, రాజీవ్ గృహకల్ప, అల్మాస్‌గూడ..
10 - కమ్యూనిటీ హాల్, తిరుమల నగర్, అల్మాస్‌గూడ..
25 - ప్రభుత్వ పాఠశాల, గుర్రంగూడ..
26 - కమ్యూనిటీ హాల్, కమ్మగూడ..
27 - వార్డ్ ఆఫీస్, నదేర్గూడ..
28 - ఉప కేంద్రం, నదేర్గూడ..
29 - ఆంగన్‌వాడీ / ప్రభుత్వ పాఠశాల, ఎస్.సి కాలనీ, నదేర్గూడ..
30 - ఆంగన్‌వాడీ / ప్రభుత్వ పాఠశాల, కుర్మాలగూడ..
35 - ఆంగన్‌వాడీ / ప్రభుత్వ పాఠశాల, మల్లాపూర్..
31 - జె.ఎన్.యు.హెచ్.ఎం ఇంద్రా నగర్, కుర్మాలగూడ..
36 - ఆంగన్‌వాడీ / ప్రభుత్వ పాఠశాల, బాలాజీ నగర్..
38 - ఆంగన్‌వాడీ, సుల్తాన్‌పూర్..
21 - (సమాచారం అందుబాటులో లేదు)..
22 - జడ్‌పీహెచ్ఎస్, బడంగ్ పేట్..
23 - ఆంగన్‌వాడీ, గాంధీ నగర్, బడంగ్ పేట్ / కమ్యూనిటీ హాల్, అన్నపూర్ణ కాలనీ, బడంగ్ పేట్..
24 - లార్డ్స్ స్కూల్, శివనారాయణపురం, బడంగ్ పేట్..
32 - ఎం.ఆర్.ఓ కార్యాలయం, బాలాపూర్..
33 - ప్రభుత్వ హైస్కూల్, బాలాపూర్..
34 - కమ్యూనిటీ హాల్, సాయి నగర్, బాలాపూర్..

# ఇంటర్‌స్టేట్ డ్రగ్ పెడ్లింగ్ రాకెట్ ఆట కట్టు..

- మల్కాజ్‌గిరి ఎస్.ఓ.టి. కీసర పోలీస్ సంయుక్త ఆపరేషన్..
- కోటి రూపాయల విలువైన ఓపియం, పాపీ స్ట్రా స్వాధీనం..



హైరాబాద్, అక్టోబర్ 10 (భారత శక్తి): రాచకొండ పోలీస్ కమిషనరేట్ పరిధిలో మల్కాజ్‌గిరి స్పెషల్ ఆపరేషన్స్ టీమ్, కీసర పోలీసులు సంయుక్తంగా నిర్వహించిన ప్రత్యేక ఆపరేషన్‌లో అంతర్రాష్ట్ర స్థాయిలో నడిచిన మత్తు పదార్థాల రవాణా గ్యాంగ్‌ను అదుపులోకి తీసుకున్నారు.. ఈ ఆపరేషన్‌లో ఒక అంతర్రాష్ట్ర డ్రగ్ పెడ్లర్‌ను అరెస్టు చేసి, రూ.1 కోటి విలువైన ఓపియం, పాపీ స్ట్రా అనే మత్తు పదార్థాలను స్వాధీనం చేసుకున్నారు.

**కేసు వివరాలు ఇలా వున్నాయి :**

క్రైమ్ నెంబర్ : 763/2025, యూ/ఎస్ 17 (సి), 18 (బీ) ఎన్.డీ.పీ.ఎస్. యాక్ట్ 1985..కేసరి పోలీస్ స్టేషన్..

**నిందితుల వివరాలు :**

1. లోకేష్ బారేథ్, తండ్రి దుర్గశంకర్ బారేథ్, వయసు: 26 సంవత్సరాలు, వృత్తి: హోటల్ మేనేజర్, జాతి: ఎస్సీ,
చిరునామా: చార్ భుజా మందిర్ సమీపంలో, బాల్దార్ఖా, అన్వల్హైరా, చిత్తోర్గఢ్, రాజస్థాన్ రాష్ట్రం. ఈయన డ్రగ్ పెడ్లర్..
2. జగదీష్ గుజ్జర్, చిరునామా: రాజస్థాన్..

**స్వాధీనం చేసుకున్న ఆస్తుల వివరాలు :**

ఓపియం - 7 కిలోలు, పాపీ స్ట్రా - 2 కిలోలు, మొబైల్ ఫోన్ - 1, వీటి మొత్తం విలువ: రూ. 1,00,00,000/ (ఒక కోటి రూపాయలు)..

**ఘటనా నేపథ్యం ఇలా ఉంది :**

నిందితుడు లోకేష్ బారేథ్ రాజస్థాన్ రాష్ట్రానికి చెందినవాడు. అతనికి ఒక తమ్ముడు, ఒక అక్క ఉన్నారు. తల్లిదండ్రులు రైతులు.
10వ తరగతి వరకు చదివిన తరువాత టెక్స్టైల్ షాప్‌లో సేల్స్ బాయ్‌గా, తరువాత డొమినోస్ పిజ్జాలో డెలివరీ బాయ్‌గా పనిచేశాడు. ఆ తరువాత ఉదయ్‌పూర్‌లో హౌస్ కీపింగ్‌లో షార్ట్‌టర్మ్ హోటల్ మేనేజ్‌మెంట్ కోర్సు చేశాడు. తర్వాత ఉదయ్‌పూర్‌లోని "గోల్డెన్ పామ్ హోటల్"లో మేనేజర్‌గా పనిచేశాడు. మేనేజ్‌మెంట్ మార్పుతో ఉద్యోగం పోయిన తరువాత మూడు నెలలుగా నిరుద్యోగిగా ఉన్నాడు. ఈ సమయంలో జగదీష్ గుజ్జర్ అనే వ్యక్తిని పరిచయం చేసుకొని, సులభంగా డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో ఓపియం రవాణా మరియు విక్రయం చేయాలనే యోచన చేశారు. గత ఆగస్టు (2025)లో హైదరాబాదుకు వచ్చి కాచిగూడ రైల్వే స్టేషన్ సమీపంలో 2 కిలోల ఓపియం డెలివరీ చేశాడు. తరువాత 08.10.2025న రాజస్థాన్ నుండి రైలులో 7 కిలోల ఓపియం, 2 కిలోల పాపీ స్ట్రాతో బయలుదేరి, 10.10.2025న హైదరాబాదుకు చేరి, కీసరా పోలీస్ స్టేషన్ పరిధిలోని కుందన్‌పల్లి ఓ.ఆర్.ఆర్. సమీపంలో తెలియని రిసీవర్‌కి సరఫరా చేయడానికి సిద్ధమయ్యాడు. అయితే ఉదయం 11:00 గంటల సమయంలో మల్కాజ్‌గిరి ఎస్.ఓ.టి., కీసరా పోలీసులు సంయుక్తంగా దాడి చేసి, నిందితుడిని పట్టుకొని, మొత్తం రూ. 1 కోటి విలువైన మత్తు పదార్థాలను (ఓపియం 7 కిలోలు, పాపీ స్ట్రా 2 కిలోలు) స్వాధీనం చేసుకున్నారు. జగదీష్ గుజ్జర్ అనే ప్రధాన సరఫరాదారు పరారీలో ఉన్నాడు. అతని అరెస్టు కోసం దర్యాప్తు కొనసాగుతోంది.

* **రాచకొండ పోలీసువారు ప్రజలకు చేస్తున్న విజ్ఞప్తి :**

మత్తు పదార్థాల వంటి అక్రమ కార్యకలాపాలలో పాల్గొనకండి. సమాజం, యువతను మత్తు బారినుండి రక్షించడంలో భాగస్వాములు అవ్వండి.

**ఓపియం వినియోగం వల్ల :**

నిద్రలేమి, మానసిక నిస్పృహ, శారీరక బలహీనత, శ్వాస సంబంధిత వ్యాధులు, హృదయ సమస్యలు, నాడీ వ్యవస్థ, కాలేయం, మూత్రపిండాల నష్టం కలుగుతాయి.

**హెచ్చరిక:**

నిషేధిత మత్తు పదార్థాలను కొనుగోలు చేయడం, అమ్మడం, రవాణా చేయడం లేదా వినియోగించడం ఘోర నేరం. ఎన్.డి.పీ.ఎస్. చట్టం సెక్షన్ 31ఏ ప్రకారం 10 సంవత్సరాల జైలుశిక్ష లేదా మరణదండన కూడా విధించవచ్చు. ఈ ఆపరేషన్ జి. సుదీర్ బాబు, ఐపీఎస్, రాచకొండ పోలీస్ కమిషనర్, పి.వి. పద్మజ, ఐపీఎస్, డీసీపీ మల్కాజ్‌గిరి, ఎ. రమణారెడ్డి, డీసీపీ, ఎస్.ఓ.టి. 1 మల్కాజ్‌గిరి, భువనగిరి, ఎన్. నర్సింహారెడ్డి, ఏడీసీపీ, ఎస్.ఓ.టి., 1, సి. అంజయ్య, ఏసీపీ, ఎస్.ఓ.టి., 1 సంయుక్త ఆధ్వర్యంలో జరిగింది.. ఇంకా ఈ ఆపరేషన్ లో ఇన్‌స్పెక్టర్లు జి. జనయ్య, ఎం. సాయికుమార్ (ఎస్.ఐ.పీ.), మల్కాజ్‌గిరి ఎస్.ఓ.టి. టీమ్, కీసర ఇన్‌స్పెక్టర్ ఎ. అంజనేయులు వారి బృందం పాల్గొన్నారు..

# జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో గెలిచి మోదీకి గిఫ్ట్ ఇస్తాం

: భాజపా రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు

హైరాబాద్, అక్టోబర్ 10 (భారత శక్తి): బీసీలను భారత రాష్ట్ర సమితి, కాంగ్రెస్ మోసం చేశాయని భాజపా (BJP) తెలంగాణ అధ్యక్షుడు రామచందర్‌రావు విమర్శించారు. నాంపల్లిలోని పార్టీ రాష్ట్ర కార్యాలయంలో గ్రేటర్ పరిధి జిల్లాల సమావేశం నిర్వహించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో ప్రచారం, అనుసరించాల్సిన వ్యూహాలపై నేతలకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భాజపాతోనే బీసీలకు న్యాయం జరుగుతుందనే నిర్ణయానికి ప్రజలు కూడా వచ్చారన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో గెలుస్తామనే నమ్మకం తమకు ఉందని చెప్పారు. ''నగరాన్ని ప్రపంచానికే తలమానికంగా మారుస్తామని భారత రాష్ట్రసమితి గతంలో చెప్పింది.. కానీ అందుకు అనుగుణంగా ఎలాంటి ముందడుగు పడలేదు. కాంగ్రెస్ కూడా అధికారంలోకి రావడానికి ఎన్నో హామీలు ఇచ్చింది. ఓట్ల కోసం ఈ రెండు పార్టీలు ఓటు బ్యాంకు రాజకీయాలకు దిగాయి. రెండు మూడు రోజుల్లో అభ్యర్థిని ఖరారు చేస్తాం. ఈ ఉప ఎన్నికలో గెలిచి ప్రధాని మోదీకి గిఫ్ట్‌గా ఇవ్వాలి. రేపటి నుంచి కార్యకర్తలు, నేతలు జూబ్లీహిల్స్‌లో ప్రచారం చేయాలి. కాంగ్రెస్, భారత రాష్ట్ర సమితి లోపాయికారీ ఒప్పందాన్ని తిప్పికొట్టాలి'' అని రామచందర్‌రావు కోరారు.

# తగ్గేదేలే... హైదరాబాద్‌లో భారీగా పెరిగిన ఇళ్ల రిజిస్ట్రేషన్లు

హైదరాబాద్, అక్టోబర్ 10 (భారత శక్తి): హైదరాబాద్ రియల్ ఎస్టేట్ మార్కెట్ కొత్త రికార్డులను సృష్టిస్తోంది. సాధారణంగా అమ్మకాలు నెమ్మదిగా సాగే పితృపక్షాల సమయంలోనూ రిజిస్ట్రేషన్ల జోరు తగ్గలేదు. సెప్టెంబర్ నెలలో నగరంలో జరిగిన గృహ రిజిస్ట్రేషన్ల విలువ ఏకంగా రూ. 4,804 కోట్లకు చేరింది. గతేడాది ఇదే సమయంతో పోలిస్తే ఇది 70 శాతం అధికమని ప్రముఖ ప్రాపర్టీ కన్సల్టెన్సీ సంస్థ నైట్ ఫ్రాంక్ ఇండియా శుక్రవారం విడుదల చేసిన నివేదికలో వెల్లడించింది. నివేదిక ప్రకారం, సెప్టెంబర్‌లో మొత్తం నివాస గృహాల రిజిస్ట్రేషన్లు గతేడాదితో పోలిస్తే 35 శాతం పెరిగాయి. ముఖ్యంగా, ఖరీదైన, విలాసవంతమైన ఇళ్ల కొనుగోలుకు నగరవాసులు ఎక్కువగా మొగ్గు చూపుతున్నారని స్పష్టమైంది. కోటి రూపాయల కంటే ఎక్కువ విలువైన ఇళ్ల రిజిస్ట్రేషన్లు ఏకంగా 151 శాతం పెరిగాయి. మొత్తం లావాదేవీల విలువలో ఈ ప్రీమియం ఇళ్ల వాటానే 53 శాతంగా ఉండటం గమనార్హం. అదేవిధంగా, మొత్తం రిజిస్ట్రేషన్లలో వీటి వాటా 22 శాతానికి చేరింది. ఈ సందర్భంగా నైట్ ఫ్రాంక్ ఇండియా ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ శిశిర్ బైజల్ మాట్లాడుతూ, "హైదరాబాద్ రెసిడెన్షియల్ మార్కెట్ తన వృద్ధిని నిలకడగా కొనసాగిస్తోంది. పితృపక్షాల వంటి ఆఫ్ సీజన్ లో కూడా రిజిస్ట్రేషన్లు భారీగా పెరగడం మార్కెట్ బలాన్ని సూచిస్తోంది. కొనుగోలుదారులు పెద్ద, ఖరీదైన ఇళ్ల వైపు ఆసక్తి చూపుతున్నారనడానికి ఈ గణాంకాలే నిదర్శనం" అని తెలిపారు. రిజిస్ట్రేషన్ అయిన ఆస్తులలో అత్యధికంగా 67 శాతం ఇళ్లు 1,000 నుంచి 2,000 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉన్నాయి. 2,000 చదరపు అడుగుల కంటే పెద్ద ఇళ్ల వాటా కూడా గతేడాది 13 శాతం నుంచి ఈసారి 15 శాతానికి పెరిగింది. హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి, రంగారెడ్డి, సంగారెడ్డి జిల్లాల పరిధిలో ఈ రిజిస్ట్రేషన్లు జరిగాయి. అత్యధికంగా రంగారెడ్డి జిల్లాలో 45 శాతం, మేడ్చల్‌మల్కాజిగిరిలో 40 శాతం, హైదరాబాద్ జిల్లాలో 14 శాతం రిజిస్ట్రేషన్లు నమోదయ్యాయని నివేదిక వివరించింది.

## హైదరాబాద్ అభివృద్ధికి ఏటా రూ. 10 వేల కోట్లు

హైదరాబాద్, అక్టోబర్ 10 (భారత శక్తి): ఎల్బీనగర్ హైదరాబాద్‌లో ఇటీవల జరిగిన ప్రభుత్వ వేలంలో ఎకరం భూమి రూ. 177 కోట్లకు అమ్ముడుపోవడం నగర రియల్ ఎస్టేట్ రంగం ఎంత వేగంగా అభివృద్ధి చెందుతుందో తెలియజేస్తోందని తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క అన్నారు. హైటెక్స్‌లో జరిగిన తెలంగాణ నరేడ్కో ప్రాపర్టీ షోను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, హైదరాబాద్ మహానగరాన్ని సమగ్రంగా అభివృద్ధి చేయడానికి ప్రజాప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. ప్రతి సంవత్సరం పట్టణాభివృద్ధి ప్రణాళిక వ్యయంలో భాగంగా బడ్జెట్‌లో రూ. 10,000 కోట్లు కేటాయిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. మురుగునీటి శుద్ధి ప్లాంట్లు, తాగునీటి అవసరాల కోసం దాదాపు రూ. 13,000 కోట్లు ఖర్చు చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు. మరే ఇతర నగరంలో లేని విధంగా హైదరాబాద్‌లో 24 గంటలు నాణ్యమైన విద్యుత్, మంచినీటి సరఫరా జరుగుతోందని ఆయన అన్నారు. భవిష్యత్తులో నగరంలో ఎలక్ట్రికల్ బస్సులే నడుస్తాయని ఆయన తెలిపారు. పర్యావరణ పరిరక్షణను దృష్టిలో ఉంచుకుని ఎలక్ట్రిక్ వాహనాలకు పన్ను మినహాయింపులు కల్పించినట్లు ఆయన వెల్లడించారు. రియల్టర్లు, బిల్డర్లను సంపద సృష్టికర్తలుగా రాష్ట్ర ప్రభుత్వం గౌరవిస్తుందని ఆయన అన్నారు. వారి సమస్యలను పరిష్కరించడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఉప ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు.

## విశాఖ ఇక మినీ ముంబై... ఏపీ కేబినెట్ సమావేశంలో కీలక నిర్ణయాలు

విజయవాడ, అక్టోబర్ 10 (భారత శక్తి): ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక, అభివృద్ధి ప్రస్థానంలో రాష్ట్ర ప్రభుత్వం ఒక చారిత్రాత్మక ముందడుగు వేసింది. ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన శుక్రవారం జరిగిన కేబినెట్ సమావేశంలో రాష్ట్రానికి రూ. 1.17 లక్షల కోట్ల విలువైన భారీ పెట్టుబడుల ప్రతిపాదనలకు ఆమోదముద్ర వేసినట్టు తెలుస్తోంది. ఈ నిర్ణయం రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు కొత్త ఊతాన్ని ఇవ్వడంతో పాటు, వేలాది ఉద్యోగాల కల్పనకు మార్గం సుగమం చేస్తుందని ప్రభుత్వం విశ్వాసం వ్యక్తం చేస్తోంది. రాష్ట్ర భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని తీసుకున్న ఈ నిర్ణయాలు పారిశ్రామిక రంగంలో ఏపీని అగ్రస్థానంలో నిలబెడతాయని భావిస్తున్నారు.

**విశాఖ అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక**

ఈ కేబినెట్ సమావేశంలో విశాఖపట్నం అభివృద్ధిపై ప్రత్యేకంగా దృష్టి సారించారు. విశాఖను దేశ ఆర్థిక రాజధాని ముంబై తరహాలో ఒక శక్తివంతమైన ఆర్థిక, సాంకేతిక కేంద్రంగా తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆకాంక్షించారు. ఇప్పటికే గూగుల్, టీసీఎస్ వంటి ప్రపంచ ప్రఖ్యాత టెక్ దిగ్గజాలు విశాఖకు వస్తున్నాయని, నగరాన్ని ఒక అంతర్జాతీయ ఐటీ హబ్‌గా మార్చడమే లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. ఈ పెట్టుబడులతో విశాఖ స్వరూపం పూర్తిగా మారిపోనుందని, మౌలిక సదుపాయాలు మెరుగుపడి ప్రజల జీవన ప్రమాణాలు పెరుగుతాయని ఆయన పేర్కొన్నారు.

**అమరావతి నిర్మాణ పనులకు వేగం**

రాజధాని అమరావతి నిర్మాణ పనులను వేగవంతం చేసే దిశగా కూడా కేబినెట్ కీలక నిర్ణయాలు తీసుకుంది. అమరావతిలో రూ. 212 కోట్ల అంచనా వ్యయంతో నూతన రాజ్‌భవన్ నిర్మాణానికి పరిపాలన అనుమతులు మంజూరు చేసింది. దీంతో పాటు, రాజధాని పరిధిలోని మంగళగిరి, తాడేపల్లి మున్సిపల్ కార్పొరేషన్లలో భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటుకు అవసరమైన నిధులలో 25% సీఆర్డీఏ (CRDA) ద్వారా కేటాయించాలని నిర్ణయించారు. ఈ చర్యలతో రాజధాని ప్రాంతంలో మౌలిక వసతుల కల్పన మరింత ముందుకు సాగనుంది. వీటితో పాటు పలు సంస్థలకు అవసరమైన భూ కేటాయింపులు, ప్రభుత్వ ఉద్యోగులకు సంబంధించిన కరువు భత్యం (డీఏ) వంటి అంశాలపై కూడా సమావేశంలో విస్తృతంగా చర్చించారు.

ఈ సందర్భంగా మంత్రులను ఉద్దేశించి ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ, కేవలం పెట్టుబడులకు ఆమోదం తెలపడమే కాకుండా, ఆయా సంస్థలు క్షేత్రస్థాయిలో తమ కార్యకలాపాలను వేగంగా ప్రారంభించేలా చూడాల్సిన బాధ్యత సంబంధిత శాఖల మంత్రులపై ఉందని స్పష్టం చేశారు. "రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకురావడానికి ఎంతో కష్టపడుతున్నాం. ఈ ప్రణాళికల ఫలాలు ప్రజలకు చేరేలా, వాటి ప్రాముఖ్యతను వారికి అర్థమయ్యేలా వివరించాలి," అని ఆయన దిశానిర్దేశం చేశారు. ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజలకు అవగాహన కల్పించడంలో మంత్రులు చురుకైన పాత్ర పోషించాలని ఆయన సూచించారు.

## బంజారాహిల్స్‌లో రూ.750 కోట్ల విలువైన ప్రభుత్వ భూమిని కాపాడిన హైడ్రా

హైదరాబాద్, అక్టోబర్ 10 (భారత శక్తి): హైదరాబాద్ నగరంలోని అత్యంత ఖరీదైన ప్రాంతాల్లో ఒకటైన బంజారాహిల్స్‌లో భారీ ఆక్రమణల తొలగింపు చర్యలు చేపట్టారు. సుమారు రూ.750 కోట్ల విలువైన 5 ఎకరాల ప్రభుత్వ భూమిని అధికారులు స్వాధీనం చేసుకున్నారు. నకిలీ పత్రాలతో స్థలాన్ని ఆక్రమించిన వ్యక్తిపై క్రిమినల్ కేసులు నమోదు చేశారు. వివరాల్లోకి వెళితే, బంజారాహిల్స్ రోడ్ నంబర్ 10లో సర్వే నంబర్ 403లో ఐదెకరాల ప్రభుత్వ భూమి ఉంది. ఇందులో 1.20 ఎకరాల స్థలాన్ని జలమండలికి వాటర్ రిజర్వాయర్ నిర్మాణం కోసం ప్రభుత్వం గతంలో కేటాయించింది. అయితే, పార్థసారథి అనే వ్యక్తి ఈ మొత్తం ఐదెకరాల భూమి తనదేనంటూ అన్ రిజిస్టర్డ్ సేల్ డీడ్ పత్రాలతో కోర్టును ఆశ్రయించాడు. వాస్తవానికి ఈ భూమి సర్వే నంబర్ 403 కాగా, అతను 403/52 అనే నకిలీ సర్వే నంబర్‌ను సృష్టించి మోసానికి పాల్పడినట్లు అధికారులు గుర్తించారు. కోర్టులో కేసు విచారణలో ఉండగానే, పార్థసారథి ఆ స్థలం చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేసి, బౌన్సర్లు, వేటకుక్కలను కాపలాగా ఉంచాడు. లోపల తాత్కాలిక షెడ్లు నిర్మించి, భూమిని పూర్తిగా తన ఆధీనంలోకి తీసుకున్నాడు. వాటర్ రిజర్వాయర్ నిర్మాణానికి వెళ్లిన జలమండలి సిబ్బందిని అడ్డుకోవడంతో పాటు, స్థానికులను భయభ్రాంతులకు గురిచేస్తున్నాడని జలమండలి, రెవెన్యూ అధికారులు హైడ్రాకు ఫిర్యాదు చేశారు. ఈ క్రమంలో భారీ పోలీసు బందోబస్తు నడుమ ఆక్రమణల తొలగింపు కార్యక్రమం చేపట్టారు.

## వియన్నా- ఢిల్లీ ఎయిరిండియా విమానానికి తప్పిన ముప్పు

ఢిల్లీ, అక్టోబర్ 10 (భారత శక్తి): ఆస్ట్రియా రాజధాని వియన్నా నుంచి న్యూఢిల్లీకి బయలుదేరిన ఎయిరిండియా విమానంలో సాంకేతిక లోపం తలెత్తింది. దీంతో అప్రమత్తమైన పైలట్లు విమానాన్ని శుక్రవారం దుబాయ్‌కు మళ్లించారు. ప్రయాణికులందరూ సురక్షితంగా ఉన్నారని, ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఎయిర్ ఇండియా ఒక ప్రకటనలో తెలిపింది. ఏఐ 154 విమానం వియన్నా నుంచి ఢిల్లీకి ప్రయాణిస్తుండగా సాంకేతిక సమస్య ఉన్నట్లు సిబ్బంది గుర్తించారు. ముందు జాగ్రత్త చర్యగా విమానాన్ని సమీపంలోని దుబాయ్ అంతర్జాతీయ విమానాశ్రయానికి తరలించారు. విమానం దుబాయ్‌లో సురక్షితంగా ల్యాండ్ కావడంతో అధికారులు, ప్రయాణికులు ఊపిరి పీల్చుకున్నారు. ఈ ఘటనపై ఎయిరిండియా ప్రతినిధి స్పందిస్తూ "సాంకేతిక సమస్య తలెత్తినట్టు అనుమానం రావడంతో విమానాన్ని దుబాయ్‌కు మళ్లించాం. అక్కడ విమానానికి అవసరమైన అన్ని తనిఖీలు పూర్తి చేశాం. ఈ ఆలస్యం గురించి ప్రయాణికులకు తెలియజేసి, వారికి అల్పాహారం ఏర్పాటు చేశాం. తనిఖీల అనంతరం విమానం భారత కాలమానం ప్రకారం ఉదయం 8:45 గంటలకు దుబాయ్ నుంచి ఢిల్లీకి బయలుదేరింది" అని వివరించారు. ఇటీవల కాలంలో ఎయిరిండియా విమానాల్లో సాంకేతిక సమస్యలు తలెత్తడం ఇది రెండోసారి. గత ఆగస్టులో తిరువనంతపురం నుంచి ఢిల్లీ వెళ్తున్న విమానాన్ని కూడా ఇలాగే సాంకేతిక కారణాలతో చెన్నైకి మళ్లించారు. ఆ విమానంలో ప్రయాణించిన కాంగ్రెస్ ఎంపీ కేసీ వేణుగోపాల్, తాము ల్యాండ్ అవుతున్న సమయంలో అదే రన్‌వేపైకి మరో విమానం వచ్చిందని, త్రుటిలో ప్రమాదం తప్పిందని ఆరోపించారు. అయితే, ఆయన ఆరోపణలను ఎయిరిండియా ఖండించింది. కేవలం సాంకేతిక సమస్య కారణంగానే విమానాన్ని మళ్లించాల్సి వచ్చిందని అప్పట్లో స్పష్టం చేసింది.

## 699.96 బిలియన్ డాలర్లకు పెరిగిన భారత ఫారెక్స్ నిల్వలు

ఢిల్లీ, అక్టోబర్ 10 (భారత శక్తి): అక్టోబర్ 3తో ముగిసిన వారానికి భారత దేశ విదేశీ మారక నిల్వలు 699.96 బిలియన్ డాలర్లుగా ఉన్నట్లు ఆర్బీఐ శుక్రవారం విడుదల చేసిన డేటా ద్వారా వెల్లడైంది. రిజర్వులో ప్రధాన భాగమైన విదేశీ కరెన్సీ ఆస్తులు ఈ వారంలో 577.71 బిలియన్ డాలర్లుగా ఉన్నట్లు ఈ డేటా తెలుపుతోంది. మొత్తం మీద విదేశీ మారక నిల్వలు గత వారంలో 700.24 బిలియన్ డాలర్ల నుంచి స్వల్పంగా తగ్గినప్పటికీ, బంగారం నిల్వలు 3.75 బిలియన్ డాలర్లకు పైగా పెరిగి 98.77 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయి. భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతల కారణంగా ప్రపంచవ్యాప్తంగా కేంద్ర బ్యాంకులు బంగారాన్ని సేకరించాయి. 2024 నుంచి ఆర్బీఐ బంగారం నిల్వలకు 75 టన్నులు జోడించింది. దీంతో భారత్ వద్ద బంగారం నిల్వలు 880 టన్నులకు చేరుకున్నాయి. ఇది ఇప్పుడు విదేశీ మారక నిల్వల్లో 14 శాతంగా ఉందని మోర్గాన్ స్టాన్లీ నివేదిక తెలిపింది. విదేశీ మారక నిల్వలు పెరగడం వల్ల ఆర్బీఐకి డాలర్‌తో పోలిస్తే రూపాయి విలువ బలోపేతం కావడానికి అధిక అవకాశం లభిస్తుంది. తగినంత ఫారెక్స్ నిల్వలు, రూపాయి విలువ మరింత పతనం కాకుండా నిరోధిస్తాయి. భారతదేశం వద్ద ఉన్న విదేశ మారక ద్రవ్యంతో 11 నెలలకు పైగా వస్తువుల దిగుమతి, దాదాపు 96 శాతం రుణాల చెల్లింపునకు నిధులు సమకూర్చుకోవచ్చని ఆర్బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా తెలిపారు.

## భారత గడ్డపై నుంచి పాకిస్థాన్ కు ఆఫ్ఘనిస్థాన్ వార్నింగ్... ఇండియాపై ప్రశంసలు

ఢిల్లీ, అక్టోబర్ 10 (భారత శక్తి): భారత పర్యటనకు వచ్చిన ఆఫ్ఘనిస్థాన్ విదేశాంగ మంత్రి అమీర్ ఖాన్ ముత్తాఖీ, పొరుగు దేశం పాకిస్థాన్‌పై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. తమ దేశంలో ఉగ్రవాదాన్ని పూర్తిగా తుడిచిపెట్టామని స్పష్టం చేసిన ఆయన, శాంతి స్థాపన కోసం పాకిస్థాన్ కూడా తమ మార్గాన్ని అనుసరించాలని హితవు పలికారు. అంతేకాకుండా, కాబూల్‌పై జరిగిన వైమానిక దాడుల వెనుక పాకిస్థాన్ హస్తం ఉందని సంచలన ఆరోపణలు చేశారు. ఈరోజు భారత విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్‌తో సమావేశమైన అనంతరం ముత్తఖీ విలేకరులతో మాట్లాడారు. "గత నాలుగేళ్లలో లష్కరే తోయిబా, జైషే మహ్మద్ వంటి ఉగ్రవాద సంస్థలను ఆఫ్ఘన్ గడ్డపై నుంచి పూర్తిగా ఏరివేశాం. ప్రస్తుతం దేశంలో ఒక్క ఉగ్రవాది కూడా లేడు. అంగుళం భూమి కూడా వారి ఆధీనంలో లేదు" అని ఆయన స్పష్టం చేశారు. ఈ సందర్భంగా పాకిస్థాన్‌ను ఉద్దేశించి, "శాంతి కోసం మేం చేసినట్లుగానే ఇతర దేశాలు కూడా ఉగ్రవాద సంస్థలపై చర్యలు తీసుకోవాలి" అని సూచించారు. కాబూల్ పేలుళ్ల గురించి మాట్లాడుతూ... "ఇలాంటి చర్యల ద్వారా సమస్యలు పరిష్కారం కావు. చర్చలకు మేం సిద్ధంగా ఉన్నాం. వాళ్ల సమస్యలను వాళ్లే పరిష్కరించుకోవాలి. 40 ఏళ్ల తర్వాత ఆఫ్ఘనిస్థాన్‌లో శాంతి నెలకొంది. దీనితో ఎవరికీ ఇబ్బంది ఉండకూడదు" అని ముత్తాఖీ అన్నారు. ఆఫ్ఘన్ల ధైర్యాన్ని పరీక్షించాలని ఎవరూ ప్రయత్నించవద్దని, అలా చేయాలనుకుంటే సోవియట్ యూనియన్, అమెరికా, నాటోలను అడిగి తెలుసుకోవాలని గట్టిగా హెచ్చరించారు. మరోవైపు, భారత్‌తో సంబంధాలపై ముత్తాఖీ ప్రశంసలు కురిపించారు. ఆఫ్ఘనిస్థాన్‌తో పూర్తిస్థాయి దౌత్య సంబంధాలను పునరుద్ధరించాలని భారత్ నిర్ణయించడంపై హర్షం వ్యక్తం చేశారు. కాబూల్‌లోని భారత టెక్నికల్ మిషన్‌ను పూర్తిస్థాయి రాయబార కార్యాలయంగా అప్‌గ్రేడ్ చేస్తామని జైశంకర్ హామీ ఇచ్చారని తెలిపారు. భూకంపం సంభవించినప్పుడు మొదటగా స్పందించి ఆదుకున్నది భారతేనని గుర్తుచేసుకున్నారు. పరస్పర గౌరవం, వాణిజ్యం ఆధారంగా భారత్‌తో బలమైన స్నేహాన్ని కోరుకుంటున్నామని ఆయన పేర్కొన్నారు.

## రేపే "దామన్న" సంతాప సభ

* **సుమారు 50 వేల మందికి పైగా హాజరుకానున్న దామన్న అభిమానులు***
* **సీఎం రేవంత్ రెడ్డి తో సహా...పలువురు మంత్రులు, ప్రజాప్రతినిధులు పెద్ద ఎత్తున హాజరయ్యే అవకాశం***
* **తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలో 20 ఎకరాల్లో ఏర్పాట్లు***
* **అన్ని ఏర్పాట్లు చేస్తున్న పార్టీ నాయకులు**

సూర్యాపేట, అక్టోబర్ 10 (భారత శక్తి ప్రతినిధి): మాజీ మంత్రి దివంగత నేత కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు "టైగర్ దామన్న" సంతాప సభ ఈనెల 12న ఆదివారం సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలో నిర్వహిస్తున్నారు. దాదాపు ఈ సంతాప సభ 20 ఎకరాల స్థలంలో నిర్వహించేందుకు పార్టీ వర్గాలు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. దామన్న తన తుది శ్వాస వరకు రెండు తెలుగు రాష్ట్రాల్లో పేరుపొందిన కరుడుగట్టిన కాంగ్రెస్ నాయకుడిగా కొనసాగారు. ఆయన అంతిమ యాత్రలో పాల్గొని ఆఖరి వీడ్కోలు పలికిన నాటినుండి నేటి వరకు దామోదర్ రెడ్డికి, ఆయన సతీమణి వరూధిని దేవి కి నివాళులర్పించేందుకు ఆయన కుమారుడు కాంగ్రెస్ పార్టీ ఏఐసీసీ సభ్యులు సర్వోత్తమ్ రెడ్డి నీ పరామర్శించేందుకు పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు విరామం లేకుండా తుంగతుర్తికి వస్తువునే ఉన్నారు. కాగా రేపు జరగబోయే సంతాప సభ కు రాష్ట్రవ్యాప్తంగా 50 వేల మందికి పైగానే హాజరయ్యే అవకాశం ఉందని పార్టీ వర్గాల ద్వారా తెలుస్తోంది. ఇందుకు సంబంధించిన అన్ని ఏర్పాట్లను చేస్తున్నట్లు ఆయన రాజకీయ జీవితంలో కుడి..ఎడమ భుజాలుగా కొనసాగిన పార్టీ సీనియర్ నాయకులు ప్రస్తుత సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ కొప్పుల వేనారెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులుపోతు భాస్కర్ లు తెలిపారు.


*** సీఎం రేవంత్ రెడ్డి హాజరయ్యే ఛాన్స్...?**

దామోదర్ రెడ్డి సంతాప సభకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తప్పకుండా హాజరవుతారని తెలుస్తోంది. పార్టీలో బలమైన నాయకుడిగా కొనసాగి పార్టీలో తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపును తెచ్చుకున్న, ఉమ్మడి నల్లగొండ జిల్లాలో బలమైన క్యాడర్ ను పార్టీకి అందించిన దామోదర్ రెడ్డికి చివరిసారిగా నివాళులర్పించేందుకు ఆయన కుమారుడు సర్వోత్తమ్ రెడ్డి ని పరామర్శించి ధైర్యం చెప్పేందుకు వస్తారని విశ్వసనీయ సమాచారం. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు.

*** ఫుల్ బందోబస్తు**

ఈ సంతాప సభకు దామోదర్ రెడ్డి అభిమానులతో పాటు అన్ని రాజకీయ పార్టీల అన్ని వర్గాల ప్రజలు రాజకీయాలకు అతీతంగా పెద్ద ఎత్తున వచ్చే అవకాశం ఉన్నందున కార్యక్రమంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ప్రజలందరికీ రక్షణ కల్పించేందుకు పెద్ద ఎత్తున పోలీసు బందోబస్తు నిర్వహించనున్నారు.

ఈ సందర్భంగా దామన్న కుమారుడు సర్వోత్తమ్ రెడ్డి సంతాప సభకు సంబంధించిన కార్డుల ద్వారా ప్రజలందరికీ సోషల్ మీడియా ద్వారా అదేవిధంగా నేరుగా కార్డుల పంపిణీ చేయడం తెలిసిందే. ప్రజల హృదయాలను గెలుచుకున్న తమ తండ్రి సంతాప సభకు వచ్చి నివాళులర్పించి కార్యక్రమంలో పాల్గొని వెళ్లాల్సిందిగా హృదయపూర్వకంగా ప్రజలను మరోసారి మీడియా ముఖంగా ఆహ్వానించారు.



# కుట్రకోణం ఏదైనా దాగుందా..?

**( స్పెషల్ కరస్పాండెంట్ )**

హైదరాబాద్, అక్టోబర్ 10 (భారత శక్తి) : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జీఓ నెంబర్ 9, 2025 ద్వారా స్థానిక సమితుల ఎన్నికలలో బీసీ వర్గాల కొరకు 42 శాతం రిజర్వేషన్ ఇవ్వాలని నిర్ణయించింది. ప్రభుత్వం వాదిస్తున్న దాని ప్రకారం ఈ నిర్ణయం సామాజిక, ఆర్థిక, పురోగతిపై ఆధారంగా రూపొందించిన తెలంగాణ సామాజిక, విద్య, ఉద్యోగ, ఆర్థిక కుల సర్వే ఆధారంగానే చేయబడిందని చెబుతున్నారు..

ప్రభుత్వం లో ఏర్పాటు చేసిన కులసర్వే ప్రకారం బీసీ జనాభా రాష్ట్రంలో ఎక్కువగా ఉందని, ఈ అసాధారణ పరిస్థితుల్లో రిజర్వేషన్ 50 శాతం సరిహద్దును దాటినా విధేయత ఉండాల్సిందే అని వాదనలు కూడా ఉన్నాయి. కాగా మరోవైపు, రాష్ట్ర శాసనసభలో బీసీ రిజర్వేషన్ చట్టాలకు



సన్నాహకాలు జరిగాయని, వాటిని గవర్నర్, ప్రెసిడెంట్ నుంచి ఆదేశాలు ఇంకా రాలేదనే చర్చ కొనసాగుతోంది..

**కోర్టు చెబుతున్నది ఏమిటి..?**

తెలంగాణ హైకోర్ట్ అధికార విచారణలో, జీఓ నెంబర్ 9ని అంటే 42 శాతం బీసీ రిజర్వేషన్ ఇచ్చిన ఆదేశాన్ని తాత్కాలికంగా నిలిపివేయడం జరిగింది.. హైకోర్ట్, ప్రభుత్వాన్ని నాలుగు వారాల్లో జవాబు సమర్పించాలనీ ఆదేశించింది.. కాగా దీనిపై వాదనలు వినడానికి అవకాశం కల్పించింది.

సుప్రీంకోర్ట్ ప్రత్యేకంగా ఈ జీవో పై ఇప్పుడే ఒక నిర్దిష్టమైన అభిప్రాయాన్ని వెల్లడించలేమని చెబుతోంది.. ఎందుకంటే హైకోర్టులో సమానవాదనలు ఉన్నాయని, పెట్టిన అభ్యర్థనను ముందుగా హై కోర్టుకే తీసుకురావాలని నిర్ణయించింది.

సుప్రీంకోర్ట్ ఒక పిటిషన్‌ను తిరస్కరించింది.. ఎందుకంటే ఈ జీఓ ను సవాల్ చేస్తూ ఒక పిటిషన్ ఫైల్ చేయబడింది.. హైకోర్టులో ఇదే విషయంపై కేసులు వున్నాయని, పిటిషనర్ హైకోర్టుకు వెళ్లాలి అని తేల్చి చెప్పింది.. ప్రస్తుతం, స్థానిక ఎన్నికల ప్రక్రియ, నామనిర్ధారణ తదితర ప్రక్రియలు హైకోర్టు స్టే కారణంగా నిలిపివేయబడ్డాయి.

*** ఇది "డ్రామా"నా? అన్న రాజకీయ విశ్లేషణ జరుగుతోంది :**

ఇలాంటి సందర్భాలపై రాజకీయ విశ్లేషకులు, పత్రికలు, విశ్లేషక సూక్తులు కొన్ని ప్రధాన అభిప్రాయాలు వెలిబుచ్చుతుంటారు.. ఈ కేసులో కూడా కనిపిస్తున్న కొన్ని "కార్యాచరణ పరమైన" రాజకీయ చర్యలు, అవి తీసుకుంటున్న రూపాలు విభిన్నంగా ఉన్నాయి..

కొందరు విశ్లేషకులు అంటున్నట్లు ప్రభుత్వం 42 శాతం బీసీ రిజర్వేషన్ వాగ్దానాన్ని ఎన్నికలకు ముందే రాజనీతికంగా ఉపయోగించుకుంది.. ముఖ్యంగా బీసీ వర్గాలనుంచి మద్దతు కూడగట్టయుకునేందుకు ప్రయత్నం చేసింది.. అయితే, ఇది జీఓ జారీ చేయడం.. కోర్టుకు సవాలు వెళ్లడం.. కోర్టు స్టే ఇవ్వడం" అనేది ముందుగా వేసుకున్న పథకం ప్రకారం ఒక గేమ్‌లా కనిపిస్తున్నది అనే విమర్శలు వినిపిస్తున్నాయి. ముఖ్యంగా, జీఓ ఇవ్వడం తర్వాతే స్టే రావడం, ఏదో విధంగా తప్పించుకునే ప్రక్రియల ఉందనే వాదనలు వినిపిస్తున్నాయి.. ప్రజలకు కేవలం మాటలు తప్పించి న్యాయ పరిధిలో ఆటలు సాగిస్తున్నారని విషయం అర్థం అవుతోంది..

న్యాయవిధి పరిమితులను పరీక్షించుకోవడం.. ప్రభుత్వం వాగ్దానాన్ని న్యాయ పరిమితులలోనే చేయాలి అన్న ముఖ్యమైన సూత్రాన్ని పక్కదోవ పట్టిస్తున్నది అన్నది స్పష్టం అవుతోంది..

సుప్రీంకోర్టు, హైకోర్టు ఈ జీఓ పై ముందు విచారించాల్సిన అవసరం వుందన్నది నిర్వివాదాంశం.. ఇది అధికార అధికారికత, రాజ్యాంగ నిబద్ధతను పరిరక్షించుకోవడం అనే దాన్ని చూడవచ్చు.

**నిర్వాహక లోపాలు :**

రాజకీయ విమర్శకులు అంటున్న విధంగా ప్రభుత్వం జీఓ జారీ చేసే విధానం, గవర్నర్ వ్యతిరేకత, చట్టబద్ధతా సన్నాహకాలు పూర్తిగా లేకపోవడం, వీటిపై తక్షణ ప్రతిస్పందనలు లేకపోవడము అనేవి కేవలం కంటితుడుపు చర్యలుగా చూడవచ్చు.. ఒకవైపు వాగ్దానం చేయటం.. మరోవైపు పాక్షిక చట్టబద్ధతా చర్చలకు సిద్ధంగా ఉండకపోవటం జరిగింది.. ఇది ప్రజలను మోసం చేయడమే అంటున్నారు..

**విపక్ష పార్టీ వ్యూహం :**

తెలంగాణ రాజ్యసమితి పార్టీ ఒక్కడుగు ముందుకు వేసి కాంగ్రెస్ పార్టీది మోసపూరిత వాగ్ధానాలు, అస్థిరత అనే అంశాలను బలంగా వినిపిస్తోంది.. కే.టి. రామారావు మాట్లాడుతూ కాంగ్రెస్ చేసిన వాగ్ధానాలు వింతగా వున్నాయి అని విమర్శించారు. ఇక అధికార కాంగ్రెస్ పార్టీ బీసీల అభ్యున్నతే లక్ష్యంగా తాము చేసిన జీఓ చట్టబద్ధంగా ఉంది" అనే వాదనను తెరమీదకు తీసుకుని వస్తోంది.. ప్రజా మద్దతు గెలుచుకోవాలనే దృష్టితో వాదిస్తోంది.. బీజేపీ కూడా ఈ వ్యవహారం స్పష్టత ఇవ్వండి అని అడుగుతోంది.. జీఓ జారీ వ్యవహారంలో కొన్ని పరిమితులు వుంటాయని వాదిస్తోంది..

*** రాజ్యాంగ, న్యాయపరమైన ఫలితాలతో ప్రమాదం :**

ఈ జీఓ పై కోర్టు స్టే విధించడంపై ఈ ప్రక్రియ యావత్తూ ఒక న్యాయ పోరాటంగా మారిపోయింది.. చివరికి ఇది కోర్టు ఇచ్చే తీర్పుపైనే ఆధారపడి వుంది.. దీంతో ప్రజలకు ఇది ప్రభుత్వం ఇచ్చిన వాగ్ధానం.. న్యాయ యుద్ధంగా మారిపోయింది.. అసలు ఈ వ్యవహారం ఎటు పోతుందో అన్న అనిశ్చితి ఏర్పడింది అని చెప్పవచ్చు..

కాగా రాష్ట్ర ప్రభుత్వం 42శాతం రిజర్వేషన్ ప్రణాళికను తీసుకొస్తున్నప్పటికీ, చట్టబద్ధతా, న్యాయపరమైన సవాళ్ళను పరిగణ లోకి తీసుకుంటున్నామని పేర్కొంటుంది. 50 శాతం క్యాప్ అనే సుప్రీం కోర్టు నిర్ణయాల పరిమితి విషయంలో ప్రభుత్వం వ్యూహాత్మకంగా ముందుకు వేయడం లేదన్నది విమర్శకులు అంటున్న మాట.. రిజర్వేషన్‌ను న్యాయస్థాయిలు సవాలకి లోనయ్యే అవకాశం చాలా ఎక్కువగా వుంటుంది.. నిజానికి ఇది రాజకీయ ప్రయోజనాల కోసం ప్రభుత్వం నడుపుతున్న ఒక ప్రణాళిక అని మేధావులు వాదిస్తున్నారు..

కాగా తెలంగాణ ప్రభుత్వం 42శాతం బీసీ రిజర్వేషన్ చట్టాలను రాజ్యాంగంలో నైన్త్ షెడ్యూల్



లో చేర్చాలని వాదిస్తోంది.. తద్వారా కోర్టులు వాటిని సవాల్ చేయడానికి వీలుండదని చెబుతోంది.. ఇక "సామాజిక న్యాయం, సమానత్వం" అంశాల




పరిరక్షణ కోసం ఈ చట్టాలను కోర్టు జోక్యాలను తక్కువగా ఉంచాలని వాదిస్తోంది.. అయితే, ఈ దృష్టికోణం కూడా రాష్ట్రాలు న్యాయపరిమితులని గౌరవించాలని మరో వాదన సైతం వినిపిస్తోంది..

అయితే ఈ రిజర్వేషన్ వ్యవహారంలో ఒక్కో లీడర్ ఒక్కో రకంగా వాదిస్తున్నారు.. ఎమ్మెల్సీ కవిత 42శాతం బీసీ రిజర్వేషన్ల ఆర్డినెన్స్ తీసుకురావడం "తెలంగాణ జాగృతి పోరాట విజయం" అని పేర్కొంది. ఉద్యమ బలంతోనే సాధించదగిన నిర్ణయం అని, ప్రభుత్వం బీసీ వర్గాలకు న్యాయం చేయాలని ఆమె అంటోంది..

ఏది ఏమైనా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇక్కడ ఇరకాటంలో పడ్డట్టు తెలుస్తోంది.. ఎందుకంటే ఎన్నికల ముందే హామీలు ఇచ్చినప్పటి పరిస్థితులు, గవర్నర్ సంతకాలు ఆలస్యం చేయడం, న్యాయపరమైన అడ్డంకులు అనే విచిత్ర పరిస్థితులు ఎదురవుతున్నాయి.. ఇవన్నీ రేవంత్ ప్రభుత్వాన్ని చిక్కుల్లోకి తీసుకువెళ్తున్నాయనే విశ్లేషణలు హల్ చల్ చేస్తున్నాయి..

కాగా తెలంగాణ హై కోర్టు ఈ వ్యవహారంపై రాష్ట్ర ప్రభుత్వాన్ని తీవ్రంగా ప్రశ్నిస్తోంది.. అసలు జీవో ఎలా జారీ చేశారు..? బీసీ కమిషన్ వాదనలు విన్నారా..? వారి అభిప్రాయం తీసుకున్నారా..? ఇవన్నీ ఖచ్చితంగా పరిశీలించాల్సిన అంశాలుగా పేర్కొంది. కాగా వార్తా మాధ్యమాలు తెలిపినట్టు, గవర్నర్ ఆమోదం ఇచ్చిందనే వార్తలు వచ్చాయి,



తర్వాత రాజ్‌భవన్ వారు అవి నిజం కాదని సరిదిద్దారు. ఈ రకమైన వార్తలు రాజకీయ విశ్లేషకుల్లో అనేక సందేహాలు వెల్లడవుతున్నాయి..

కొన్ని వార్తల ప్రకారం, నోటిఫికేషన్ జారీ చేయకపోవడమూ, గవర్నర్ ఆర్డినెన్స్‌ను ఆలస్యం చేయడమూ కూడా రాజకీయ వ్యూహంగా ఉండవచ్చు అని తెలుస్తోంది..

ఇక విపక్ష రాజకీయ నేతల విమర్శలు ఘాటుగా వినిపిస్తున్నాయి.. బీసీలను మోసం చేస్తున్నారు అని అంటున్నారు.. అదే విధంగా ఈ జీఓ కేవలం ఎన్నికల ప్రచార సాధనంగా వినియోగించారని, ప్రభుత్వం చట్టబద్ధతా సిద్ధత లేకుండా ఈ జీఓ ను తెరమీదకు తీసుకు వచ్చారని వాదిస్తున్నారు..

రిజర్వేషన్ బిల్లు కేంద్రం అడ్డుకుంటూనే ఉంటుందని, బీసీ రిజర్వేషన్ చట్టాన్ని ఖచ్చితంగా అమలు చేయాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అంటున్నారు.. ఈ క్రమంలో కేంద్రంపై లోత్తిడి తెస్తామని నొక్కి వక్కాణిస్తున్నారు.. బిల్లు తప్పని సరిగా కార్యరూపం దాల్చాలని స్థానిక ఎన్నికలు 30 సెప్టెంబర్ లోగా జరగాలని, దీనికి కేంద్ర ప్రభుత్వం సహకరించకపోవడంపై ఆయన నిప్పులు చెరుగుతున్నారు.. ఇక బీసీలకు 42శాతం రిజర్వేషన్ చేయాలని వాదిస్తూ, కాంగ్రెస్ ప్రభుత్వం సరైన పద్దతిలో ముందుకు వెళ్లడం లేదని కేంద్ర మంత్రి బీజేపీ నాయకులు జీ. కిషన్ రెడ్డి అంటున్నారు..

ఏది ఏమైనా ఈ రాజకీయ కుమ్ములాటల్లో నష్ట పోయేది సామాన్యులైన బీసీ వర్గాలే.. రాజకీయ స్వప్రయోజనాల కోసం కాకుండా బీసీల అభ్యున్నతి కోసం పాటు పడేంతవరకు పోరాటం చేస్తామని హెచ్చరిస్తోంది " ఫోరం ఫర్ యాంటీ కరప్షన్ అండ్ హ్యూమన్ రైట్స్ సంస్థ "..

---

### బాలింతలు, గర్భిణీ స్త్రీలు

## పౌష్టికాహారం తీసుకోవాలి



ఎల్బీనగర్, అక్టోబర్ 10 (భారత శక్తి): బాలింతలు, గర్భిణీ స్త్రీలు ఖచ్చితంగా పౌష్టికాహారం తీసుకోవాలని ఐసిడిఎస్ సూపర్ వైజర్ సావిత్రి సూచించారు. ఆర్కేపురం డివిజన్ పరిధిలోని ఎన్టీఆర్ నగర్ లో శుక్రవారం సెక్టార్ లెవెల్ పోషణ మాసోత్సవం జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన ఆమె మాట్లాడుతూ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బాలింతలు, గర్భిణీ స్త్రీలు కౌమార బాలికలకు ఉచితంగా పౌష్టికాహారాన్ని అందిస్తున్నాయని ఆమె వివరించారు. స్థానిక అంగన్వాడీ కేంద్రాల్లో ఈ సేవలు కొనసాగుతున్నాయని ఆమె తెలిపారు. పౌష్టికాహారం లోపం కారణంగా పుట్టబోయే శిశువులు అనారోగ్యం బారిన పడతారని సూపర్ వైజర్ సావిత్రి వివరించారు. గర్భిణీ స్త్రీలు బాలింతలు వైద్యుల సలహాలను తప్పకుండా పాటించాలని డాక్టర్ మాధురీ సూచించారు. స్థానిక బస్తీ దవాఖానాలు, ప్రభుత్వ హాస్పిటల్స్ లో ఉచితంగా వైద్య సేవలు మందులు కూడా ఇస్తారని ఆమె తెలిపారు. అదే విధంగా కౌమార దశ బాలికలు కూడా పౌష్టికాహారంతో పాటు వైద్యుల సలహాలు సూచనలు పాటించాలి అన్నారు. ఆకుకూరలు, కూరగాయలు, పండ్లు ఎక్కువగా తీసుకుంటే అనారోగ్య సమస్యలను అధిగమించ వచ్చు అన్నారు. ఈ సందర్భంగా పలువురు గర్భిణీ స్త్రీలకు సీమాంతాలు, చిన్న పిల్లలకు అన్నప్రాసనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు గంగ, సునీత, పుష్పలత ఆశా వర్కర్లు అంజమ్మ, హేమలత ఎన్టీఆర్ నగర్ సెక్టార్ పరిధిలోని అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

---

## నవంబరు నాటికి చెరువులు సిద్ధం చేయాలి: హైడ్రా రంగనాథ్

- **తమ్మిడికుంట పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చెందాలి**
- **నల్లకుంట చెరువుతో పాటు పార్కులు పూర్తి కావాలి**
- **అభివృద్ధి పనులను పరిశీలించిన హైడ్రా కమిషనర్**

హైదరాబాద్, అక్టోబర్ 10 (భారత శక్తి) : మాధాపూర్లోని తమ్మిడికుంట చెరువు, కూకట్పల్లిలోని నల్లచెరువు అభివృద్ధి పనులు నవంబరు నాటికి పూర్తి కావాలని అధికారులను హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ ఆదేశించారు. శుక్రవారం ఈ రెండు చెరువుల అభివృద్ధి పనులు జరుగుతున్న తీరును క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ రెండుచెరువులు పర్యాటక ప్రాంతాలుగా అభివృద్ధిచెందాలని సూచించారు. శిల్పారామం, మెటల్ చార్మినార్ వైపుల నుంచి వచ్చే ఇన్లెట్ల అభివృద్ధిలో ఎక్కడా ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలన్నారు. శిల్పారామం వద్ద వరద నీరు నిలవకుండా ఇన్లెట్లను అభివృద్ధి చేయాలని సూచించారు. చెరువు చుట్టూ బండ్ బయటవైపు రిటైనింగ్ వాల్ నిర్మించాలని.. చెరువు లోపలి వైపు రాతి కట్టడం పటిష్టంగా ఉండాలన్నారు.



14 ఎకరాల చెరువును 29 ఎకరాలకు విస్తరించడం జరిగిందని.. అదే విస్తీర్ణంలో నీరు నిలిచేలా చెరువు అభివృద్ధి చేయాలని సూచించారు.

- **శిల్పారామం వైపు ప్రధాన ప్రవేశం..**

ఓ వైపు హైటెక్ సిటీ, మరోవైపు శిల్పారామం.. అందుకే తమ్మిడికుంట చెరువు ప్రధాన ప్రవేశ మార్గం కూడా అటువైపే ఉండేలా తీర్చిదిద్దాలని హైడ్రా కమిషనర్ శ్రీ ఏవీ రంగనాథ్గారు ఆదేశించారు. అలాగే చెరువుకు చుట్టూ రహదారుల నిర్మాణం జరగాలని.. చెరువులోకి డ్రైనేజీ కలవకుండా చూడాలని సూచించారు. తమ్మిడికుంట చెరువు నుంచి వరద నీరు బయటకు సాఫీగా వెళ్లేలా అలుగు, వరద కాలువ నిర్మాణాలు జరగాలని సూచించారు.

చెరువు చుట్టూ దాదాపు 3 కిలోమీటర్ల మేర ఉన్న పాత్వేలో ప్రాణ (ఆక్సిజన్) వాయువు అందించడంతో పాటు.. చల్లటి నీడనిచ్చే చెట్లు పెంచాలన్నారు. భవిష్యత్తులో ఉష్ణోగ్రతలు పెరిగే అవకాశం ఉందని.. బయటకు.. తమ్మిడికుంట చెంత కనీసం 3 నుంచి 4 సెంటీగ్రేడ్ ఉష్ణోగ్రత తగ్గేలా చూడాలని సూచించారు.



*** నల్లచెరువు చెంత సేదదీరేలా..**

కూకట్పల్లి నల్లచెరువు చుట్టూ వేలాది నివాసాలున్నాయి. లక్షలాదిమంది నివసిస్తున్నారు. వీరందరూ సేదదీరేలా నల్లచెరువును అభివృద్ధి చేయాలని హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ సూచించారు. నల్లచెరువు చుట్టూ పాత్ వేను విశాలంగా అభివృద్ధి చేస్తే.. స్థానికులు పెద్దయెత్తున వాకింగ్ చేసే వెసులుబాటు ఉంటుందన్నారు. అలాగే చెరువు ప్రధాన ప్రవేశ ద్వారం విస్తీర్ణం పెంచాలని.. ఆ పక్కనే పిల్లలు, పెద్దలు సేదదీరే విధంగా పార్కును అభివృద్ధి చేయాలని సూచించారు. చెరువు ఇన్లెట్, ఔట్లెట్లను పూర్తి స్థాయిలో అభివృద్ధి చేయాలన్నారు. చెరువులోకి మురుగు నీరు కలవకుండా.. నిర్మిస్తున్న కాలువ నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలని అక్కడ పనులు పర్యవేక్షిస్తున్న జలమండలి అధికారులకు సూచించారు. గతంలో 17 ఎకరాల మేర ఉన్న చెరువు ఆక్రమణలను తొలగించి 27 ఎకరాలుగా తీర్చిదిద్దుతున్న తీరును చూసి స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. ఈ చెరువు అభివృద్ధితో మా ప్రాంతం ఆహ్లాదకరంగా మారిందంటూ కమిషనర్ ఏవీ రంగనాథ్ ని కలిసి కృతజ్ఞతలు తెలిపారు.

Printed, Published and Owned by Kesaram Penta Reddy on behalf of Sri Muktheswara Publications, Printed and Published from Sri Muktheswara Publications, Plot No.31, Road No.5, Mallikarjunanagar Colony, Sagar Ring Road Bairamalguda,Hyderabad - 500079, Telangana. Tel: 040-24044446, Fax: 040-24054446, Cell: 9440265569 Email: bharathasakti@gmail.com, RNI No. APTEL/2006/17880, Editor: Kesaram Penta Reddy.